వారెంట్ / సండే మ్యాగజైన్ వాలెన్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 275, పేజీలు : 12 వెల : 6.50

## డ్రైవర్ వద్ద రూ.5 కోట్ల నగదు స్వాధీనం
9లో

## అక్రమంగా అమెరికాలోకి.. 97వేల మంది అరెస్టు

# కులగణనకు కేబినెట్ ఓకే

### ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు
### ఆర్అండ్‌బిలో 467 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం
### జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అనుమతి
### హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిప్లాంట్‌కు గ్రీన్‌సిగ్నల్



**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మంత్రి మండలి సమావేశం సీఎం జగన్ అధ్యక్షతన సచివాలయంలో జరిగింది.38 అజెండా అంశాలు కీలకంగా జరిగిన ఈ మండలి బేటీలో కీలక తీర్మానాలు చేసారు.ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల ఆర్డర్ డ్రాఫ్ట్-2023కు మంత్రి మండలి ఆమోదంతెలిపింది. రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలనే ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఇటీవల మొత్తంగా రూ.19,037 కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. 69,5656 మందికి ఈ పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు లభిస్తాయి. రూ.4,640కోట్లు పెట్టుబడితో చిత్తూరు జిల్లా పుంగనూరులో ఎలక్ట్రిక్ బస్సుల తయారీ పరిశ్రమ, విజయనగరంజిల్లా ఎస్‌కోటలో జెఎస్‌డబ్ల్యూఇండస్ట్రియల్‌ను రూ.531 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తారు. శ్రీకాకుళం జిల్లా అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో స్మైల్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.166 కోట్లు పెట్టుబడితో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్ తయారీ యూనిట్‌ను, నెల్లూరుజిల్లా కృష్ణపట్టణం కోస్టల్ ఆంధ్రా పవర్‌లిమిటెడ్(రిలయన్స్ పవర్) తన పారిశ్రామిక కార్యకలాపాన్ని మార్చుకునేందుకు సమావేశంలో నిర్ణయం చేసారు. వీటన్నింటికి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. థర్మల్ పవర్ స్థానంలో కొత్త తరహా, సాంప్రదాయేతర పర్యావరణహిత గ్రీన్ హైడ్రోజన్,గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ప్లాంటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.దీనికి రూ.6,174 కోట్లు పెట్టుబడి అవుతుంది.ఇవి కాక తూర్పుగోదావరి జిల్లా కడియం వద్ద రూ.4వేలు కోట్లుతో ఆంధ్రా పేపరు లిమిటెడ్ విస్తరణ,విశాఖ పట్టణం జిల్లా అచ్చుతాపురం ఎస్ఈజెడ్‌లో ఏటీపీ టైర్ లిమిటెడ్ విస్తరణను రూ. 679కోట్లు పెట్టుబడి చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సమీపంలో ఎలక్ట్రోస్టిల్ లిమిటెడ్ కంపెనీని రూ.933 కోట్లు పెట్టుబడి విస్తరించేందుకు. ఏలూరు జిల్లా కొమ్మూరు వద్ద రూ.114 కోట్లు పెట్టుబడితో శ్రీవెంకటేశ్వర బయోటెక్ లిమిటెడ్‌కు, విశాఖ పట్టణం జిల్లా పద్మనాభ మండలం మద్దివద్ద రూ.50 కోట్లు పెట్టుబడితో ఒరిల్ ఫుడ్స్ లిమిటెడ్ ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.సంబంధిత ప్రతిపాదనలను మంత్రి మండలి సమావేశం ఆమోదించింది. వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు,వైఎస్సార్ కల్యాణ్‌మస్తు-షాది తోఫా మూడో విడత,జగనన్న విద్యాదీవెన మూడో విడుతకు ఆమోదం లభించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు పచ్చజెండాను సీఎం జగన్ ఊపారు. ≫2

### చంద్రబాబుపై కేసులు
# రాజకీయ కుట్రలే
### సిఎంపై గవర్నర్ కేంద్రానికి ఫిర్యాదు చేయాలి: మీడియాతో టిడిపి నేతలు

**అమరావతి, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పిచ్చి సిఎం పిచ్చి పనులపై ప్రజలంతా ఆలోచన చేయాలని, కక్షసాధింపులే ధ్యేయంగా బతుకుతున్న జగన్ వద్ద నిజంగా చంద్రబాబు తప్పుచేశారనే ఆధారాలు ఉంటే, నాలుగేళ్లపాటు అగేవారా? అని టిడిపి శ్రేణులు ప్రశ్నించాయి. ఇసుకాసురుడు జగన్ రెడ్డి రూ.40వేల కోట్ల ఇసుక దోపిడీని టిడిపి అధినేత చంద్రబాబు ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టారన్న అక్కసుతోనే ఆయనపై ఇసుక కేసు పెట్టారని విమర్శించారు. నాలుగేళ్లలో టిడిపి నేతలపై ఇటీవల చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులకు సంబంధించి ఏ ఒక్క కేసులో అయినా ఈ ప్రభుత్వం చార్జిషీట్ వేసిందా? అని నిలదీశారు. రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా పెడుతున్న కేసులు కాబట్టే చార్జిషీట్లు వేయటంలేదని అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గతంలో దేశంలో అధ్వాన్న రాష్ట్రంగా బీహార్ పేరు చెప్పేవారని, ఇపుడు ఆస్థానాన్ని ఎపి భర్తీ చేసిందన్నారు. ఎపిని పరిపాలిస్తున్న ≫2



### యధావిధిగా చంద్రబాబు
# బెయిలు షరతులు
### రాజకీయ ర్యాలీల్లో పాల్గొన రాదు మీడియాతో మాట్లాడ కూడదు -హైకోర్టు తీర్పు

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల్లో ఇచ్చిన ప్రతి షరత్తును పాటించి తీరాల్సిందేనని ఏపీ హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు స్పష్టం చేసింది.బెయిల్ షరతులను వక్రీకరించి వివరించే విధానాలపైన చంద్రబాబు న్యాయవాదులు సమన్వయంతో వ్యవహరించాలని హైకోర్టు వెల్లడించింది.హైకోర్టులో న్యాయవాదుల మధ్య వాద,ప్రతి వాదనలు సాధారణ న్యాయ ప్రక్రియని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఈ సందర్భంలో కొన్ని అంశాలపై చట్టబద్ధంగానే స్పష్టత కోసం ప్రశ్నలు వేస్తోంది.వీటికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రచారం చేయడం సరికాదని న్యాయస్థానం వ్యాఖ్యానించినట్లు సమాచారం.స్కిల్ స్కామ్ అంశాలను మీడియాతో మాట్లాడటం, రాజకీయ ర్యాలీల్లో పాల్గొన వద్దనే అంశాల్లో ఇచ్చిన ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు.లేని పక్షంలో మధ్యంతర బెయిల్ రద్దు అంశంపై నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించింది.అయితే చంద్రబాబు బెయిల్ షరతులను పాటిస్తున్నారా?లేదా అనే అంశంపై ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణకు సీఐడీ ప్రత్యేకంగా అనుమతికోరడం సరికాదని వ్యాఖ్యానించి, ఈ అభ్యర్ధనను తోసి పుచ్చింది. చంద్రబాబు బెయిల్‌పై అదనపు షరతులు విధించాలంటూ సీఐడీ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువరించింది. స్కిల్ స్కామ్ కేసు అంశాలపై గతంలో ఇచ్చిన అన్ని షరతులు అన్ని పాటించాల్సిందేనన్నారు.

# ఓటర్ల చేరికకు ప్రత్యేక శిబిరాలు
## కార్డుల్లో తప్పుల సవరణకు అర్జీలు

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 3, ప్రభాతవార్త :** ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు సరిచేసేందుకు భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 4,5తేదీల్లో, డిసెంబర్ 3,4తేదీల్లో జిల్లావ్యాప్తంగా ప్రత్యేకశిబిరాలు నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. శిబిరాలు జరిగే తేదీల్లో బిఎల్‌ఓలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కేంద్రంలో ఉండి ఓటర్ల చేర్పులు, తొలగింపులు, ఓటరుకార్డులో తప్పులు సవరణ అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. ఈశిబిరాలను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముసాయిదా జాబితాపై డిసెంబర్ 9వతేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి డిసెంబర్ 26వతేదీలోపు వాటిని పరిష్కరించి 2024 జనవరి 5వతేదీన తుదిఓటర్లు జాబితా ప్రచురిస్తామన్నారు. 2024 జనవరి 1వతేదీనాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

**రుతుక్రమసమస్యలపై అవగాహన కల్పించండి : కలెక్టర్**

మహిళలు, బాలికల్లో రుతుసమస్యల పట్ల అవగాహన కల్పించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు జిల్లామెనుస్ట్రువల్ హెల్త్‌మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం కమిటీసభ్యులతో వర్చువల్‌గా సమావేశం అయిన ఆయన మాట్లాడుతూ రుతుక్రమం అనేది సృష్టిరహస్యమని అదిసామాజిక రుగ్మత కాదన్నారు. యునిసెఫ్ సహకారంతో ఏర్పడిన ఈకమిటీ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేసారు. శానిటరీ న్యాప్‌కిన్‌లను అందుబాటులో ఉంచాలని రుతుక్రమం అంటే రుగ్మతగా భావిస్తున్నారని, ఈఆలోచనా విధానాన్ని మార్చేందుకు కమిటీ కృషిచేయాలని సూచించారు. అవగాహనాలేమీ, సాంప్రదాయ కట్టుబాట్ల కారణంగా రుతుక్రమం గురించి మాట్లాడేందుకు జంకుతున్నారని తెలిపారు. ఈపరిస్థితిని మార్చేందుకు కమిటి సభ్యులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, యునిసెఫ్ ప్రతినిధి డాక్టర్ ప్రభాత్, ఎన్ఎస్ఎల్.రెడ్డి, డోవిందరాజులు, ఐసిడిఎస్ పిడి జి.ఉమాదేవి, డిఈఓ రేణుక, డిపిఓ జయచంద్రగాంధీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రుక్మాంగదయ్య తదితరులు పాల్గొన్నారు.

**15వతేదీ నుండి ధాన్యం కొనుగోలు : జాయింట్ కలెక్టర్**

ఎన్‌టిఆర్ జిల్లాలో ఈనెల 15వతేదీ రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాజాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఉదయం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మిల్లర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది ఖరీఫ్‌సీజన్‌లో జిల్లావ్యాప్తంగా ఉన్న 169 క్లస్టర్ రైతుభరోసా కేంద్రాల ద్వారా 1.38లక్షలటన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు పాత్రపై ఇప్పటికే ప్రభుత్వం విధివిధానాలను రూపొందించిందన్నారు. మిల్లర్ల వద్ద సమస్యలు పరిష్కరించేందుకు ప్రతిమిల్లుకు కస్టోడియల్ అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల వద్దనుండి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిజియం జి.వెంకటేశ్వర్లు, డిఎస్ఓ మోహన్‌బాబు రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.




ఎన్‌టి ఆర్‌జిల్లా కలెక్టర్ డిల్లీరావు

## తెలంగాణలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
### మొదలైన నామినేషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్3:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేసింది.అధికారులు ఫారం-1 నోటీసును జారీ చేసిన అనంతరం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. నోటిఫికేషన్ ప్రకటించిన తర్వాత 119 నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు స్వీకరించడం ప్రారంభించారు. ఈనెల 10 వరకు అభ్యర్థులు ప్రతి రోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈనెల 13న నావమినేషన్ల పత్రాల పరిశీలన చేపట్టనుండగా ఈనెల 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగు నామినేషన్లు వేయవచ్చు. అయితే డిపాజిట్ మాత్రం ఒక దరఖాస్తుకు మాత్రమే తీసుకుంటారు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయరాదు. నామినేషన్ల దాఖలు లో ఆర్‌వో, ఏఆర్‌వో కార్యాలయం సమీపంలోని వంద మీటర్ల పరిధిలోకి గరిష్టంగా మూడు వాహనాలనే అనుమతిస్తారు.నామినేషన్ ప్రక్రియ,కార్యాలయం వెలుపుల వీడియో,సీసీటీవీ ద్వారా రికార్డు చేస్తారు. అభ్యర్థులునామినేషన్లను ఆన్‌లైన్‌లోనూ సమర్పించవచ్చని,ఈసీ అందుబాటులోకి తీసుకొచ్చిన సువిధ పోర్టల్‌ద్వారా ఆ సదుపాయం ఉందని అధికారులు చెప్పారు.కాగా, వారాలు, వర్జ్యాలు, ముహూర్థాలు, తిథుల ప్రకారం ఈనెల 7,9 తేదీల్లోనే ఎక్కువ మంది నామినేషన్ వేసే అవకాశం ఉంది.

### జగన్ ఆర్థిక వ్యవహారాల కేసు
# సిబిఐకి 'సుప్రీం' నోటీసులు



**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ ఆర్థిక వ్యవహారాలు, లావాదేవిలపై దాఖలైన పిటిషన్‌పై తదుపరి విచారణను శుక్రవారం సుప్రీంకోర్టు 2024 జనవరికి వాయిదా వేసింది.వైకాంగ్రెస్ పార్టీకి చెందిన తిరుగుబాటు అభ్యర్థి నర్సాపురం ఏంపీ కనుమూరి రామ కృష్ణంరాజు ఈ పిటిషన్ దాఖలు చేసారు.సీఎం ఆర్థిక వ్యవహారాలపై సీబీఐ విచారణను 10ఏళ్ళుగా విచారిస్తోందని పిటిషన్‌లో వివరించారు.ఈ కేసు విచారణను ఇతర రాష్ట్రాలకు బదలాయించాలని పిటిషనర్ కోరారు.సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటి వరకు 3,041 సార్లు వాయిదాపడ్డాయి,వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశంతో సీబీఐలో కన్పించడం లేదని పిటిషనరు ఆరోపించారు.ఈ కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న జగన్‌కు ఇష్టానుసారంగా వాయిదాలు కోరే స్వేచ్ఛను ఇచ్చారు.దీని వల్ల ఈ కేసుల విచారణకు అంతులేకుండా పోతుంది. ప్రస్తుతం పరిస్థితులను బట్టి చూస్తుంటే కేసుల విచారణ ప్రారంభమయ్యే పరిస్థితే కనిపించడం లేదన్నారు. అందువల్ల సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని వీటి విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని ఏంపీ కనుమూరి రామకృష్ణంరాజు తన పిటిషన్‌లో కోరారు. సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి,సహా ప్రతివాదులుగా ఉన్న అరబిందో, హెటిరో గ్రూప్, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్. ఎం. శ్రీనివాసరెడ్డి, కె.నిత్యానందరెడ్డి, పి.శరత్‌చంద్రరెడ్డి, బీపీ ఆచార్య, యద్దనపూడి విజయలక్ష్మి,పీఎస్ చంద్రమౌలి, జగతి పబ్లికేషన్స్,జనని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణ తరహాలోనే జనసేనతో పొత్తు
### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



మీడియాతో మాట్లాడుతున్న పురందేశ్వరి

**కాణిపాకం, నవంబర్ 3 ప్రభాతవార్త:** లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.మేము ప్రశ్నలు లేవనెత్తాం కాబట్టి ఒంకొకరి మీద నెపం నెట్టాలని చూడడంఅనేది ప్రభుత్వ నిరంకుశత్వమేనని బిజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. శుక్రవారం కాణిపాకం పర్యటనకువిచ్చేసిన ఆమె స్వామివారి దర్శనానంతరం బెంగుళూరు-తిరుపతి సిక్స్‌లేన్ రోడ్డు వద్ద ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రస్తుతం తెలంగాణలో బిజెపీ, జనసేన పార్టీల మధ్య పొద్దు వుందని, అలాగే రాష్ట్రంలో కూడా వుందని ఈపొత్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తుల విషయం బిజెపీ పార్టీ అధిష్టానం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. సాధారణంగా ఇతర పొత్తుల విషయం సమయానుకూలంగా ఎన్నికల ఒకటి రెండు నెలల ముందు నిర్ణయం తీసుకుంటారని పురందేశ్వరి తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఇసుక విధానం వల్ల నిర్మాణరంగం పూర్తిగా కుదేలైపోయిందని తెలిపారు. రోడ్లు, భవనాలు నిర్మాణం పూర్తిగానిలిచిపోయిందని తెలిపారు. దీనితో రాష్ట్రంలో సుమారు 35 నుండి 45 లక్షల కుటుంబాల భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని తెలిపారు. అలాగే నదుల్లో ఇసుక రీచ్‌లలో జెసీబిలు పెట్టి ఇసుకను తరలిస్తుండడంతో బోట్స్ మెన్ సొసైటీలు నిర్వీర్యమై పోయి వారి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోత్తున్నాయని తెలిపారు. బిజెపీనే దేశంలో సబ్‌కే సాత్, సబ్‌కే వికాస్ అంటూ నిజమైన సామాజిక న్యాయం చేస్తోందని తెలిపారు. అలాగే చంద్రబాబు అరెస్ట్ అక్రమంగా జరిగిందని మొట్టమొదటిగా గళం విప్పిందే బిజెపీ పార్టీ అని ఆమె తెలిపారు. ఆయన పేరు ఎఫ్ఐఆర్‌లో లేకుండా వారికి నోటీసులు ఇవ్వకుండా వేళల్లో వున్నపళంగా అరెస్ట్ చేయడం అక్రమమని గళం విప్పింది తమపార్టీనేనన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బిజెపీపార్టీజిల్లా అధ్యక్షుడు ఎస్.జగదీశ్వర నాయుడు, ఉపాధ్యక్షుడు కెవి.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు షర్మిల మద్దతు
## ఆమె పార్టీ విధానం: సజ్జల



**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలన్న వైఎస్ షర్మిలమ్మ నిర్ణయం ఆమె పార్టీ విధానమైన అంశం కావొచ్చునని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఏపీలో పునర్జీవం అందించిన దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి ఆ పార్టీ తీరని అన్యాయం చేసిందన్నారు. వైఎస్ కుటుంబాన్ని కాంగ్రెస్ ఇబ్బంది పెట్టిందన్నారు. సోనియా దగ్గరికి వెళ్ళినప్పుడు జగన్‌తో పాటు షర్మిలమ్మ కూడా వచ్చిందన్నారు.షర్మిలమ్మ తెలంగాణ మెట్టింటినింటి ఆడపడచు అన్నారు.ఆమె తెలంగాణ రాష్ట్ర రాజకీయాలల్లో చురుగ్గా ఉన్నారన్నారు.అక్కడి స్థానికాంశాలు,పార్టీపరమైన విధాన నిర్ణయాల్లో భాగంగా షర్మిలమ్మ కాంగ్రెస్‌కు మద్దతిచ్చి ఉండొచ్చునన్నారు.సీఎం జగన్,తమ పార్టీ కచ్చితంగా కాంగ్రెస్ విధానాలను వ్యతిరేకిస్తుందన్నారు. ఇతర రాష్ట్ర రాజకీయాల్లో సీఎం జగన్ పెద్దగా పట్టించుకోరన్నారు.భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి బిజెపి ముసుగులో టీడీపీ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఆమె కేవలం చంద్రబాబును తిరిగి సీఎంను చేయాలనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నారన్నారు. చంద్రబాబు ఆయన ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ఉచిత ఇసుక పేరుతో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. తమ వారికి లబ్ది చేకూరేలా రెండుసార్లు ఇసుక పాలసీని మార్చారన్నారు.టీడీపీ నాయకులు ఇసుక ద్వారా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. పురందేశ్వరి ఫిర్యాదు చేస్తే చంద్రబాబుపై కేసు ఎందుకు పెడతారని సజ్జల వ్యాఖ్యానించారు.

# పరాకాష్టకు చేరిన దళితుల అణచివేత
### టిడిపి నేత లోకేష్



**అమరావతి, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల సైకో పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, జగన్‌రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ≫2

# దేవరకద్ర-కృష్ణా మధ్య విద్యుత్ రైలుమార్గం పూర్తి



### దక్షిణ మధ్య రైల్వే జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 3 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో దక్షిణాది నుంచి వివిధ ప్రాంతాలకు విద్యుత్ రైళ్లతో నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్‌లోని మహబూబ్‌నగర్-కృష్ణాల మీదుగా ఇరువైపులా విద్యుత్ రైళ్లను నిర్వహించేందుకు ఏర్పాటు చేసి రైలు మార్గాలను మినహాయించి ప్రస్తుత రైలు నెట్‌వర్క్‌కు విద్యుద్దీకరణ ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసింది. తదుపరి దశలో, కొత్తగా, నిర్మించిన లైన్ల విద్యుదీకరణలో భాగంగా, దేవరకద్ర-కృష్ణా మధ్య 64కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గాన్ని నిర్దేశిత కాలవ్యవధిలో లోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులను శర వేగంగా చేపట్టి విద్యుద్దీకరించింది. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలోని మహబూబ్‌నగర్-నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని మునీరాబాద్ నూతన రైలుమార్గం ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణా-దేవరకద్ర మధ్య నూతన బ్రాడ్‌గేజ్ లైన్ పనులు పూర్తి చేసి ఇటీవలే ప్రారంభించి, ఈ కొత్త మార్గంలో డెమో ప్యాసింజర్ రైలు సేవలను అక్టోబర్, 2023నుంచి అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం దేవరకద్ర-కృష్ణా సెక్షన్ హైదరాబాద్ నుంచి రాయచూర్, గుంతకల్లు, బళ్లారి, ఆసుపత్రి, హుబ్లీ, గోవా వంటి దక్షిణాది రాష్ట్రాల్లోని అనేక ముఖ్యమైన నగరాలకు ఈ రైలు మార్గం అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది.

# డిసెంబర్ 23నుండి వైకుంఠద్వార దర్శనం
### 23న వైకుంఠ ఏకాదశి, 24న ద్వాదశిఘడియలు, ఈనెల 10న ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు విడుదల
### ఆన్‌లైన్‌లో పదిరోజులకు 2.25లక్షల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో పదిరోజులకు 4.25లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు
3లో



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'చాణక్య డిఫెన్స్ డైలాగ్' కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# కులగణన సర్వేకు కేబినెట్ ఓకే

వెంటనే ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షపై స్టేటస్ రిపోర్టుకు ఆమోదం తెలిపింది. పలు పరిశ్రమలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. కర్నూలులో రెండవ నేషనల్ లా యూనివర్శిటీకి మరో 100 ఎకరాల భూకేటాయింపు కేబినెట్ చర్చించి ఆమోద ముద్రవేసారు. పోలవరం నిర్వాశితుల ఇళ్ళపట్టాలు, స్థలాల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల మినహాయింపు నిర్ణయానికి ర్యాటిఫై చేసింది. అణగారిన వర్గాల అభ్యున్నతికి కులగణన మరింత ఉపయోగపడుతుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. కులగణన బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కులగణనలో జరుగుతున్న జాప్యం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని సీఎం జగన్ అన్నారు. మంత్రులందరు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు ఆరోగ్య శ్రీపై మరోసారి అవగాహన కార్యక్రమం ఏర్పాటవుతుందన్నారు. 6,790 ప్రభుత్వ స్కూళ్లలో ఫ్యూచర్ స్కిల్స్‌పై బోధన అన్నారు. క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం మంత్రి మండలి తీసుకుంది. పెట్రో అలైన్ కంపెనీలకు ఎలక్ట్రిసిటీ చార్జీల మినహాయింపు కల్పించారు. దీంతో ప్రభుత్వంపై రూ.766కోట్లు భారం పడుతుంది. 50వేల మంది కార్మికులు ఆధారపడినందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6790 ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్రాల ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలో 800 మెగా వాట్ల పవన విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. పిడుగురాళ్ల మున్సిపాలిటీకి చెందిన ఎకరం భూమి తనఖాపై కేబినేట్‌లో చర్చ జరిగింది. మున్సిపాలిటీలో రూ.8కోట్ల రుణ సేకరణకు అను మతించాలని కేబినేట్‌కు పురపాలక శాఖ ప్రతిపాదించింది. రోడ్లు, భవనాలశాఖ గెస్ట్‌హౌస్‌లో జాట్ సోర్సింగ్ పద్ధతిలో 467 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలపనుంది. వ్యవసాయవ్యవసాయ, సహకార శాఖకు రూ.అయిదువేల కోట్లకు గ్యారంటీ ఇస్తూ మార్క్‌ఫెడ్ ద్వారా రుణం ఇవ్వాలని నిర్ణయించారు. మార్కాపురం మెడికల్ కాలేజీలో నెఫ్రాలజీ డిపార్ట్‌మెంట్‌లో 21 పోస్టు క్రియేషన్‌కి కేబినేట్ ఆమోదం తెలిపింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించింది మంత్రిమండలి. ఐదేళ్ల అనుభవం ప్రతిపాదికన మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల హామీని నిలబెట్టుకున్నట్లు ఈ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించిన సందర్భంగా సీఎం జగన్ వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు.

**విపక్షాల దుష్ప్రచారాన్ని బలీయంగా తిప్పి కొట్టండి:** ప్రభుత్వంపై విపక్షాల దుష్ప్రచారాన్ని బలీయంగా తిప్పి కొట్టాలని మంత్రిమండలి సమావేశం అనంతరం అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలతో సీఎం జగన్ వ్యాఖ్యానించారు. నేరాల చేసి, చేసిన వ్యవస్థలను మేనేజ్ చేసి తప్పించుకోవాలని ప్రయత్నించిన చంద్రబాబుకు తాను తీసుకున్న గోతిలో తానేపడ్డారని సీఎం జగన్ అన్నట్లు సమాచారం. సామాజిక సాధికార యాత్రకు స్వచ్ఛందంగా జనం తరలివస్తున్నారంటే అది మన ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకం అన్నారు. 53 నెలల్లో మంచే చేసాం. ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. మనం జనం మధ్యకు ధైర్యంగా వెళ్లగలుగుతున్నాం. చంద్రబాబు ఎన్ని తప్పుల పద్మా, జనం ఆయనను నమ్మరన్నారు. మనం ప్రజలతో మమేకమవుతూ జనం సహాయంతోనే తిరిగి అధికారంలోకి వస్తామన్నారు.


త్రిపుర కొత్త గవర్నర్ ఇంద్రసేనారెడ్డి శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# చంద్రబాబుపై కేసులు రాజకీయ కుట్రలే

ఒక పిచ్చి వ్యక్తి వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రజలను, ప్రతిపక్షాలను వేధిస్తున్న తీరుని గురించి పక్క రాష్ట్రాలు కథలు కథలుగా చెప్పుకుంటున్నాయని, నిజంగా ఏపి ప్రజలకు సిగ్గు చేటని బొండా ఉమా పేర్కొన్నారు. పిచ్చి పిచ్చి పాలనపై గవర్నర్ దృష్టి పెట్టాలని, పిచ్చోడి చేతిలో రాయిలా మారిన జగన్ పాలనపై గవర్నర్ కేంద్రానికి నివేదిక ఇవ్వాలన్నారు. నిజమైన కేసులంటే, జగన్‌పై సిబిఐ, ఇడి పెట్టిన కేసులు, ప్రివెంటివ్ ఆఫ్ కరప్షన్ అంటే జగన్ ప్రజల నుంచి కొట్టేసిన రూ.43 వేలకోట్లను ఈడి చేయటంమే అన్నారు.

**జగన్‌రెడ్డి ఇసుక కుంభకోణంలో ప్రధాన ముద్దాయిగా వెంకటరెడ్డి జైలుకెళ్లటం ఖాయం:** చంద్రబాబు ఎన్నికల వరకు జైలులోనే ఉంటారంటున్న ఈ మంత్రులు, ప్రభుత్వాన్ని, ఏమనాలని మాజీ మంత్రి ఆనంద్ బాబు ప్రశ్నించారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెడుతూ, ఈ ప్రభుత్వం, సిఎం తమకు కొత్తదారి చూపిస్తున్నారు. భవిష్యత్‌లో టిడిపి అధికారంలోకి రాగానే నేడు తప్పుడు కేసులు పెట్టినవారంతా మూల్యం చెల్లించుకుంటారన్నారు. జగన్‌రెడ్డి ఇసుక కుంభకోణంలో వెంకటరెడ్డి ప్రధాన ముద్దాయిగా జైలుకెళ్లటం ఖాయం అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో చంద్రబాబును జైల్లో పెట్టి ఆనందించాలనుకునే వారిని ప్రజలు పిచ్చి కుక్కల్ని తరిమినట్టు తరిమేయటం ఖాయం అని అన్నారు. సీనియర్ టిడిపినేత, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ, నాలుగేళ్లలో టిడిపి నేతలపై ఐదేవేల చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులకు సంబంధించి ఏ ఒక్క కేసులో అయినా ఈ ప్రభుత్వం చార్జిషీట్ వేసిందా? అని అన్నారు. రాజకీయంగా కక్ష తీర్చుకోవటానికి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందన్నారు. జగన్‌రెడ్డి అవినీతి కేసుల విచారణలో ఏళ్లతరబడి జరుగుతున్న జాప్యంపై న్యాయస్థానాలు సమాధానం చెబుతాయా?, ప్రధాని సమాధానం చెబుతారా? అని ప్రశ్నించారు.

# రాజ్యసభ ఛైర్మన్‌కు క్షమాపణ చెప్పండి.. ఆప్ ఎంపీకి 'సుప్రీం'సూచన

**న్యూఢిల్లీ,నవంబర్3 :** సెలెక్ట్ కమిటీ వ్యవహారంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు బేషరతు క్షమాపణ చెప్పాలని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాకు సుప్రీం కోర్టు సూచించింది. ఢిల్లీ సర్వీసెస్ బిల్లును పరిశీలించే సెలెక్ట్ కమిటీలో కొంతమంది ఎంపీల పేర్లను అనుమతి లేకుండా చేర్చారనే ఆరోపణలతో ఆప్‌ఎంపీ రాఘవ్ చద్దా పై నిరవధిక సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. దీని సవాలు చేస్తూ సుప్రీం కోర్టు చద్దా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరుపుతోన్న సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. శుక్రవారం కీలక సూచనలు చేసింది. ఈ వ్యవహారంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ను కలిసి బేషరతు క్షమాపణ చెప్పాలని చద్దాకు సూచించింది. అదే విధంగా రాజ్యసభ ఛైర్మన్ సైతం ఆప్ ఎంపీ క్షమాపణలను సానుభూతితో పరిగణలోకి తీసుకుని, వివాద పరిష్కారానికి చొరవ చూపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది చద్దా పిటిషన్‌పై దీపావళి సెలవుల తర్వాత తదుపరి విచారణ చేపడతామని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఈమధ్యలో జరిగే పరిణామాలను తమకు తెలియజేయాలని అటార్నీ జనరల్ వెంకట రమణి కోరింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ బిల్లును పరిశీలించే ప్రతిపాదిత సెలెక్ట్ కమిటీ భాగస్వాములను చేయడానికి కొంత మంది ఎంపీల పేర్లను వారి అనుమతి తీసుకోకుండానే చేర్చారనేది చద్దాపై ఉన్న అభియోగం. ఇందుకుగానూ సభ నుంచి సస్పెండ్ చేయాలంటూ భాజపా ఎంపీలు తీర్మానాన్ని ఆమోదించారు. దీంతో ఆగస్టు 11 నుంచి ఆయనపై నిరవధిక సస్పెన్షన్ అమలులో ఉంది. ఈ వ్యహారంపై సభా హక్కుల కమిటీ విచారణ పెండింగ్ ఉంది.

# పరాకాష్టకు చేరిన దళితుల అణచివేత

వరకు ఎంతోమంది దళిత బిడ్డలు బలికాగా, తాజాగా మరో దారుణం చోటుచేసుకుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్‌కుమార్‌ను కొందరు శాడిస్టులు నిర్భంధించి, నాలుగు గంటలపాటు చిత్రహింసలపాలు చేయటమే కాకుండా, దాహం వేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రం పోసి అవమానించారని లోకేష్ దుయ్యబట్టారు.. సిఎం జగన్‌కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన చట్టబద్ధ సంస్థకు అధిపతి అయిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్‌బాబు ఈ ప్రభుత్వంలో నేనే బాధ్యుడిని అని వాపోవటం జగన్ జమానాలో దళితులపై అణచివేత చర్యలకు పరాకాష్ట అని లోకేష్ పేర్కొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:03/11/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:211 | DAY - KUIL SERIES Dr No:211 |
| 1st Prize Rs.100000/- 338350 | 1st Prize Rs.100000/- 465872 |
| 2nd Prize Rs.7000/- 11504 | 2nd Prize Rs.7000/- 91292 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25166 26148 55136 56268 60308 | 17362 18014 24279 31099 37039 |
| 61530 66513 73312 86440 98720 | 40432 53978 56256 61498 70023 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2386 2389 3520 4933 7351 7786 9591 | 0050 1326 1634 3090 3165 3498 5389 |
| 9689 9889 9972 | 7703 9368 9386 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0817 3812 5173 5907 5988 6050 6282 | 0437 0984 1558 3490 4382 7281 7505 |
| 7041 7461 8566 | 8179 8553 8860 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1555 2688 4216 5235 6604 8993 | 0026 1426 3098 4704 6391 7327 9159 |
| 0087 1597 2726 4232 5258 6903 9000 | 0188 1565 3172 4760 6513 7425 9224 |
| 0199 1629 2734 4287 5322 6906 9056 | 0379 1622 3245 4837 6546 7599 9242 |
| 0432 1673 2764 4297 5365 6937 9117 | 0483 1640 3294 4934 6547 7793 9394 |
| 0610 1760 2789 4415 5484 6991 9145 | 0556 1644 3437 4937 6663 7850 9485 |
| 0664 1808 2847 4676 5549 7008 9162 | 0790 1668 3444 5046 6698 7867 9508 |
| 0692 1864 2877 4680 5572 7024 9231 | 0911 1705 3627 5075 6806 7868 9613 |
| 0737 1914 2946 4768 5717 7136 9633 | 0992 2324 3664 5255 6811 7897 9614 |
| 0827 2010 3121 4844 5722 7166 9752 | 1034 2463 3864 5291 6836 8030 9728 |
| 0863 2109 3255 4910 6064 7241 9908 | 1104 2719 3930 5535 7029 8271 9840 |
| 1013 2267 3369 4924 6197 7249 | 1213 2762 4028 5772 7092 8558 |
| 1025 2284 3448 5004 6200 7833 | 1224 2781 4270 6099 7096 8743 |
| 1176 2330 3544 5156 6332 7849 | 1238 2914 4422 6148 7176 8806 |
| 1260 2482 3979 5157 6462 8081 | 1346 2961 4641 6232 7288 8888 |
| 1380 2494 4146 5234 6534 8904 | 1383 3051 4648 6255 7292 8981 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:03/11/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:211 | DAY - DEAR SERIES Dr No:211 |
| 1st Prize Rs.100000/- 597541 | 1st Prize Rs.100000/- 172136 |
| 2nd Prize Rs.7000/- 89498 | 2nd Prize Rs.7000/- 12598 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13926 14931 34669 55651 61772 | 05005 16055 17023 18938 27510 |
| 63783 69390 71640 74852 79044 | 30491 32060 51351 89471 90002 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0615 1870 2149 3790 4269 4853 5411 | 1219 1697 4320 4527 5042 5265 7038 |
| 8048 9270 9450 | 7286 8073 8536 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0596 1899 2577 2741 4567 5277 5440 | 0441 1918 2638 2650 3587 3640 6042 |
| 6227 7458 9908 | 7149 7190 9131 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0408 2153 4202 5451 6669 8103 8914 | 0022 1443 3238 4454 6018 7488 8975 |
| 0413 2494 4231 5477 6673 8147 9004 | 0371 1465 3271 4582 6115 7569 9001 |
| 0533 2667 4310 5685 6743 8186 9089 | 0397 1609 3328 4606 6200 7811 9108 |
| 0890 3403 4517 6099 6760 8190 9094 | 0446 1683 3550 4667 6336 7824 9234 |
| 1013 3435 4602 6211 6825 8205 9122 | 0455 1878 3588 4684 6338 7850 9446 |
| 1090 3460 4684 6257 6919 8270 9398 | 0481 1917 3603 4921 6384 7873 9461 |
| 1206 3591 4780 6308 7033 8283 9652 | 0503 2158 3770 4965 6554 7928 9493 |
| 1417 3776 4798 6340 7040 8300 9761 | 0606 2513 3827 5095 6659 8043 9536 |
| 1509 3815 4799 6420 7066 8407 9778 | 0753 2516 3889 5297 6688 8107 9721 |
| 1699 3839 4802 6538 7091 8522 9835 | 0978 2627 3910 5331 6945 8114 9835 |
| 1893 3971 4989 6568 7098 8588 | 1032 2691 3950 5588 6949 8402 |
| 1922 3989 5022 6625 7347 8648 | 1094 2753 4123 5691 7002 8428 |
| 1950 4008 5188 6629 7380 8718 | 1105 2767 4245 5962 7011 8532 |
| 2104 4017 5328 6660 7951 8819 | 1336 3109 4310 5970 7074 8788 |
| 2126 4079 5447 6661 7996 8884 | 1372 3232 4420 5988 7083 8974 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:03/11/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:211 | DAY - VAIRAM SERIES Dr No:70 |
| 1st Prize Rs.100000/- 834219 | 1st Prize Rs.50000/- 527525 |
| 2nd Prize Rs.7000/- 28675 | 2nd Prize Rs.7000/- 81873 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16666 40562 45704 50197 90241 | 02818 28720 40057 41578 53903 |
| 94561 95059 95240 95370 96532 | 58861 68163 72327 97234 99702 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0971 1724 1813 2411 4012 4388 5517 | 1372 1469 2598 3442 7882 8331 8710 |
| 6242 6807 8085 | 9125 9567 9578 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0746 0891 1512 2915 3388 4953 5389 | 0449 1420 3622 3720 5887 5987 6450 |
| 5911 6535 6896 | 7206 9823 9914 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1779 3136 4483 5579 7227 9056 | 0070 1455 2956 4052 5692 7195 8831 |
| 0133 1807 3267 4515 5723 7246 9126 | 0088 1549 3012 4233 5754 7292 9119 |
| 0147 1863 3335 4554 5877 7332 9220 | 0327 1661 3031 4282 5814 7402 9403 |
| 0215 1894 3340 4579 5916 7367 9353 | 0414 1681 3050 4303 6165 7473 9546 |
| 0242 1919 3369 4692 6067 7486 9419 | 0483 1846 3103 4397 6235 7519 9622 |
| 0395 2048 3372 4937 6181 7770 9479 | 0549 1954 3125 4489 6350 7802 9632 |
| 0409 2198 3590 4957 6324 7960 9800 | 0612 1976 3233 4505 6383 7830 9644 |
| 0433 2208 3827 4989 6343 8162 9830 | 0646 2022 3362 4544 6417 7876 9794 |
| 0663 2231 3838 5165 6422 8253 9940 | 0665 2076 3542 4622 6466 8120 9813 |
| 0951 2403 3898 5242 6517 8453 9967 | 0686 2192 3717 4660 6738 8146 9921 |
| 1149 2482 3914 5375 6757 8488 | 0723 2239 3864 4695 6780 8225 |
| 1187 2494 4172 5382 6933 8629 | 0755 2305 3882 4765 7040 8253 |
| 1430 2511 4315 5415 6971 8657 | 0873 2312 3909 4807 7045 8290 |
| 1664 2537 4348 5439 7167 8876 | 1135 2547 3980 4832 7106 8341 |
| 1669 2693 4418 5454 7198 8950 | 1141 2898 4007 4838 7186 8537 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:03/11/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:211 | DAY - MANI SERIES Dr No:70 |
| 1st Prize Rs.50000/- 225591 | 1st Prize Rs.50000/- 713405 |
| 2nd Prize Rs.7000/- 30252 | 2nd Prize Rs.7000/- 19651 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00664 15941 26673 26710 28923 | 09476 13505 32028 57291 64391 |
| 29848 59078 59161 77671 88476 | 72473 75316 77189 95381 99277 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0384 0585 2048 3021 5408 5862 7268 | 1051 1187 1440 2605 3564 5261 5496 |
| 7870 8256 9135 | 6217 7183 8565 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3685 4043 4450 4826 4992 5379 6302 | 0988 1478 2728 3300 4955 5903 6647 |
| 6758 7807 8488 | 9294 9337 9566 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 2202 3443 4475 5969 7771 9020 | 0041 1758 3689 4735 6149 7600 9442 |
| 0003 2240 3548 4526 6031 7782 9088 | 0287 1843 3693 4786 6164 7754 9503 |
| 0105 2558 3726 4571 6150 7871 9204 | 0323 1983 3714 4857 6252 8030 9538 |
| 0163 2593 3752 4700 6431 7952 9299 | 0392 2011 3736 5103 6554 8040 9642 |
| 0387 2678 3784 4701 6454 7986 9666 | 0408 2050 3761 5205 6821 8058 9819 |
| 0391 2740 3804 4796 6617 8047 9675 | 0423 2052 3811 5224 6894 8088 9868 |
| 0435 2785 3839 4798 6659 8179 9686 | 0459 2137 3833 5392 6967 8219 9873 |
| 0566 2836 3911 4840 7175 8354 9717 | 0619 2437 3960 5559 6984 8312 9954 |
| 0702 2857 4093 4923 7311 8397 9801 | 0799 2682 4090 5575 7076 8692 9965 |
| 0733 2878 4097 5069 7324 8482 9985 | 0995 2774 4100 5635 7147 8800 9967 |
| 1249 2933 4161 5323 7397 8734 | 1000 2957 4209 5654 7156 8822 |
| 1257 2968 4282 5438 7437 8755 | 1402 2958 4216 5827 7245 9002 |
| 1277 3199 4334 5623 7598 8783 | 1626 3174 4404 5918 7365 9209 |
| 2039 3212 4390 5743 7641 8789 | 1631 3246 4509 5972 7486 9342 |
| 2089 3329 4425 5940 7689 8823 | 1701 3276 4643 6082 7495 9371 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:03/11/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:211 | DAY - VISHNU SERIES Dr No:211 |
| 1st Prize Rs.50000/- 825366 | 1st Prize Rs.50000/- 134621 |
| 2nd Prize Rs.7000/- 77934 | 2nd Prize Rs.7000/- 62415 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16620 46415 49123 51197 52606 | 15701 21035 33963 36917 73242 |
| 56248 66558 71178 79878 97131 | 74555 80862 87607 90078 94459 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0386 0571 0666 1297 3453 3787 4581 | 0636 2033 3532 5748 6504 7788 8565 |
| 4760 5031 7128 | 9164 9803 9858 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 4280 4834 7120 7506 7660 8080 8492 | 0351 0613 1050 5349 5406 5938 7560 |
| 8870 9062 9127 | 8392 8487 9248 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0117 1310 2764 5135 6627 8226 9328 | 0013 2103 3259 4566 5861 7434 8956 |
| 0204 1431 2907 5202 6633 8262 9403 | 0191 2120 3347 4663 5945 7475 9234 |
| 0328 1437 2955 5270 6737 8327 9409 | 0254 2127 3702 4694 6019 7679 9249 |
| 0461 1657 3142 5378 7089 8384 9451 | 0257 2157 3730 4802 6037 7763 9412 |
| 0533 1686 3177 5501 7409 8429 9572 | 0401 2192 3785 4948 6218 7918 9450 |
| 0539 1772 3401 5527 7526 8446 9652 | 0414 2235 3798 4952 6335 7946 9483 |
| 0540 1882 3693 5550 7550 8501 9918 | 0530 2518 3829 5018 6487 8123 9619 |
| 0662 2163 4084 5683 7572 8676 9954 | 0960 2533 3868 5187 6600 8199 9673 |
| 0669 2173 4223 5843 7709 8853 9968 | 0980 2604 3962 5275 6615 8243 9805 |
| 0693 2328 4278 6168 7823 8937 9986 | 1175 2619 3985 5376 6818 8301 9982 |
| 0744 2330 4439 6255 7838 8978 | 1283 2716 4170 5462 6883 8374 |
| 0852 2408 4616 6336 7912 9017 | 1496 2752 4241 5532 6970 8408 |
| 0869 2678 4644 6521 7920 9050 | 1619 2862 4320 5602 7138 8428 |
| 0926 2705 4713 6553 8020 9071 | 1912 2913 4423 5612 7175 8453 |
| 0967 2762 4876 6554 8222 9150 | 1981 3080 4462 5678 7340 8617 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:03/11/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:211 | DAY - LION SERIES Dr No:70 |
| 1st Prize Rs.50000/- 574415 | 1st Prize Rs.50000/- 984339 |
| 2nd Prize Rs.7000/- 96605 | 2nd Prize Rs.7000/- 49342 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17344 17887 28419 39778 41108 | 16424 27143 38527 49458 49908 |
| 41465 52396 63444 74908 96248 | 51407 62723 73915 84524 95959 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1795 2412 3315 3834 4113 4799 5240 | 0008 1256 2161 5097 5975 7572 8097 |
| 6881 7330 7358 | 8548 8672 8868 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0391 0853 2600 3010 3018 3962 5578 | 0000 2541 2715 4945 4965 5892 5997 |
| 5968 6158 6381 | 6559 6781 7508 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 2042 3181 4615 6374 7470 8963 | 0092 1384 3414 4298 5411 6631 8651 |
| 0251 2235 3375 4790 6405 7534 9251 | 0180 1397 3441 4472 5448 6633 8973 |
| 0319 2442 3458 4797 6406 7636 9300 | 0356 1495 3485 4672 5595 6971 9124 |
| 0623 2481 3510 5254 6502 7835 9302 | 0433 1815 3486 4782 6007 7079 9146 |
| 1067 2556 3527 5326 6524 7943 9381 | 0443 1964 3504 4797 6023 7275 9510 |
| 1111 2731 3598 5478 6586 8074 9492 | 0464 2182 3659 4804 6044 7317 9535 |
| 1196 2853 3667 5566 6658 8099 9561 | 0627 2271 3676 4807 6064 7330 9699 |
| 1226 2875 3697 5661 6751 8149 9569 | 0880 2403 3971 4818 6109 7424 9743 |
| 1333 2993 3757 5783 6971 8160 9806 | 0976 2506 3988 5011 6138 7454 9846 |
| 1427 3048 3970 5906 6991 8223 9887 | 1033 2703 4025 5037 6187 7639 9983 |
| 1590 3059 4187 5914 7130 8314 | 1074 2859 4042 5085 6188 7732 |
| 1632 3090 4280 6037 7200 8479 | 1130 2892 4086 5096 6269 7874 |
| 1710 3117 4345 6084 7345 8595 | 1204 2961 4109 5119 6375 7985 |
| 1807 3160 4373 6219 7396 8660 | 1257 3397 4119 5208 6422 8191 |
| 1899 3173 4611 6341 7452 8894 | 1343 3399 4159 5341 6510 8412 |

# నామినేషన్ వేస్తాం...మంచి ముహూర్తం చెప్పండి

## జ్యోతిష్యుల వద్దకు అభ్యర్థుల పరుగు
## 9న దివ్యమైన ముహూర్తం, భారీ సంఖ్యలో నామినేషన్లకు ఏర్పాట్లు

**హైదరాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కీలక ఘట్టానికి తెరలేచింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 10న చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి ఖరారైన అభ్యర్థులు సెంటిమెంట్‌ను సైతం పాలో అవుతున్నారు. మంచి ముహూర్తం చూసుకుని నామినేషన్ వేస్తే తమ గెలుపు ఖాయమనే విశ్వాసంతో ఆ తేదీ కోసం పంతుళ్ల వద్దకు పరుగులు పెడుతున్నారు. తమకు తెలిసిన పంతుళ్ల వద్దకు వెళ్లి పంచాంగం ప్రకారం తమ పేరు మీద ఏ రోజు ముహూర్త బలం బాగుందో అడిగి తెలుసుకుంటున్నారు. ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ వారం రోజుల్లో ఏ రోజు ముహూర్తం బాగుందో తెలుసుకోవడానికి జ్యోతిష్యుల వద్దకు క్యూ కడుతున్నారు. వారి సలహా మేరకు తిథి, వార, నక్షత్రం వంటివి అన్నీ కలిసే రోజు చూసుకుని ఆ రోజు నామినేషన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఈనెల 3, 6, 9 తేదీల్లో ఎక్కువగా ముహూర్తాలు బాగున్నాయని జ్యోతిష్యులు పేర్కొంటున్నారు. మిగతా రోజుల్లోనూ కొంత వరకు బాగున్నప్పటికీ ఈ మూడు రోజుల్లో ముహూర్త బలం విశేషంగా ఉందని చెబుతున్నారు. ఇందులో భాగంగా నామినేషన్ల స్వీకరణ తొలి రోజయిన శుక్రవారం కొందరు నామినేషన్లు దాఖలు చేశారు. 6వ తేదీ ఉదయం 10.40 గంటల నుంచి మధ్యాహ్నం 2.16 వరకు, 7వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు, 8వ తేదీ ఉదయం 10.11 గంటల నుంచి 3.16 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు మంచి ముహూర్తాలు ఉన్నట్లు వివరిస్తున్నారు. ఇక 9వ తేదీ, ఏకాదశి, ద్వాదశి రెండు తిథులు ఒకే రోజు వస్తున్నాయనీ, వర్జ్యం కూడా లేని కారణంగా దివ్యమైన ముహూర్తం ఉందనీ, ఆరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.16 వరకు నామినేషన్లు దాఖలు చేస్తే అభ్యర్థులకు శుభ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. అలాగే, 10వ తేదీ ఉదయం 9.16 గంటల నుండి మధ్యాహ్నం 2.51 వరకు శుభ ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష్కులు చెబుతున్నారు. దీంతో ఈనెల 9న నామినేషన్లు దాఖలు చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ సైతం నవంబర్ 9ననే నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. కాగా, నవంబర్ 15వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కానుంది. నవంబర్ 30న పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

# వాగ్నర్ ముఠా నుంచి హిజ్బుల్లాకు ఆయుధాల సరఫరాకు ఏర్పాట్లు

**జెరూసలెం,నవంబర్3 :** హెజ్‌బొల్లాకు మద్దతుగా రష్యాకు చెంది వాగ్నర్ గ్రూపు ఆయుధాలను సరఫరా చేసే అవకాశం ఉన్నట్లు అమెరికా వర్గాలు గుర్తించాయి. ముఖనయంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఎదుర్కొనేందుకు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను అందించనుందని అమెరికా పత్రికలు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్‌పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నలెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్లకు రష్యా కిరాయి ముఠా నుంచి ఆయుధాలు సరఫరా చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు అమెరికా ఇంటలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ విషయాన్ని వాల్‌స్ట్రీట్ పత్రిక కథనంలో పేర్కొంది. అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను హెజ్‌బొల్లాకు అందించేందుకు వాగ్నర్ గ్రూప్ సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం వాగ్నర్ -హెజ్‌బొల్లా మధ్య చర్చలు జరుగుతున్న విషయాన్ని అమెరికా నిఘా సంస్థలు గుర్తించినట్లు చెబుతున్నాయి. రష్యా కిరాయిముఠా నుంచి ఎస్‌ఏ-22 వ్యవస్థ తరలించే అవకాశాలున్నాయి. దీనిలో విమాన విధ్వంసక క్షిపణులు, యాంటి ఎయిర్ క్రాఫ్ట్ గన్స్ ఉంటాయి. దీనిని పింట్‌సర్-ఎస్1 వ్యవస్థగా పిలుస్తారు. ఇపపటికే రష్యా ఉక్రేయిన్ యద్ధంలో దీనిని వినియోగిస్తున్నారు. గాజాలో హమాస్ ఇజ్రాయెల్ దళాలు పోరు తీవ్రమైన కొద్దీ హెజ్‌బొల్లా కూడా ఈ పోరు లోకి దూకేఅవకాశం ఉంది. ఇప్పటికే రెండు గ్రూపులకు చెందిన కీలక వ్యక్తులు సిరియాలో ఉన్నట్లు న్యూయర్క్ పోస్టు పత్రిక పేర్కొంది. ఈ ఆరోపణలపై రష్యా స్పందంచలేదు. మరోవైపు ఇప్పటికే రష్యా చెందిన రెండు విమాన వాహక నౌకలను మధ్యధరా సమునరదంలో మోహరించారు. ఇప్పటికే హెజ్‌బొల్లా వద్ద లక్షలకు పైగా రాకెట్లు ఉన్నాయని ఇజ్రాయెల్ నిఘావర్గాల అంచనా. ఆర్థికంగా ఆయుధపరంగానూ ఈ సంస్థకు ఇరాన్ సాయం చేస్తోంద. హమాస్ ఉగ్రదాడి అనంతరం కొన్ని రాకెట్లను ఇఆజయెల్ భూభాగంపై ప్రయోగించింది. దీనికి స్పందనగా ఇజ్రాయెల్ వీరి స్థావరాలపై వైమానిక దాడులు చేస్తోంది. 1980ల్లో లెబనాన్‌లో ఏర్పడిన ఈ సంస్థ రాజకీయంగానూ, సాయుధ పరంగానూ బలోపేతమైంది. హమాస్ మిలిటెంట్లతో పోలిస్తే వీరి సంఖ్య అధికంగా ఉంది 1985, 2000, 2006 దళాలు, హెజ్‌బొల్లా మధ్య ఘర్షణలు జరిగాయి.

# దేశంలో కరోనా తాజా కేసులు-14

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 14 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,343 కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,802మంది కోలుకోగా 247 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,916కి చేరగా, 80,23,311 మంది వరకు కోలుకున్నారు. 1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,415కి చేరింది. అందులో 68,35,348మంది కోలుకున్నారు. 72,043 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది. అందులో 40,48,539మంది కోలుకున్నారు. 40,359 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,722కి చేరింది. అందులో 35,72,632మంది కోలుకున్నారు. 38,081 మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,492 మందికి కరోనా సోకింది. 21,21,721మంది కోలుకున్నారు. 23,713మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,540కి చేరింది. అందులో 21,04,916మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,41,109మందికి కరోనా సోకగా, అందులో 20,14,437మంది డిశ్చార్ అయ్యారు. 26,666 మంది మరణించారు. ఒడిశాలో 13,48,433మందికి కరోనా సోకగా, అందులో 13,39,164మంది కోలుకున్నారు. 9,215మంది మరణించారు. రాజస్థాన్‌లో 13,26,466మందికి వైరస్ సోకగా, అందులో 13,16,730 మంది కోలుకున్నారు. 9,736 మంది మృతి చెందారు. గుజరాత్‌లో పాజిటీవ్ కేసుల సంఖ్య 12,91,441కి చేరగా, 12,80,352మంది డిశ్చార్జ్ అయ్యారు. 11,079మంది మరణించారు.

# గచ్చిబౌలి ఏఐజీ నుంచి చంద్రబాబు డిశ్చార్జి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**
**హైదరాబాద్,నవంబర్2:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయన్ను డిశ్చార్జి చేశారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. రాజమండ్రి జైలులో అసౌకర్యాలతో... చంద్రబాబు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డారు. చంద్రబాబుకు గతంలో కంటి వైద్య చేసిన హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు చెందిన వైద్య నిపుణులు... ఆయనకున్న కంటి సమస్యలు, చేయాల్సిన చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓ నివేదికలో వివరించారు. కంటిలో శుక్లాలు ఏర్పడ్డాయని ఎడమ,కుడి కంటి చూపుల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉన్నందున 3 నెలల్లో కుడి కంటి శుక్లానికి కూడా సర్జరీ చేయాలని సూచించారు. అది కూడా ఇంట్రా ఆక్యులర్ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ... గ్లకోమా వైద్య నిపుణుల పర్యవేక్షణలో, అన్ని వసతులూ ఉన్న ఐ ఇనిస్టిట్యూట్‌లోనే చేయాల్సి ఉంటుందని తెలిపారు. జైలులో ఉన్న సమయంలో కంటి సమస్య మరింత ఎక్కువైంది.
ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి వెళ్లనున్నారు. అక్కడే క్యాటరాక్ట్ సమస్యకు వైద్యులు చంద్రబాబుకు శస్త్రచికిత్స చేసే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 4-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
సప్తమి రా.12.59,
పునర్వసు ఉ.7.57,
వ.సా.4.47-6.34,
దు.ఉ.6.06-6.52
శుభసమయం ఉ.7.45-8.30, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు సామాజిక చర్చలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం :** ప్రజా సంబంధాలు అధికంగా ఉన్నటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది.

**మిథునం :** మరింతగా అభివృద్ధిని సాధించడానికి ఏమి చేస్తే మంచిదనే అంశంపై దీర్ఘాలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. వాహన సౌఖ్యం.

**సింహం :** గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేయాలని భావిస్తారు. నూతన వస్తుకొనుగోలు

**కన్య :** ఎంతోకాలంగా కనుమరుగైన ఒకానొక ముఖ్యమైన ఆర్థిక పత్రం నేడు తిరిగి మీకు కనిపిస్తుంది.

**తుల :** ముఖ్యమైన విషయాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునేందుకు అవకాశం ఉంది.

**వృశ్చికం :** ధన వ్యయాన్ని అధికంగా గ్రహస్థితి సూచిస్తోంది. రాజకీయ ప్రచారాలలో పాల్గొంటారు.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమ వత్తిడి కలిగి ఉంటారు. సభలో పాల్గొంటారు.

**మకరం :** ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పడం మంచిది. ధనలాభం.

**కుంభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం అన్నివిధాలా మంచిది.

**మీనం :** క్రయవిక్రయాలలో జాగ్రత్తలు పాటించండి. కళ్ళ అలసటకు లోనుకాకుండా శ్రద్ధ వహించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డిసెంబర్ 23నుండి వైకుంఠద్వార దర్శనం

## 23న వైకుంఠ ఏకాదశి,24న ద్వాదశిఘడియలు, ఈనెల 10న ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు విడుదల

## ఆన్‌లైన్‌లో పదిరోజులకు 2.25లక్షల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో పదిరోజులకు 4.25లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు





**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి,ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పది రోజులపాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తారు. ఈ ఏడాది కూడా తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వార దర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లోవిడుదల చేయడానికి సిద్ధమైంది. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 10వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు విడుదల చేయనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు.ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు. డిసెంబర్ 23వతేదీనుంచి జనవరి 1వతేదీ వరకు తిరుమలేశుని ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేయడం జరిగిందని ఇఒ వెల్లడించారు.

**వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు 2వేలు శ్రీవాణి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబర్ 23నుంచి జనవరి 1వతేదీ వరకు పదిరోజులపాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయవిజయులవరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆన్‌లైన్‌లో వైకుంఠ ద్వార దర్శన టిక్కెట్లు పొంది, టిటిడికి సహకరించాలని ఇఒ ధర్మారెడ్డి కోరారు.

# 19న తిరుమలేశుని పుష్పయాగం

## నేడు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల, 14నుండి డిసెంబర్ 12వరకు కార్తీకమాసోత్సవాలు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల,నవరాత్రి బ్రహ్మోత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనసేవలతోబాటు మూలమూర్తి దర్శనం కల్పించామన్నారు. ఇదేరీతిలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను ఈనెల 10వతేదీ నుండి 18వరకు జరిపించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలోడయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఇతర అధికారులతో కలసి ఇఒ ధర్మారెడ్డి భక్తులనుద్దేశించి మాట్లాడారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో 10న ధ్వజారోహణం, 14న గజవాహనం, 15న స్వర్ణరథం, గరుడవాహనం, 17న రథోత్సవం, 18నపంచమీతీర్థం, 19న పుష్పయాగం నిర్వహిస్తామన్నారు. విశేషమైన పంచమీతీర్థంకు అశేష భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత భద్రతా ఏర్పాట్లుచేపడతామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామన్నారు. 19వతేదీ తిరుమల ఆలయంలో పుష్పయాగమహోత్సవం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5గంటల వరకు సుగంధపుష్పాలతో ఉత్సవమూర్తులకు అభిషేకం చేస్తారు. పుష్పయాగం కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులకు నేడు శనివారం ఉదయం ఆన్‌లైన్‌లో 1000టిక్కెట్లు విడుదలచేస్తామన్నారు. పుష్పయాగం ధర 700రూపాయలుగా నిర్ణయించామన్నారు. గృహస్థ భక్తులకు ఒక లడ్డూ, ఉత్తరీయం, రవికె బహుమానంగా ఇస్తామన్నారు. నవంబర్ 14వతేదీ నుంచి డిసెంబర్ 12వరకు కార్తీకమాసోత్సవాలు తిరుమల,తిరుపతితోబాటు విశాఖపట్నం, గుంటూరులో కార్తీకమాస దీపోత్సవాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 12వతేదీ దీపావళి ఆస్థానం, 24న కైశికద్వాదశి ఆస్థానం జరుపుకుంటున్నట్లు ఇఒచెప్పారు. అక్టోబర్‌నెలలో 21.75లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో కానుకల ద్వారా హుండీ ఆదాయం 108.65కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. 1.05కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయి. 8.30లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కాగా త్వరలో భక్తులకు గోవిందకోటి పుస్తకాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ గోవిందకోటి పుస్తకాలను టిటిడి ముద్రిస్తోందని, ఆన్‌లైన్‌తోబాటు టిటిడి కల్యాణమండపాలు,సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు.

# కొండపై అధిక ధరలను కట్టడిచేయండి

### శ్రీవారి ఆలయంలో భక్తులందరికీ ఒకే దర్శనం కల్పించండి

### శేషవస్త్రం నాణ్యత సరిగా లేదు

### 'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు..అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో తిరుమల ఆలయంలో రకరకాల పాయింట్ల నుండి దర్శనికి అనుమతిస్తున్నారని, అలాగాక భక్తులందరికీ ఒకే దర్శనం కల్పించాలని కొందరు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేగాక తిరుమలకు వచ్చిన భక్తులను పాస్ట్‌పుడ్‌సెంటర్లు, ట్యాక్సీలనిర్వాహకులు అధిక ధరలు వసూలుచేస్తున్నారని ఆదోనికి చెందిన శేఖర్, హైదరాబాద్‌నుండి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిస్తూ తిరుమలకొండపై చాలా సంవత్సరాలుగా స్థానికులు ఫాస్ట్‌పుడ్ సెంటర్లు, ఇతర వ్యాపారాలు చేస్తున్నారు. అధిక ఛార్జీల వసూలు నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.శ్రీవారి ఆలయంలో 1980 ప్రాంతంలో కులశేఖరపడి వరకు భక్తులు వెళ్ళి స్వామివారిని దర్శించుకునేవారు. ఆ తరువాత క్రమంగా రోజుకు 35వేలమంది భక్తులు దర్శనానికి రావడంతో కొలువు మండపం వరకువెళ్ళేవారు. 2006వ సంవత్సరం తరువాత భక్తుల సంఖ్య అనూహ్యంగా 70వేలమందినుండి 80వేలకు పెరగడంతో జయవిజయుల వద్దనుండి మహాలఘు దర్శనం అమలుచేస్తున్నారు. విఐపిలకు మూడు గంటలు మాత్రమే నిబంధనల ప్రకారం దర్శనం కల్పిస్తున్నాం. ఈ వ్యవస్థ అన్ని ఆలయాల్లోనూ ఉందన్నారు. తిరుమల అన్నమయ్యభవనంలో శుక్రవారం ఉదయం 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఇతర అధికారులతో కలసి ఇఒ ధర్మారెడ్డి ఈ కార్యక్రమంలో భక్తులు అడిగిన 28ప్రశ్నలకు సావధానంగా సమాధానమిచ్చారు. ప్రకాశంనుండి భరత్ మాట్లాడుతూ దేవుని దర్శనానికి వచ్చామని, శేషవస్త్రానికి దరఖాస్తుచేసుకుంటే ఇచ్చారని, అయితే వస్త్రం నాణ్యతలేదని ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఇఒ మాట్లాడుతూ మీతో మాట్లాడి వివరాలు తీసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌నుండి శంకర్ మాట్లాడుతూ నా వద్ద మూడు,నాలుగు దాతల రశీదులు ఉన్నాయని, అన్నీ కలిపితే 10లక్షలు దాటుతుందన్నారు. ఈ మేరకు ప్రయోజనాలు వర్తిస్తాయా?అని కోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా దాతలు విరాళం అందించిన తరువాత ప్రయోజనాలు పొందకుండా ఉన్నట్లయితే రిసిప్టులను కలిపి ఒక విరాళంగా పరిగణించి కొత్త ప్రయోజనాలు వర్తింపజేస్తామన్నారు. అనంతపురంనుండి రఘు మాట్లాడుతూ మా గ్రామంలో టిటిడి కల్యాణమండపం పక్కనే ఉన్న స్థలంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని కోరారు. దీనిపై ఇఒ స్పందనగా స్థలం పరిశీలించిన అవసరముంటే శ్రీవాణి ట్రస్ట్‌నిధుల ద్వారా ఆలయం నిర్మించేందుకు ప్రయత్నిస్తామన్నారు. పల్నాడు నుండి చరణ్, అనంతపురంనుండి ఏలుస్వామి, తమిళనాడుకు చెందిన సెల్వం మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శనానికి టిక్కెట్ ఉన్న భక్తులనే అనుమతినిస్తారా?అని కోరారు. దీనిపై ధర్మారెడ్డి సమాధానమిస్తూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 23నుంచి 2024 జనవరి 1వతేదీ వరకు 10రోజులపాటు భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామని, ఇందుకోసం నవంబర్ 10వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు దర్శన టిక్కెట్లు 2.25లక్షలు విడుదల చేస్తామన్నారు. ఆ పదిరోజులు దర్శన టిక్కెట్లు లేనివారికి దర్శనం సాధ్యంకాదన్నారు. ఇలాంటి సమయంలో తిరుమలకు వచ్చి తలనీలాలు సమర్పణ, స్వామివారి లడ్డూప్రసాదం పొందవచ్చన్నారు. దర్శన టిక్కెట్లు లేకుండా భక్తులను అనుమతినిస్తే కిలోమీటర్లు మేరకు క్యూలైన్లలో భక్తులు వేచివుండి ఇబ్బందులు పడే అవకాశం ఉంది. గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది వైకుంఠద్వార దర్శనాలు అమలుచేస్తామన్నారు. నెల్లూరునుండి వెంకటరమణ మాట్లాడుతూ వైకుంఠద్వార దర్శనాల సమయాల్లో లాకర్లు కూడా దొరకడంలేదని తెలిపారు. దీనిపై సమాధానంగా ఇఒ ఆ పదిరోజులు తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య ముందుగానే నిర్ణయించి టోకెన్లు, టిక్కెట్లు విడుదల చేయడంతో భక్తులు గదులు,లాకర్లు పొంది 24గంటల్లో గదులు ఖాళీ చేస్తే ఇతర భక్తులకు అవకాశం కలుగుతుంది. హైదరాబాద్ నుండి సూరిబాబు, వరంగల్ నుండి బాలాజీ, తాడేపల్లినుండి రామ్మోహన్ మాట్లాడుతూ దర్శనం టిక్కెట్ బుక్‌చేసుకున్నామని, అడ్వాన్స్ బుకింగ్‌లో గది దొరకలేదన్నారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా తిరుమలలో 7వేల గదులు మాత్రమే ఉన్నాయని,అడ్వాన్స్‌లో గదులు లభించని భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సిఆర్ఓలో నమోదు చేసుకుని కొంతసమయం వేచివుంటే గదులు పొందవచ్చన్నారు. లేకుంటే తిరుపతిలో కూడా గదులు పొందే అవకాశం ఉందన్నారు. విశాఖనుండి శ్రీనివాస్ మాట్లాడుతూ పరకామణి సేవకులకు కూడా లక్కీడిప్‌లో ఆలయ డ్యూటీలు ఇవ్వండని సూచించారు. దీనికి ఇఒ స్పందిస్తూ పరకామణి సేవ ముగిసిన తరువాత ఆలయంలో విధులు కేటాయించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒలు లోకనాధం(శ్రీవారిఆలయం),భాస్కర్ (వసతి కల్పనవిభాగం), సెల్వం (కల్యాణకట్ట), ఉద్యానవనవిభాగం డిప్యూటీడైరెక్టర్ శ్రీనివాసులు, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, విఎస్ఒ నందకిశోర్, ఏపిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# 10నుండి పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

## 9న అంకురార్పణ, 14న గజవాహనం, 15న గరుడవాహనం,18న పంచమీతీర్థం



**తిరుమల,నవంబరు3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఈనెల 10వతేదీ నుండి 18వరకు తొమ్మిదిరోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం, 14న మంగళవారం గజవాహనం, 15న బుధవారం ఉదయం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా 18వతేదీ శనివారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 7వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. 9వ తేదీ గురువారం లక్షకుంకుమార్చన, అంకురార్పణ నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు ,ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు. దాదాపు 9కోట్ల రూపాయల వ్యయంతో అమ్మవారి పుష్కరిణీ ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. త్వరలో నీటిని నింపి పుష్కరిణి అందుబాటులోకి తీసుకువస్తారు.



# స్వామి అమ్మవార్లకు కల్యాణోత్సవం:భక్తుల సంబరాలు

### అమ్మవారికి బంగారు పుష్పాలతో అభిషేకం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,నవంబర్ 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికిబంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. కాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధు రానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

# ఆ రెండు మండపాల పునరుద్ధరణకు పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదు

### ఇవి పురావస్తుశాఖ పరిధిలోకి రాదు

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని పాపవినాశనం మార్గంలో ఉన్న పార్వేట మండపం పునర్నిర్మాణం అత్యంత సుందరంగా ఉందని,అలాగే అలిపిరి వద్ద భక్తుల విశ్రాంతి మండపం మరమ్మతులకు ఆస్కారం లేనివిధంగా శిధిలావస్థకు చేరుకుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈరెండు మండపాల పునర్నిర్మాణం కూడా పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదని చెప్పారు. ఇవి పురావస్తుశాఖ పరిధిలో లేవన్నారు. పార్వేటమండపం, అలిపిరి పాదాలమండపం వద్ద విశ్రాంతిమండపాల పున ర్నిర్మాణానికి సంబంధించి బిజెపి నేత భానుప్ర కాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఖండించారు. అన్నమయ్య భవనంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ పార్వేటమండపం స్థానంలో కళాఖండాలను యధాతధంగా ఏర్పాటుచేసి నూతన మండపాన్ని పునర్నిర్మించామని,ఇది అత్యంత సుందరంగా ఉందని ఇఒ చెప్పారు.అయితే బిజెపినేత పాతమండపమే బాగుందని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు.ఈ విషయానికి సంబంధించి భానుప్రకాశ్ రెడ్డి నేరుగా వస్తే పాతమండపం ఫోటోలనూ, నూతన మండపాన్ని పరిశీలించి ఏది బాగుందో మీడియా సమక్షంలో స్పష్టం చేస్తామని తెలిపారు. అలిపిరి వద్ద పాడుబడిన విశ్రాంతి మండపాన్ని టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఆ మండపాన్ని పరిశీలించి పున రుద్ధరించాలని ఇచ్చిన నివేదిక మేరకు జీర్ణోద్ధారణ చేస్తున్నామన్నారు. సున్నితమైన ఇలాంటి విష యాలను వక్రీకరించి,స్వార్థంకోసం అసత్యప్రచారం చేస్తే వ్యవస్థపైన భక్తులకు అపనమ్మకం ఏర్పడుతుందని, ఇది హిందూ సమాజానికి అన్యాయం చేసినట్లవుతుందని తెలిపారు.



# వెంకన్న ఆశీస్సులకు వెంకయ్యనాయుడు

### నేటి ఉదయం శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ శుక్రవారం సాయంత్రం తిరుమలకు విచ్చేశారు. పద్మావతిఅతిధి గృహం సమీపంలోని రచన అతిధి గృహం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేస్తున్న ఆయన శనివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనం సమయంలో ఇష్టదైవాన్ని దర్శించుకోనున్నారు. వెంకయ్యనాయుడుతోబాటు మాజీ టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.



జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించినందుకు సీఎం జగన్‌ను సత్కరిస్తున్న మంత్రులు

# వాగ్దానాలు అమలు సిఎం జగన్ నైజం: మంత్రి వేణు

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి,అమలు చేయకుండా తప్పించుకుని తిరిగే నైజం సీఎం జగన్‌కులేదని సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) స్పష్టం చేసారు. గత ప్రభుత్వం పాత్రికేయులతో సహా అందరిని శుష్కవాగ్దానాలను ఇచ్చి మోసం చేసిందన్నారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలిలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రులు కొట్టు సత్యనారాయణ, కె.నారాయణస్వామి, బూడి ముత్యాలనాయుడు, అంజాద్ బాషా, మంత్రులు మెరుగునాగార్జున,జోగి రమేష్. ఆదిమూలపు సురేష్,డాక్టర్ సిదిరి అప్పలరాజు,తానేటి వనతి,కెవి ఉషశ్రీచరణ్,కారుమూరు నాగేశ్వరరావులతో కలిసి చెల్లుబోయిన ముఖ్యమంత్రి జగన్‌ను కలుసుకున్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు..అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ తమ శాఖా పరిధిలోని జర్నలిస్టుల కనీస హక్కుగా ఇళ్ళ స్థలాలు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు.జర్నలిస్టుల హెల్త్‌కార్డులు సదుపాయాన్ని మరింత మెరుగుపరుస్తామన్నారు మంత్రి మండలిలో జర్నలిస్టుల అంశంతో పాటు ధాన్యం సేకరణకు రూ.5వేల రుణం తీసుకునేందుకు పౌరసరఫరాల కార్పొరేషన్ ఆమోదం లభించినట్లు వివరించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్య శ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సాంకేతిక నైపుణ్యం కోసం ఇంజినీరింగ్ కళాశాలలతో మ్యాపింగ్, గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుకు ఎన్టీపీసీకి అనుమతి మంత్రి మండలి ఇచ్చిందన్నారు.ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్తు డ్యూటీ 6పైసలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.పాత్రికేయుల ఇళ్ళ స్థలాల విషయంలో ఎటువంటి అనుమానాలకు తావులేదన్నారు.సంక్రాంతి కానుకగా వీటిని అందజేస్తామని స్పష్టం చేసారు.చంద్రబాబు తాను చేసిన తప్పులకు జైలుకు వెళ్ళాడన్నారు. తప్పులు చేసి,జైలుకు వెళ్లి ఆరోగ్యకారణాలు చూపించి, షరతులతో కూడిన బెయిల్‌పై బయటకు రావడం అంటే నేరం చేయలేదని అర్ధమా? అన్నారు. నేరం చేసి సమర్ధించుకునే నీచ నైజం చంద్రబాబుదన్నారు.



# స్వామివారి ఆశీస్సులతో ప్రపంచకప్‌ను టీమిండియా కైవసం చేసుకోవాలి

### -క్రికెటర్లు పంత్,అక్షర్

**తిరుమల,నవంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో వరుస విజయాలతో టీమిండియా క్రికెట్‌లో దూసకెళుతోందని, ఈ సారి పోటీల్లో ప్రపంచకప్‌ను టీమిండియా కైవశం చేసుకోవాలని స్వామివారిని ప్రార్థించినట్లు క్రికెటర్లు రిషబ్‌పంత్, అక్షర్‌పటేల్ తెలిపారు. ఇటీవల వరుస విజయాలతో ఆనందంగా క్రికెటర్లు శుక్రవారం తిరుమలకు వచ్చారు. దేవవుని ఆశీస్సులు పొందామని రానున్న క్రికెట్ పోటీల్లో ప్రపంచకప్ సాధించాలనేది తమ లక్ష్యమ న్నారు. అందుకు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకున్న వీరివురూ స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త


మార్పు అనివార్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మార్పు స్థిరాంశం.

-బెంజమిన్ డిజ్రాయిలి

# వణికిస్తున్న విషజ్వరాలు!

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం, లక్ష్యంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఎన్నేళ్లు దాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ మధ్య తరగతి పెట్టే ఖర్చులో దాదాపు 70శాతంపైగా మందుల కొనుగోలుకే ఖర్చు చేస్తున్నారు. మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనం అంచుకునకు తీసుకుపోతున్నాయి.దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదైఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఇలా నకిలీ మందులు వాడడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్ నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయివరకు ఆరోగ్య ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ, మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్యఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో గత నెల రోజులుగా విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభైకోట్ల మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారని అందులో నలభైవేల మందికిపైగా అసువులు కోల్పోతున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. భారత్‌లో అధికారిక లెక్కల ప్రకారం ఈ యేడాది గత నెలవరకు దాదాపు 94వేల కేసులు నమోదయ్యాయి. తొంభై మందికిపైగా మరణించారు. రాష్ట్రాల వారీగా చూస్తే కేరళలో అత్యధిక కేసులు నమోదుకాగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వేలాది కేసులు నమోదయ్యాయి. గత యేడాది దేశవ్యాప్తంగా రెండులక్షల ముప్పైవేల కేసులు నమోదు కాగా మూడువందల మందికిపైగా మృత్యువాతపడ్డారు. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి సకాలంలో గుర్తించలేకపోతున్నారు. వ్యాధి ముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ఇక వైద్యం విషయంలో కూడా ఒక స్పష్టత లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు ఖచ్చితమైన ఔషధం,టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక వ్యాధితోపాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యాలాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనే చెప్పొచ్చు.దారిద్య్రరేఖకు దిగువనున్న బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం అందుబాటులోలేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత లేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంత కంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభైఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8 శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగు చూసింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం యునాని, సిద్ధ, యోగ విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగినవారు ముప్పైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టరు ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపదహారువేల మందికి డెబ్బైనాలుగు మంది డాక్టర్లు ఉన్నారు. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులు ఎదుర్కోబోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేక పోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.



డేనియల్

## ప్రజావాక్కు

### ఇక దళిత సిఎం లేనట్టేనా?

ప్రత్యేక తెలంగాణ సాకారం అనంతరం ముచ్చటగా మూడోసారి ఎన్నికలకు నగారా మోగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా దళితున్ని సిఎంగా చేసి రాష్ట్రానికి కాపలా ఉంటానని కెసిఆర్ ఎన్నో సార్లు హామీ ఇచ్చారు. తాజాగా పదేళ్లు సిఎం సీటుపై కూర్చున్నాక కూడా కెసిఆర్‌కి పదవిపై మోజు తీరనట్టున్నది. వరుసగా రెండుసార్లు సిఎంగా దాదాపు పదేళ్లుగా పదవిని అనుభవించి రికార్డు సృష్టించారు. దళితులకుమూడెరకాల భూమిపై కూడా సిఎంమాట తప్పారు. దళితబంధు కూడా తూతూమంత్రంగానే అమలు చేస్తున్నారు. ఎస్సీ కార్పొరేసన్ పత్తా లేకుండాపోయింది. ఇప్పటికైనా బిఆర్‌ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తే దళితున్ని సిఎం చేయాల్సిన అవసరంఉంది. దీనికి సంబంధించి కెసిఆర్ ఖచ్చితంగా పదవి త్యాగం చేయాలి. రాష్ట్రంలోని దళిత ప్రజలు కూడా దళిత సిఎం హామీపై బిఆర్‌ఎస్ పార్టీతో పోరాడాలి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లా కావలి వద్ద ఆర్టీసీ డ్రైవర్‌పై పలువురు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచిన ఘటనలో ఆర్టీసీ ఉద్యోగుల రక్షణ చర్చనీయాంశం అయింది. ఈ ఉదంతాన్ని బస్సులోని ఓ ప్రయాణికుడు చరవాణిలో వీడియో తీస్తుండగా అతనిపై దాడికి పాల్పడి చరవాణిని ధ్వంసం చేశారు. బస్ డ్రైవర్‌పై జరిగిన దాడిని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఎన్నికలే తాత్కాలిక ఉపాధి అజెండాలు

కాస్తంత మీసంపై నుండే రోషాన్ని పక్కనబెడితే ఎన్నికల సీజన్‌లో తాత్కాలిక స్వయం ఉపాధి పొందడంతేలికే కావచ్చు. దీనికి లింగబేధం కానీ, వయసు అర్హత కాలనీ, చదువులో డిగ్రీలు కానీ ఏమీ అవసరం లేదు. నచ్చిన సమయంలో తాత్కాలికంగా మెచ్చిన నాయకుడు ఇచ్చిన పైకం పుచ్చుకుంటే చాలు. ఉదయం నుంచి మధ్యాహ్నా వరకు ఒక పార్టీ జెండా, మధ్యాహ్నం సమయంలో మరోరంగు జెండా,సాయంత్రం ఇంకో జెండా. ఎరుపైనా, పసుపైనా, నీలమైనా, గులాబీ అయినా, కాషాయమైనా, భాష ఏదైనా, భావమేదైనా, రంగం ఏదైనా, రంగేదైనా సాయంత్రానికి కుటుంబ పోషణకు, సొంత ఖర్చులకు డబ్బు, ఆకలి తీర్చే బిర్యానీ, అందలమెక్కించే బీరు ప్రతిరోజూ సమయం బిజిగా గడిచిపోతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### అవగాహన కల్పించాలి

వస్తుసేవలను వినియోగించే వినియోగదారులకు హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీ వస్తువుల వల్ల ప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదు చేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ 'జాగృతి పేరుతో' 2005 సంవత్సరం నుంచి మేలుకో వినియోగదారుడా మేలుకో' అని పత్రిక, టీవి, వంటి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీ ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటి ప్రసార మాధ్యమాల్లో కనిపించడం లేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలో నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేయడానికి వినియోదారుల కమిషన్ అధికారులు గ్రామస్థాయిలో ఉంటున్న ప్రజల దగ్గరి నుంచి మొదలు పట్టణ ప్రాంతాల్లోని వారందరికి వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

-ఎ.త్రివిక్రమ్, హైదరాబాద్

### అందరూ అవినీతిపరులే

ఎల్లకాలం ఒక పార్టీయే అధికారంలో ఉండలేదు. ఈరోజు అధికార పార్టీగా ఉన్న పార్టీ రేపటికి ప్రతిపక్ష పార్టీగా మారిపోవచ్చు.ముఖ్యమంత్రులు, మంత్రులు, మాజీలైపోవచ్చు. ఇలా ఇప్పటికి ఎన్నోసార్లు జరిగింది. భవిష్యత్తులో జరుగుతూనే ఉంటుంది.కేంద్ర మాజీ మంత్రులు, ఎమ్‌పిలు, జగన్ ఈమధ్య చంద్రబాబు, ఇక తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అవినీతి ఆరోపణలుఎప్పటినుంచో వస్తున్నాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆయన అడ్డగోలుగా అవినీతికి పాల్పడుతున్నారని, ఎన్నికలలో ఓడిపోయి ప్రతిపక్షంలోకి పోతే అందరిలాగానే ఈయనపైన దర్యాప్తులు, దాడులు మొదలవుతాయి. చంద్రబాబు లాగే చంద్రశేఖర్ కూడా అరెస్టు అవుతారు. ఎపిలో జగన్ ఓడిపోతే ఈయనపై కూడా కేసులు రీ ఓపెన్ అవుతాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ప్రజాదరణ ఉంటే చాలు

కాంగ్రెస్‌పార్టీ ఎన్నోసార్లు చీలిపోయింది. దాన్నుంచిమరెన్నో కాంగ్రెస్ పార్టీలు పుట్టుకొచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీరామారావు చంద్రబాబు హయాంలో కూడా ఇలానే జరిగింది.కాంగ్రెస్ పార్టీలోనే తెలుగుదేశంపార్టీ కూడా ఎన్నో సంక్షోభాలను, ఆటుపోట్లను,ఒడిదుడుకులను ఎదుర్కొంది. పరాజయాలను చవిచూసింది.అయినా తన ఉనికిని కోల్పోలేదు. అలానే ఉంది. ఈరెండు పార్టీలే కాదు ప్రజాదరణ ఉన్న ఏ పార్టీ అయినా ఎంత కాలమైనా ఉంటాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విశ్వసనీయత లోపమే పార్టీలకు శాపం?

**కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో, గుర్తుతో పోటీచేసి ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాత్రికిరాత్రే పార్టీ మార్చి అధికార పార్టీలోకి అడుగులీడుతున్న సంప్రదాయం కాంగ్రెస్‌లో పెరిగిపోయింది. అందుకే ప్రజల్లో కూడా మనం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వారు మళ్లీ అధికారం కోసమో, లేక మరే ఇతర కారణాలతో పార్టీ మారిపోతారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. వారు పార్టీ మార్చే అవకాశం ఇచ్చేకంటే అదేదో అధికార పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే సరిపోతుంది కదా అనే భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. దీనికి తగినట్టు కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి, వారు ప్రవర్తిస్తున్న తీరు కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన కలిగిస్తున్నది.**

దామెర్ల సాయిబాబా

ఎవరికి కాలం ఒకే విధంగా ఉండదు. కాలం కలిసి వచ్చినప్పుడు పరిస్థితులు వాటంతటవే అనుకోకుండా ఎలా తోసుకు వస్తాయో, కలిసి రానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. 'కలిమి నిలువదు లేమి నిలువదు కలకాలం ఒక్క రీతి గడవదు, నవ్విన కళ్లే చెమ్మగిల్లవా,వాడిన బతుకే పచ్చగిల్లదా...' అంటూ ప్రముఖ కవి డాక్టర్ భుజంగరాయ శర్మ ఓ గీతం రాశారు. గత నాలుగైదు దశాబ్దాల క్రితం నుంచి ఎన్నో ఎన్నికలు చూశాం. ఒకనాడు ఒక వెలుగు వెలిగి మరుసటి ఎన్నికల నాటికే రాజకీయ జీవితం పరిసమాప్తం చేసుకున్నవారిని చూశాం. మరికొందరి జీవితాలపై కొన్ని ఎన్నికలతో చీకటి మబ్బులు కమ్మినా మొక్కవోని ధైర్యంతో పోరాడి వెలుగులోకి వచ్చిన వారిని కూడా చూశాం, చూస్తున్నాం. కొందరు కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్పే అన్నట్లుగా ఆనందోత్సవాలతో ఊగిసలాడడం, కలిసి రానప్పుడు పరనిందలు, నిర్వేదవిషాదంతో మునిగి తేలుతుంటారు. ఇది మానవనైజమే కావొచ్చు. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది విస్మరించలేం. అయితే కలిసిరాని కాలంలో ప్రయత్నాల్లో అన్ని తప్పటడుగులే పడుతుంటాయనేది వేదాంతుల వాదన. 'ఓటమి అనేది కృంగిపోవాల్సిందికాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికి వచ్చే నిచ్చెన అది' అని పెద్దలు ఏనాడో అన్నారు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలు అవి. గతంలో ఎందరో ఎన్నోసార్లు పరాజయంపాలై అందులో నుంచి పాఠాలు నేర్చుకొని తిరిగి నూతనోత్సాహంతో ఎన్నికల కదనరంగంలోకి దూకి లక్ష్యాన్ని సాధించిన వారెందరో ఉన్నారు.అయితే పరాజయంపాలుకావడానికి కారకులు, కారణాలు, తప్పిదాలు, పొరపాట్లు కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో అవి దొర్లకుండా చర్యలుచేపట్టి ముందుకు అడుగులు వేసిన నాడే అది నిచ్చెనలా పనికిచేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండుసార్లు అవమానకర పరాజయాల తర్వాత కాంగ్రెస్‌పార్టీ ఈసారి పటిష్టమైన ప్రణాళికతో, వ్యూహాలతో అడుగులు వేస్తున్నది. అయితే గత అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం పాలుకావడానికి కారణాలేమిటి? కారకులు ఎవరు? ఎక్కడ పొరపాట్లు జరిగాయి? తదితర అంశాలపై లోతుగా అధ్యయనం చేసినట్లు కన్పించడం లేదు. ఎన్నో సమీక్షలు, సమావేశాలు చేశారు. ఒకనాడు కాంగ్రెస్‌పార్టీకి బ్రహ్మరథం పట్టిన తెలంగాణరాష్ట్ర ప్రజలు ఎందుకు వరుసగా రెండుసార్లు తిరస్కరించారు? పార్టీపరంగా జరుగుతున్న లోపాలు ఏమిటి? గ్రూపుల వల్ల జరిగిన నష్టమెంత? ఏయే నాయకుడు పార్టీకి ద్రోహం చేశాడు?తదితర అంశాలకు జోలికి వెళ్లినట్లు కన్పించడం లేదు. రాష్ట్రంలోని వివిధవర్గాలను ఆకర్షించేందుకు కనీవినీ ఎరుగని రీతిలో బిఆర్‌ఎస్ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక పథకాలు ప్రకటించారు. అందులో నిరుపేద, పేద, ముఖ్యంగా రైతులు,వృద్ధులకు చేయూతనిచ్చేందుకు వృద్ధాప్య పెన్షన్, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలతోపాటు ఉచిత నాణ్యమైన కరెంటు ఏకంగా 24 గంటలు నిరంతరాయంగా అందివ్వాలి అనే కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.పేదల అవసరాలను అన్ని తీర్చేందుకు నడుం కట్టినట్లుగా ఉపన్యాసాలతో వాయుమార్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. చేసినవి, చేయబోయేవి చెబుతూ ఇంటికెళ్లి బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా కెసిఆర్ తనదైనశైలిలో ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆయన చెప్పిన పథకాలు కొన్ని అసంపూర్తిగా ఉన్నా మరికొన్ని కళ్లముందు కన్పిస్తున్నాయి. బిజెపి పార్టీకి సంబంధించినంత వరకు అభ్యర్థుల ఎంపికలోనే ఇంకా మునిగితేలుతున్నారు. గురువారం మూడోజాబితాతో కలిపి 88 మంది అభ్యర్థులను ప్రకటించారు. ప్రేరణ ఎవరో, కారకులు ఎవరో కానీ రాష్ట్రంలో బిజెపి కేడర్‌లోనూ, ప్రజల్లోనూ కొంతమేరకు నూతనోత్సాహాన్ని నింపి సమస్యలతో మమేకమై పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా ఒకగుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నంలో మునిగి తేలుతున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఆకస్మికంగా పక్కకు తప్పించడంతో కేడర్‌లో నిరుత్సాహం ఏర్పడింది. దాన్ని పూడ్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకావడం లేదు.వ్యూహాత్మకపొరపాటుగనే కొందరు రాజకీయపరిశీలు అభిప్రాయపడుతుంటే ఇందులో పరమార్థం

**ఒక్క మాట**

అంతర్గత లక్ష్యం వేరే ఉన్నదనేది మరికొందరి వాదన. ప్రధాన మంత్రితోసహా కేంద్రహోంమంత్రి మరెందరో కేంద్ర మంత్రులు పర్యటనల మీద పర్యటనలు చేస్తున్నా ఆశించినస్థాయిలో ప్రజల్లో స్పందన కన్పించడం లేదు. మళ్లీ ప్రధానమంత్రితో సహా పలువురు కేంద్రపెద్దలు ప్రచారంలో పాల్గొబోతున్నారు. అయితే అధికారంలోకివస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని ఆపార్టీ ప్రకటించడం వెనుకబడిన వర్గాల్లోఆలోచింప చేస్తున్నది. ఇక కాంగ్రెస్ పార్టీకి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతోపాటు ఆరు పథకాలను ప్రకటిం చారు.ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తామని హామీలిస్తున్నారు. కాంగ్రెస్‌పట్ల ఈసారి మౌత్ పబ్లిసిటీ బాగా ఉన్నా కాంగ్రెస్‌లోని స్థానిక నాయకుల పట్ల ఇంకా ప్రజలకు అంత విశ్వాసం ఏర్పడలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారనే ప్రశ్న ఉదయిస్తున్నది. దానికి సంతృప్తికరమైన సమాధానం చెప్ప లేకపోతున్నారు. అన్నింటికంటే నమ్మకం అనేది ఎంతో ముఖ్యం. అది లోపించిన నాడు ఎన్ని మాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా నిరుపయోగం అనే విషయం ఈ ఎన్నికల్లో మరోసారి రుజువైంది. విశ్వసనీయత అనేది ఒక సంఘటనతోనో, ఒక్కరోజులోనో ఏర్పడేది కాదు. ఎంతోకాలంగా నిశితంగా పరిశీలించి ప్రవర్తన, చెప్పే మాటలు, చేసే పనులు అన్నింటిని బేరీజు వేసుకున్న తర్వాతనే ఒక వ్యక్తిపై అభిప్రాయం ఏర్పడు తుంది. నమ్మకం, విశ్వసనీయత ఏర్పర్చుకోవడం ఎంత కష్టమో అది పోగొట్టుకోవడం అంత సులభం. అందుకే తమ పార్టీ ప్రకటించిన పథకాలు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని రాష్ట్రాని కి పిలిపించి ఆమె తోనే చెప్పించారు. తెలంగాణ ఇచ్చిన నేతగా ఇప్పటికీ కొన్ని వర్గాల్లో ఆమెపట్ల కృతజ్ఞత ఉన్నది. వాస్తవానికి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో ఆమెకృషి విస్మరించలేనిది. అందుకే ఆమె నోటి నుండే ఈ పథకాలు ప్రకటింపచేశారు. ప్రజల్లో కూడా ఆలోచన మొదలైంది.ఎన్నికల లోగా మరోకసారి ఆమెను ప్రచారంకు తీసుకరావాలనే ప్రయత్నంలో రాష్ట్ర కాంగ్రెసు పెద్దలు ఉన్నారు.ఆమె నోటి నుండి వెలువడితేనే ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందనేది నేతల ప్రగాఢ నమ్మకం. విశ్వసనీయత లేకపోతే సాక్షాత్తు భగవంతుడే దిగివచ్చినా నమ్మరనే చెప్పడానికి ఎన్నో పౌరాణిక ఉదంతాలు న్నాయి. వ్యాసభారతంలో సాక్ష్యాత్తు శ్రీకృష్ణ భగవానుడే ఈ విషయాన్ని లోకానికి చాటిచెప్పారు. పాండవులు విజయంసాధించిన తర్వాత వారికి రాజనీతి బోధించడం శ్రీకృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యుడిని కోరుతాడు.అవసానదశలో ఉన్నతాను ఎలా చెప్పగలను, తనకేమీ గుర్తురావడం లేదని, అయినా మాట్లాడే శక్తి లేదని తన అనాసక్తిని వ్యక్తంచేశాడు. జ్ఞాపకశక్తితోపాటు సంపూర్ణ ఆరోగ్యం అన్నీ ఇస్తాను చెప్పండి అని కృష్ణుడు కోరగా అవన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించడం కన్నా మీరే చెప్పవచ్చు కదా అని భీష్మాచార్యుడు బదులిచ్చారు. కౌరవుల,పాండవుల పోరు జరుగుతున్నప్పుడు యుద్ధభూమిలోని అర్జునుడికి భగవద్గీత బోధించాను. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మీ జీవితానుభవంతో రాజనీతిని వడబోసి చెబితే అదివారికి ఉపయోగపడుతుంది. భావి తరాల కోసం నిలిచిపోతుందని కృష్ణుడు భీష్ముడి ఔన్నత్యాన్ని చెప్పకనే చెప్పాడు. ఇచ్చిన మాట కోసం రాజ్యాన్ని త్యజించడమే కాదు. ఆజన్మాంతం బ్రహ్మచారిగా,ఆదర్శజీవితం గడిపిన భీష్ము డిపైన పాండవులకే కాదు ఆనాటి ప్రజలకు కూడా అపార నమ్మ కం, విశ్వాసం ఉన్న కారణంగానే ఆయనతో కృష్ణుడు రాజనీతి చెప్పించాడు. ఇది విశ్వసనీయతకుఉన్న ఉదాత్తత. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో విశ్వసనీయత లోపించిన విషయం తెలియంది కాదు. కాంగ్రెస్ పార్టీ గుర్తుతో పోటీచేసి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు చెప్పి ఎన్నికలైన తర్వాత రాత్రికిరాత్రే పార్టీమార్చి అధి కార పార్టీలోకి అడుగులీడుతున్న సంప్రదాయం కాంగ్రెస్‌లో పేరుకుపోయింది. ప్రజల్లోకూడా మనం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే వారు మళ్లీ అధికారం కోసమో, లేకమరే ఇతర ప్రలోభాలకో ఆశపడి పార్టీ మారి పోతారనే అనుమానాలు బలంగా ఉన్నాయి. అందుకే వారికి పార్టీ మార్చే అవకాశం ఇచ్చేకంటే అదేదో అధికార పార్టీ అభ్యర్థు లకు అవకాశం ఇస్తే సరిపోతుంది కదా అనే భావన ప్రజల్లో విస్తృతంగా ఉంది. దీనికి తగినట్టు కొందరు కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి, వారు ప్రవర్తిస్తున్న తీరు లోపాయికార ఒప్పందాలపై జరుగుతున్న ప్రచారంకాంగ్రెసు అభిమానుల్లో ఆవేదన అనుమానాలు కలిగిస్తున్నాయి. ఒక్కమాట కాంగ్రెస్ నేటికీ సజీవంగా ఉందంటే స్వాతంత్య్రసమరంలో పెద్దలు చేసిన త్యాగమే. ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్ని వర్గాల మనసుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ వర్గాలు కూడా కొందరి నాయ కుల చేష్టలతో క్రమేపీ దూరమవుతున్నాయి.కాంగ్రెసు పార్టీ ఒక్కటే కాదు మిగిలిన పార్టీల పెద్దలు కూడా మనసు పెట్టి ఆలోచించాలి. ప్రజాభిమానం, విశ్వాసం అనేది చాలా సున్నితమైనవి. ఒకసారి విశ్వాసం సన్నగిల్లిడం ఆరంభమైతే ఎంతటి దుర్భేద్యమైన కోటలైనా బీటలు బారక తప్పదు. ●

# ఉచిత హామీలకంటే ఉపాధి మేలు!

అంజద్ మీయా

అవును తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతాయి. మా నీళ్లు, మా నిధులు మా నియామకాలు మాకు వస్తాయని గల్లీ నుండి ఢిల్లీ దాకా నాటి నాయకులు నుండి నేటి యువకుల దాకా ఢిల్లీ గుండెల్లో రైళ్లను పరిగెత్తించి, దాదాపు 1200 మంది యువకుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ. కానీ ఏం జరుగుతోంది. నేడు దేశంలో తెలంగాణ రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందని, సగర్వంగా ప్రకటించుకునే నాయకులకు ఇటీవల విడుదలైన నివేదికల ఆధారంగా తెలంగాణలో నిరుద్యోగ రేటులోనూ అగ్రస్థానంగా ఉందన్న విషయం బోధపడటం లేదా అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నేడు రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్యల్లో నిరుద్యోగ సమస్య అతికీలకమైంది. అలాంటి సమస్యను పెడదారిపట్టిస్తూ, ప్రస్తుత ఎన్నికల తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికై ప్రకటించే తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ అంశాన్ని గుర్తించకపోవడం దారుణం. ఎంతసేపు వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్,ఆసరా పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ అంటూ ఒకవైపు కులాల పేరుతో దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బంధు అంటూ మరోవైపు ఒకరిని మించి ఒకరు హామీలిస్తున్నారే కానీ మరి ఈ రాష్ట్ర భవిష్యత్తుకు వెన్నెముక అయినటువంటి యువకుల ప్రస్తావనేది? గత యేడాది అసెంబ్లీ సాక్షిగా అతిత్వరలో 86వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి అందుకు అనుగుణంగా నామమాత్రంగా వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశారు. కానీ అందులో ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ సమర్థవంతంగా విజయవంతంగా నిర్వహించిన దాఖలాలు లేవు.ఇవే కాదు గత దశాబ్దకాలంగా 200 పై చిలుకు నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ లీకేజీల పేరుతో, వాయిదాల పేరుతో ఇలా ఏదో ఒక



కారణంగా విడుదల చేసిన అన్ని నోటిఫికేషన్లు కోర్టులలో పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం కావాలనే నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు గతంలో ఇదే అసెంబ్లీ సాక్షిగా బడ్జెట్ సమావేశంలో రాష్ట్రముఖ్యమంత్రి వచ్చే యేడాది నుంచి రాష్ట్రంలోని ప్రతి అర్హత కలిగిన నిరుద్యోగికి నిరుద్యోగ భృతిని కల్పిస్తామని ప్రకటించారు.కానీ నేటికీ ఆ మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయి.అప్పుల ఊబిలో చిక్కుకొని తలమునకలవుతున్న పక్క రాష్ట్రం ఓవైపు రాష్ట్రరాజధాని నిర్మాణం కోసం మరోవైపు పాలనాపరంగా నిధుల కొరతతో సతమతమవుతున్నా విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యదీవెన, నిరుద్యోగ భృతి, ఆంగ్ల విద్య, ఉపాధికల్పన కేంద్రాలను ఏర్పాటుచేస్తూ యువత అభివృద్ధికి కృషి చేస్తున్నాయి. కానీ మిగులు నిధులతో ఉన్న తెలంగాణలో మాత్రం యువతకు సరైనఅవకాశాలు లభించక ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం మాత్రం మొక్కుబడి పేరుతో పండుగల పేరుతో ఇనాముల పేరుతో,నజరానాల పేరుతో కోట్లాను కోట్లరూపాయలు ప్రజాధనాన్ని వృథ చేయడం ఘోరం. ఉద్యోగం వస్తే మా బతుకులు బాగుపడతాయని అనేక మంది నిరుద్యోగులు ఏళ్లకుయేళ్లు కన్నతల్లిదండ్రులని పుట్టిన నేలను వదిలేసి ఉన్న కాసింత పొలాలను అమ్ముకొని కోటిఆశలతో ఈ విశ్వనగరానికి వచ్చి బతుకు జీవుడా అంటూ తిండితినో తినకనో రాత్రనకా పగలనకా ఉద్యోగాలకై సన్నద్ధమవుతుంటే నోటిఫికేషన్ రాక వచ్చినా వాయిదా పడుతూ లేదా రద్దవుతూ, పరీక్ష ఫలితాలు విడుదలవ్వక సమతమవుతూ ఇటు నచ్చని ఉద్యోగం చేయలేక అనేక మంది యువకులు మానసిక క్షోభను అనుభవిస్తూ ఆత్మహత్యే శరణ్యమనుకుంటున్నారు.ఈ తప్పు ఎవరిది?ఎంచుకున్న ప్రభుత్వానిదా లేదా వ్యవస్థదా? వీటికోసమా కొట్లాడి తెలంగాణ సాధించుకున్నది.ఇప్పటికైనా సమాజంలోని రాజకీయ పార్టీలు మేల్కొనిజరగబోయే ఎన్నికల్లోప్రజలను సోమరులుగామార్చే ఉచిత హామీ పథకాల కంటేస్వయం కృషితో ఎదిగే పథకాలకు అలాగే విద్య,వైద్యరంగాలకు పెద్దపీటవేస్తూ తెలంగాణశ్రేయస్సు కోసం పాటుపడాలి.ఎందుకంటే ఉచితపథకాలు ప్రస్తు తానికి రాజకీయంగా లబ్ధిచేకూర్చినా భవిష్యత్తు చాలాప్రమాదకరం. ●

# మౌలిక సదుపాయాలలో తెలంగాణ ముందంజ

మోటె చిరంజీవి

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం రాకముందు ఎలా ఉండే, ఇప్పుడు ఎలా ఉంది. తెలంగాణలో తొమ్మిది ఏళ్ల క్రితం ఉన్న కష్టాలేవి ఇప్పుడు లేవు. పల్లెల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయి. గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. అదే విధంగా 2.5 కోట్ల రాష్ట్ర గ్రామీణ జనాభా కోసం తొమ్మిదేళ్లలో వెచ్చించింది రూ.8.41 కోట్లు. అంటే ప్రతి పౌరుడి కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం రూ. 3,36,000. ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. కాళేశ్వరం జలాలతో పోటీపడ్డట్టే గత తొమ్మిదేళ్లలో తెలంగాణ పల్లెల్లో నిధుల ప్రవాహం జరుగుతుంది. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కెసిఆర్ ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నది. కల్యాణలక్ష్మి నుంచి పింఛన్ల వరకు అందిస్తుంది. అనేక కార్యక్రమాలు పేదల బతుకులలో వెలుగులు నింపాయి. వారికి కొండంత భరోసాను, ఆర్థిక అవసరాలు కల్పించాయి. జీవన స్థితిగతుల్ని మార్చడం ద్వారా ఆర్థిక శక్తిని పెంచాయి. తద్వారా సమాజ పురోగతికి కారణమయ్యాయి. అందుకు తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజల జీవన స్థితిగతుల్లో వచ్చిన మార్పే ఒక ఉదాహరణ. రాష్ట్ర ఆవిర్భావంతో స్వపరిపాలన సాధ్యంకాగా, సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం కొత్త పుంతలు తొక్కుతుంది. ప్రగతి పదం వైపు నడుస్తుంది. సుదీర్ఘ మథనం తర్వాత అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల ఆర్థికస్థితిని మెరుగుపరిచి దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయి. ఒకప్పుడు బుక్కెడు బువ్వ కోసం ఏడ్చిన పల్లెలు నేడు 10 మందికి బువ్వ పెట్టే స్థాయికి ఎదిగాయి. స్వరాష్ట్రం రాకముందు తెలంగాణ భూములకు ధర తక్కువగా ఉంది. నేడు వ్యవసాయ భూముల ధరలు భారీగా పెరిగాయి. రాష్ట్రంలో 9 ఏళ్లలో ప్రజల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 4,46,276 కోట్లు జమ అయింది.మరో 3,94,803 కోట్లు వివిధ అభివృద్ధి మౌలిక సదుపాయాల పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు చేశారు. మొత్తంగా రూ. 8,41,079 ఒట్లను ప్రభుత్వం ఖర్చుచేసింది. వీటితోపాటు ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలను నేరుగా జమ చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తుంది. కావలసినంత సాగునీరు అందించడం చేస్తుంది. అవసరమైన పెట్టుబడిని అందిస్తూ పంటలను ప్రభుత్వమే కొంటున్నది. 2014-15లో కేపిటల్ వ్యయం కేవలం రూ. 11,583 కోట్లు ఉండగా, 2021-22తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి అది రూ. 61,343 కోట్లకు చేరింది. అంటే ఐదు రెట్లకుపైనే వృద్ధి నమోదయింది.ఇవి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నీతి ఆయోగ్ స్పష్టం చేస్తున్న గణాంకాలు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రోడ్లు,విద్యుత్, నీటిపారుదల ప్రాజెక్టులు, తదితర పథకాలకు 87 శాతం క్యాపిటల్ వ్యయాన్ని అదనంగా నిధులను ఖర్చు చేసిందని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం గ్రామాల ప్రజలకు నేరుగా నిధుల్ని అందిస్తుండడంతో ప్రజల ఆర్థిక స్థితి మెరుగైంది. ప్రజల కొనుగోలు శక్తిపెరిగింది. వ్యవసాయ భూములకు పుష్కలంగా సాగునీరు అందించడం, 24 గంటల విద్యుత్, సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు సరఫరా అన్నింటికి మించి రైతుబంధుతో అన్నదాతలకు పంట పెట్టుబడి సాయంతో, వ్యవసాయ భూములకు భారీ డిమాండ్ పెరిగింది. ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారానే ఇవన్నీ సాధ్యమయ్యాయి. తద్వారా వారి ఆదాయం,రాబడి పెరిగింది. ఆసరా పింఛను, రైతు బీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, దళితబంధు, ఉపాధి హామీ కూలి, సిఎంఆర్‌ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గొర్రెల కొనుగోలు, ఉద్యోగుల వేతనాలు, ఇలా అనేక మార్గాల్లో ప్రభు త్వం బ్యాంకు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నది. వ్యవసాయం దాని అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఐటి, ఫార్మా,రియల్ ఎస్టేట్, పర్యాటకం, మెడికల్, టూరిజం రంగాల్లో జరుగుతున్న వర్తక వాణిజ్యంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తులను ప్రోత్సహించడం మూలంగా అనేక లాభాలను ఆర్జిస్తున్నారు.వివిధ కులవృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకొని రూ.లక్ష ఇచ్చి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని,నిధివిధానాలపై సబ్ కమిటీ వేసింది. ఇవే కాకుండా గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, పట్టణ ప్రగతి పల్లెప్రగతి సహా అనేక పథకాలను అమలుచేసింది. వీటన్నింటితో గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజలకు స్థాని కంగా ఉన్న వనరులు, రవాణా వాహనాలు, మొదలైన వాటికి డిమాండ్ ఏర్పడడంతోపాటు స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. రోడ్లు, భవనాలు ఇతర మట్టిపనులకు స్థానికంగా అందుబాటులో ఉండే కూలీలను వినియోగిస్తున్నారు. ఇలా సోషల్ ఇన్వెస్ట్మెంట్ ప్రధానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారు. అందుకే పల్లె పచ్చగా ఉంది. 9 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ప్రజల ఖాతాల్లో వేసింది రూ. 4.5 లక్షల కోట్లు. అంటే యేడాదికి రూ.56వేల కోట్లు ప్రజల చేతికి అందించింది. తెలంగాణలో ఉన్న మొత్తం 12,769 గ్రామపంచా యతీల వారిగా చూస్తే 9ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సగటున ఒక్కో గ్రామానికి అందించిన మొత్తం రూ. 66 కోట్ల పైమాటే. అందుకే తెలంగాణ పల్లె పరిఢవిస్తున్నది. జాతీయ స్థాయిలో మెరుస్తున్నది. ●

## అన్ని రంగాల్లో ప్రభుత్వం అభివృద్ధి బాట

ఎ కొండూరు, నవంబర్ 3, ప్రభాతవార్త : రాష్ట్రాన్ని సిఎం జగనన్న అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ జెట్‌స్పీడ్‌లో ఎమ్మెల్యేలను సైతం నియోజకవర్గాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందేవిధంగా పరుగులు పెట్టిస్తున్నారని, ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పేర్కొన్నారు. ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రక్షణనిధి చీఫ్ గెస్ట్‌గా పాల్గొని మాట్లాడుతూ సిఎం జగనన్న సచివాలయాల ఏర్పాటు ఆర్‌బికెలు హెల్త్ క్లీనిక్‌లు నాడు నేడు ద్వారా నియోజకవర్గాల్లో విద్య, వైద్య ఆరోగ్య సమస్యలపై ఎక్కువ ప్రాధాన్యం



ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అలాగే గడపగడపకు మన ప్రభుత్వం జగనన్న ఆరోగ్యసురక్షల ద్వారా ప్రజల్లోకి ఎమ్మెల్యేలకు చేరువ చేసి ప్రజా సమస్యల పరిష్కారం సత్వర దిశగా జరిగేవిధంగా చేశ్శారని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమం జగనన్న పారదర్శకంగా ప్రజారంజకపాలన అందిస్తూ డైనమిక్ సిఎంగా పేరుతెచ్చుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రూ.49కోట్లతో కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో కృష్ణాజలాల సరఫరా కొరకు టెండర్లు పిలిచారని కృష్ణారావుపాలెం దీప్లానగర్ గుట్టపై కృష్ణావాటర్ సరఫరాకు సంప్‌వెల్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్, ఆర్వో ప్లాంట్‌ల ద్వారా శుద్ధి జలాలు, రూ.10వేలు పెన్షన్, అంబులెన్స్ సౌకర్యం ఉచితంగా మందులు ఇచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే రక్షణనిధి తెలిపారు. ఎ కొండూరు మెట్ట మండలంలో వర్షాబావ పరిస్థితుల వల్ల వరి పత్తి మిర్చి మొక్కజొన్న తదితర పంటలు ఎండిపోతున్నాయని, ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పశువులకు ప్రజలకు తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చెరువులకు సాగర్ నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిడివో కెఎస్ రవికాంత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమలవిష్ణు, అగ్రికల్చర్ ఎఇవో రామచంద్రరావు, పిఆర్‌ఎఇ సాంబశివరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ లక్ష్మీ, విద్యుత్ ఏఈ నాగరాజు, ఎంఈవో ఎం.రాజశేఖర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు అనధికారులు ఎంపిటిసి మెంబర్లు కోట పుల్లారావు, ఎం మహేష్, బత్తుల ఆదిలక్ష్మి, ఎ.జానకి, భరోతు వెంకటేష్ నాయక్, బత్తుల వెంకట్ తిరువూరు నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షుడు టి.సురేష్, కోలా శ్రీను, సీతయ్య, పిఎ సిఎస్ చైర్‌పర్సన్‌లు గుర్రాల వెంకటరావు, ఎ వెంకటరెడ్డి, దాసరి సతీష్, రేజా, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఎఎంటికె దర్బార్‌లో ఘనంగా గ్యార్వీ షరీఫ్ వేడుకలు

ఎ కొండూరు, నవంబర్ 3, ప్రభాతవార్త : బాగ్దాద్ షరీఫ్‌లో ఉన్న జగత్ గురువు బడేపీర్ మహాత్ముల గ్యార్వీ షరీఫ్ పర్వదినాన్ని ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ ఆధ్వర్యంలో వేమూరు మండలం జంపని ఎఎబిఎస్‌టి ట్రస్ట్ దర్బార్ నిర్వాహకులు అతా ముహమ్మద్



నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరీ నఖీబుల్ ఔలియా అలుపెరుగని అన్నదాత హజరత్ ముహమ్మద్ అతావుల్లా బాబా వారి దివ్య ఆశీస్సులతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. కులమతాలకతీతంగా తరలివచ్చిన వేలాదిమంది బాబా వారి భక్తులకు మహాదివ్య అన్నసమారాధన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గౌస్‌పాక్ మహాత్ముల జండా గంధ మహోత్సవం అనంతరం బాబా దివ్య సమాధిని సందర్శించి బాబా వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని దువా చేశారు. సమాధిపై చాదర్ ఈతర్, సందల్ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు శాస్త్రవేత, దైవజ్ఞ జాఫర్ సాదిక్ బొగ్దాది ఖాదర్‌బాబు, పట్టెల సత్యనారాయణ, కంబాల బసివి రెడ్డి, ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన బాబా వారి భక్తులు పాల్గొన్నారు. నాగపూర్ యుపిలకు చెందిన వారితో ఖవ్వాలీ నిర్వహించారు.

## 'ఏవోఐలో లుకేమియా శస్త్రచికిత్స విజయవంతం'

గుంటూరు, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి: :దక్షిణాసియాలోని అతిపెద్ద క్యాన్సర్ గొలుసు ఆసుపత్రుల్లో భాగమైన గుంటూరులోని అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ అక్యూట్ టి-లింఫోబ్లాస్టిక్ లుకేమియాతో బాధపడుతున్న నాలుగేళ్ల తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారికి



విజయవంతంగా చికిత్స చేసి రక్షించింది. ఈ వయస్సు పిల్లలు 16-20 కిలోల బరువుండాల్సి వున్నప్పటికి ఈ పిల్లవాడు కేవలం 9 కేజీల బరువు మాత్రమే ఉండి క్యాకెక్సియా యొక్క తీవ్రత కారణంగా బహుళ కేంద్రాల్లో చికిత్స నిరాకరించిన ఈ అసాధారణమైన రోగి కేసును సవాలుగా తీసుకొని ఏవోఐలో కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రాంప్రహ్లాద్ కెఎం మార్గదర్శకంలో శక్తివంతమైన ఆహార పోషకాహార ప్రణాళికలో ఉంచి కీమోథెరపి సమయంలో పిల్లవాడు వివిధ ఇన్‌ఫెక్షన్లను ఎదుర్కొన్నప్పటికి నిపుణులైన అంకాలాజికల్ బృందం అంకితమైన నర్సింగ్ బృందం కలసి పనిచేసి చిన్నారి కోలుకోవడానికి సహాయపడ్డారని ఏవోఐ ఆర్సివోవో మహేంద్ర రెడ్డి అన్నారు.

## 'విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతం'

విజయవాడ, నవంబర్ 3, ప్రభాతవార్త : ఖిచ్ ఖిచ్ రహిత స్వరాన్ని అందించాలనే తన నిబద్ధతతో గుర్తింపు దక్కించుకున్న విశ్వాసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్ భారతదేశంలోని బదిరుల సంస్థలకు విద్య అవగాహన సేవల అందుబాటును ప్రోత్సహించేందుకు అంకితమైన సంస్థ ఇండియా సైనింగ్ హ్యాండ్స్‌తో కలిసి విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని భారతీయ సంకేత భాష వెర్షన్ విడుదల చేస్తునట్లు ప్రకటించింది. ఈ క్రికెట్ సీజన్లో 142కోట్ల వాయిస్ ఛాంపియన్‌లు తమ జట్టును ఉత్సాహపరిచేందుకు అవకాశాన్ని కల్పించింది.

## కర్బన వ్యర్థాల నిర్వహణలో జిఎంసీ ప్రణాళికాబద్ధమైన చర్యలు



గుంటూరు నగరపాలక సంస్థ,నవంబర్ 3,ప్రభాతవార్త : కర్బన వ్యర్థాల నిర్వహణలో గుంటూరు నగరపాలక సంస్థ ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుందని, ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్,వ్యర్థాల సేకరణకు ఈ-ఆటోలను అందుబాటులోనికి తెచ్చామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.ది ఇంటర్నేషనల్ వియన్నా ఎనర్జీ అండ్ క్లైమేట్ ఫోరం కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆస్ట్రియా రాజధాని వియన్నాలో శుక్రవారం జరిగిన సొల్యూషన్ సెషన్‌లో పాల్గొన్న నగర కమిషనర్ గుంటూరు నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణలో తీసుకున్న ఆధునిక విధానాలను వివరించి,అనంతరం బయో ఎనర్జీ ప్లాంట్‌ని సందర్శించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కర్బన వ్యర్థాల నిర్వహణ అనేది వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఎంతో కీలకమని,అందుకు గుంటూరు నగరపాలక సంస్థ ప్రత్యేకదృష్టి సారించిందన్నారు.సంగం జాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో 500కిలో వాట్ల సామర్థ్యంతో ఫ్లోటింగ్ సోలార్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గుంటూరు నగర పాలక సంస్థ వ్యర్థాల నిర్వహణలో తీసుకున్న వినూత్న విధానాలకు జాతీయస్థాయిలో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లో వచ్చినగుర్తింపును వివరించారు.రానున్న రోజుల్లో నగర ప్రజల సహకారం,భాగస్వామ్యంతో వ్యర్థాల నిర్వహణ మరింత పకడ్బందీగా చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం వియన్నాలోని బయో ఎనర్జీ ప్లాంట్‌ని సందర్శించి ప్లాంట్ నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# అమరావతి వార్త

## ఏఎన్‌యులో ఆలిండియా ఫైన్‌ఆర్ట్స్ ఫెస్ట్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు3, ప్రభాతవార్త: వర్సిటీలోని ఫైన్‌ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబరు 1,2తేదీలలో ఆల్ ఇండియా ఫైన్‌ఆర్ట్స్ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి నిర్వహిస్తున్న ఈ ఫెస్ట్‌కు ఏఎన్‌యు ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఫెస్ట్‌లో జాతీయ స్థాయిలో ఉన్న ఫైన్‌ఆర్ట్స్ కళాకారులు పాల్గొంటారన్నారు. ఫైన్‌ఆర్ట్స్ ఫెస్ట్‌తో పాటు ఎగ్జిబిషన్ కుడా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంలో ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈ.శ్రీనివాసరెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్.స్వరూపరాణి, ఫైన్‌ఆర్ట్స్ విభాగం కోఆర్డినేటర్ బి.శేఖర్‌బాబు, అధ్యాపకులు బి.జాన్‌రత్నబాబు, పి.దేవకాంత్, డాక్టర్ షకీలా నూర్‌భాషా,ఫైన్‌ఆర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్.వాగ్దేవి, ఉపాధ్యక్షులు కె.రాము, బి.పవన్‌కుమార్, కె.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ క్రీడకు మంచి ఆదరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు3, ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా ఫుట్‌బాల్ క్రీడకు మంచి ఆదరణ ఉందని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా ఫుట్‌బాల్ సంఘం సహకారంతో వర్సిటీలో సీనియర్ మహిళా అంతరజిల్లా ఫుట్‌బాల్ పోటీల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ క్రీడల నిర్వహిణలో ఏఎన్‌యు ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇక్కడ సింథటిక్‌ట్రాక్, ఆధునిక జిమ్, ఇండోర్ స్టేడియం, యోగా కేంద్రం, క్రీడా వసతిగృహం, సువిశాల క్రీడా ప్రాంగణం ఉన్నాయన్నారు. జాతీయ, రాష్ట్రీయ, జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఇక్కడ జరిగాయన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడితే విజయాలు వస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ క్రీడకు ఉన్న ఆదరణను వివరించారు. వర్సిటీలో క్రీడాపోటీలు నిర్వహణకు అవకాశం కల్పించిన వీసి రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పోటీలలో విజేతగా నిలిచిన అనంతపురం జిల్లా, రెండవ స్థానంలో నిలిచిన సత్యసాయి జిల్లా, మూడవ స్థానంలో నిలిచిన కడప జిల్లా జట్టకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి సిరాజుద్దీన్, ఫుట్‌బాల్ పూర్వ కోచ్ సుధాకర్, పల్నాడు, ఇతర జిల్లాల అధ్యక్ష్య, కార్యదర్శులు, వర్సిటీ వ్యాయామ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక చైతన్య ప్రపంచ యాత్ర

గుంటూరు కల్చరల్,నవంబర్ 3,ప్రభాతవార్త : ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మరియు 100దేశాల తెలుగు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9న రెండు సంవత్సరాల పాటు "వందే విశ్వమాతరం" పేరుతో నిర్వహించనున్న సాహిత్య,సాంస్కృతిక, సామాజిక చైతన్య,శాంతి,సద్భావన,ప్రపంచయాత్ర మహా అక్షర యజ్ఞం బోట్స్‌వాన దేశంలో ప్రారంభమవుతుందని నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏవికె సుజాత పేర్కొన్నారు.స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని నవ్యాంధ్ర రచయితల సంఘం కార్యాలయంలో తానా వెలువరించిన



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన అనంతరం జిల్లా అధ్యక్షురాలు వేదాల విజయలక్ష్మీ మాట్లాడుతూ తానా అధ్యక్షుడు తోటకూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు వెలుగుల సాహిత్య పరిమళాలు,వెదజల్లుతూ విశ్వశాంతి,విశ్వమానవ సౌభ్రాతృత్వం,పర్యావరణ పరిరక్షణ,మానవీయ విలువలు వంటి బృహత్ లక్ష్యాలతో ఈ మహాయజ్ఞం ప్రారంభిసా_ రని చెప్పారు.2023నవంబర్ 9నుంచి 2025నవంబర్ 8వ తేది వరకు రెండు సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందని నవ్యాంధ్ర రచయితల సంఘం మద్దతు తెలియజేస్తుందని వివరించారు.ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో నరసం సభ్యులు ఆర్ హైమావతి,వి.హరిణి కృష్ణ,ఆర్ నాగవైష్ణవి,తదితరులు పాల్గొన్నారు.

## సోనీ ఇండియా నూతన శ్రేణి

విజయవాడ,నవంబర్ 3, ప్రభాతవార్త : సోని ఇండియా తమ ఆల్ఫా 7సి సిరీస్ కు రెండు నూతన జోడింపులను అందించినట్లు సోని ఇండియా ప్రకటించింది. కాంపాక్ట్ ఫుల్ ఫ్రైమ్ ఇంటర్ చేంజ్ లెన్స్ కెమెరా ఆల్ఫా 7సి2, 7సిఆర్'లను తీసుకోచ్చింది. ఈ నూతన మోడళ్లలో కాంప్యాక్ట్ సైజ్, అధిక మొబిలిటీ, మెరుగైన సబ్జెక్ట్ రికగ్నైజేషన్ ఏఎఫ్ పనితీరుతో అంతర్నిర్మిత ఏఐ ప్రాసెసింగ్ యునిట్, ఆధునాతన వీడియో పనితీరు,అపరెబిలిటి, కనెక్టివిటీ తదితర ప్రత్యేకతలతో సోనీ సెంటర్లు, ఆల్ఫా ఫ్లాగ్‌షిప్ స్టోర్లు, సోనీ డీలర్లు, ఈ-కామర్స్ వెబ్‌సైట్లులో లభిస్తాయని పేర్కొంది.

## 5న 'అవగాహన'లో ఆరోగ్య సభ

గుంటూరు కల చరల్,నవంబర్ 3,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగానే ఈవారం చెవి ముక్కు గొంతు వా యధులు,సమస్యలపై సభ ఏర్పాటుచేయబడింది.నవంబర్ 5వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన కార్యాలయంలో ఇఎన్‌టి సర్జన్,సీనియర్ వైద్యులు డాక్టర్ ఎస్.రామచంద్రారెడ్డి ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగిస్తారన్నారని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ సభకు హాజరై తమసందేహాలను నివృత్తి చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## సిసి డ్రైనేజ్ నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కంచికచర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త : మండల పరిషత్ నిధులు రూ.16లక్షల నిధులతో గ్రామాల్లో మురుగు పారుదల సమస్య శాశ్వత పరిష్కారానికి మౌలిక వసతుల కల్పనకు, సిసి డ్రైనేజీల నిర్మాణానికి చేపట్టిన చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే డా.మొండితోక జగన్మోహన్‌రావు ప్రొక్లయిన్‌కు పూజలు నిర్వహించి ప్రారంబించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా మిగిలిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, టిడిపి హయాంలో



ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అవినీతి దోపిడియే లక్ష్యంగా పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎమ్మెల్సీ డాక్టర్ 'మొండితోక' పరామర్శ

కంచికచర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త : కంచికచర్ల గ్రామానికి చెందిన దళిత యువకుడు కాంద్రు శ్యామ్‌ను గుంటూరుజిల్లాకు చెందిన కొంతమంది యువకులు కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేయడంతో విజయవాడ ఆంధ్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని ఎమ్మెల్సీ డా.మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం రాత్రి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ



క్రమంలో ఆయన మాట్లాడుతూ దళిత యువకుడిపై జరిగిన దాడిని పూర్తిగా ఖండిస్తున్నామని, ఘటనపై పూర్తిస్థాయిలో పోలీసు దర్యాప్తు జరుగుతుందని, నిందితులను అరెస్ట్ చేసి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని బాధిత యువకునికి హామీ యిచ్చారు. కార్యక్రమంలో స్తానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుని కిడ్నాప్ దాడికి నేతల ఖండన

కంచికచర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త : కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన కాంద్రు శ్యామ్ కుమార్‌పై గుంటూరుకు చెందిన హరీష్‌రెడ్డి అతని అనుచరులు చేసిన దాడిని ఖండిస్తూ శ్యామ్ కుమార్‌ను నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, టిడిపి శ్రేణులతో కలసి శుక్రవారం పరామర్శించారు. ఆ క్రమంలో స్పృహ తప్పిన శ్యామ్ కుమార్‌ను హుటాహుటిన కంచికచర్ల కృష్ణమోహన్ హాస్పిటల్‌కు తరలించి వైద్యసేవలను దగ్గరుండి తంగిరాల సౌమ్య పర్యవేక్షించారు. అనంతరం శ్యామ్‌కుమార్‌కు న్యాయం చేయాలంటూ చెవిటికల్లు సెంటర్‌లో అంబేద్కర విగ్రహం వద్ద



అమరావతి పరిరక్షణ సమితి జెఎసి కన్వీనర్ పోతుల బాలకోటయ్య, బిఎస్‌పి నాయకులు బర్రె ఉదయ్‌కిరణ్, టిడిపి నేతలతో కలసి దర్నాలో పాల్గొన్నారు. దళితులపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని అధికారంలో ఉన్న దళిత మంత్రులు ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గుంటూరు వరకు ప్రధాన నిందితుడు హరీష్ రెడ్డితో సహా ఆరుగురు యువకులు బాధితుడు శ్యామ్‌ని కారులో గుంటూరు వరకు తీసుకు వెళుతూ దారిమధ్యలో చిత్రహింసలకు గురిచేసి, మంచినీరు అడిగితే రౌడీమూకలు మూత్రం పోశారు. దళితులంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఇంత చిన్న చూపా ? అని ఎద్దేవ చేశారు. దారుణానికి ఒడిగట్టిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కిడ్నాప్ హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ కేసులను నమోదు చేయాలని, బాధితుడు శ్యామ్‌కు మెరుగైన వైద్యం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వ్యాపారస్తులకు లేబర్ యాక్ట్‌పై అవగాహన

మైలవరం,నవంబర్ 3, ప్రభాతవార్త : చాంబర్ ఆఫ్ కామర్స్ మైలవరం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్వీఎస్ కళ్యాణమండపంలో వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు లేబర్ యాక్ట్ గురించి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్యాంబాబు అవగాహన కల్పించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన వ్యాపారం ప్రారంభించిన నెల రోజుల్లో లైసెన్సు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి ఒక్కరూ లేబర్ యాక్ట్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర



ప్రభుత్వాలు ఇటీవల కొన్ని మార్పులు చేశాయని, వాటి గురించి వివరించారు. ఆ క్రమంలో ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మైలవరం అధ్యక్షులు చలవాది మధుసూధనరావు, సెక్రటరీ మద్దినేని శ్రీనివాసరావు, ట్రెజరర్ పెండెం భీమరాజు, జాయింట్ సెక్రటరీ జాస్తి వెంకటేశ్వరరావు, చామర్తి కృష్ణమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు శీలం కోటేశ్వర రెడ్డి, జూలూరు రమేష్, దోసపాటి గిరి, సుమన్, మిరియాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌సిఎం చర్చిలో ఉపవాస స్వస్థత ప్రార్థనలు

మైలవరం,నవంబర్ 3, ప్రభాతవార్త : జీవము ఉండగా దేవుని విశ్వసించువాడు మరణించిన జీవించును. శుక్రవారం మైలవరం పట్టణంలోని శాంతినగర్ ఆర్‌సిఎం చర్చిలో భక్తియుత ఉపవాస స్వస్థత ప్రార్థనలు వైభవంగా ముగిశాయి. గురువు రెవరేండం పాస్టర్ అనిల్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో పవిత్ర జపమాల, దివ్యబలి, పూజ దివ్య సత్యసాద ఆరాధన స్వస్థత ప్రార్థనలు జరిగాయి. కార్యక్రమంలో బైబిల్ జానీ మరియా (దివ్యవాణి టీవి ఛానల్ కోఆర్డినేటర్) పాస్టర్ బి.జాన్ పీటర్ ప్రసంగిస్తూ మనిషి జీవితం నీటిమీద బుడగం లాంటిదని క్షణంలో ఏం జరుగుతుందో తెలియదని కొద్దిపాటి జీవన ప్రయాణంలో యేసు మీదు నమ్మకం ఉంచుకొని జీవించాలన్నారు. లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్ విన్సెంట్ దళ సభ్యులు మరియా సభ్యులు మదర్ థెరిసా యూత్ పెద్దలు 16 సంఘాలు కలిపి వెయ్యి మందితో ఈ విశ్వాస ప్రార్థనల్లో పాల్గొన్నారు. భక్తులకు కోడూరు సంఘ ఉపదేశి సి.ప్రకాష్ ప్రేమ్ విందు భోజనం ఏర్పాటు చేశారు.

## 'ఒప్పో' సేవలు విస్తృతం

విజయవాడ, నవంబర్ 3, ప్రభాతవార్త : ఒప్పో ఇండియా తన సర్వీస్ సెంటర్ 3.0తో విక్రయానంతర సేవను విప్లవాత్మకంగా మార్చింది. ఇది పికప్, డ్రాప్ సేవతో 25వేల పిన్‌కోడ్‌లను కవర్ చేస్తూ భారతదేశ వ్యాప్తంగా తమ పరిదిని విస్తరించి, సాఫ్ట్‌వేర్ సమస్యలు, స్క్రీన్ మరియు రీప్లేస్‌మెంట్, స్పీకర్ డ్యామేజ్ మరియు టచ్‌స్క్రీన్ పనిచేయకపోవడం వంటి అన్ని స్మార్ట్‌ఫోన్ రిపేర్లలో 80శాతం శ్రీఘ్ర 24 గంటల టర్న్ ఎరౌండ్ టైమ్‌కు హామీ ఇచ్చేందుకు ఫైన్ ట్యూన్ చేయబడిన ప్రాసెస్ సామర్థ్యాలను కూడా బ్రాండ్ కలిగి ఉందని సంస్థ పేర్కొంది.

## 'యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన చంద్రబాబు స్వప్నం'

చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: 'యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.



శుక్రవారం మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్‌నందు డేటా అనలిటిక్స్ కోర్స్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ప్రత్తిపాటి సర్టిఫికెట్లు బహుకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డేటా అనలిటిక్స్ కోర్స్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం, వేదించడం జగన్ ప్రభుత్వా నికే చెల్లిందన్నారు.తెలుగు రాష్ట్రాలలోని నిరుద్యోగులకు శిక్షణనిచ్చి విదేశాలలో ఉద్యోగాలు కల్పించే వేదికగా టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ నిలిచిందని ప్రత్తిపాటి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వేమూరి రవి,బుచ్చిరామ్ ప్రసాద్, పాటిబండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 'లక్ష్యసాధనకు విద్యార్థులు అహర్నిశలు కృషిచేయాలి'

చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: లక్ష్యసిద్ధికోసం విద్యార్దులు అహర్నిశలు కృషిచేయాలని పల్నాడు జిల్లా ట్రైనీ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ తెలిపారు. చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన లింగినేని ఉమామహేశ్వరరావు స్మారక చిలకలూరిపేట నియోజకవర్గ హైస్కూల్‌స్థాయి



క్రీడోత్సవాల బహుమతి ప్రధాన సభలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సభకు రోటరిక్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు అధ్యక్షత వహించారు. కల్పశ్రీ మాట్లాడుతూ విద్యార్దులు చదువుపట్ల ఎకాగ్రతతోపాటు క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. సభలో రోటరిమాజీ గవర్నర్‌లు అన్నెరత్నప్రభాకర్, తాళ్ల రాజశేఖరరెడ్డి, పోటీల కన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు, క్లబ్ డైరక్టర్లు తోటకూర వేంకటనారాయణ, తొట్టెంపూడి వేంకటేశ్వరరావు, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, కందిమళ్ల అంజిబాబు, చౌదరయ్య స్కూల్ డైరక్టర్ ప్రభాకరరెడ్డి తదితరలు పాల్గొన్నారు. ఈ క్రీడోత్సవాల సందర్బంగా ఆసియ క్రీడోత్సవాలలో రజిత పతకాన్ని సాధించిన తేజస్వీనిని, సీనియర్ ఫిజికల్ డైరక్టర్ భాస్కర్‌రెడ్డిని కలెక్టర్ సత్కరించారు. అనంతరం ఖోఖో పోటీలలో విజేతలుగా నిలిచిన ఎయంజి, కోమటినేనివారిపాలెం హైస్కూల్, కబడ్డీ, త్రోబాల్ విజేతలైన ఎయంజి పురుషోత్తమపట్నం హైస్కూల్, వాలీబాల్ విజేతలైన లింగారావుపాలెం, మురికిపూడి హైస్కూల్ విద్యార్దులకు ట్రైనీ కలెక్టర్ బహుమతులు అందచేశారు. అదేవిధంగా అథ్లెటిక్స్ విభాగంలో గెలుపొందిన విజేతలందరికి ట్రైనీ కలెక్టర్ బహుమతలు అందచేశారు.

## 'రాష్ట్రంలో రైతుల బాధలను పట్టించుకోని సిఎం'

చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: రాష్ట్రంలో కరవు కనలేని రైతుల వ్యధలు, వినలేని స్దితిలో దిక్కుమాలిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అంబటి సోంబాబులు



అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కరవు తీవ్రస్దాయిలో ప్రభావం చూపిస్తుందని అన్నారు. ఎక్కడచూసినా ఎండిన పంటలు, మండుతున్న రైతుల గుండెలు కరవు తీవ్రతకు అద్దం పడుతున్నాయని వారు వివరించారు. 30లక్షల ఎకరాలలో సాగు తగ్గితే 103 మండలాలలో మాత్రమే కరవు ఉందని ప్రకటించడం దారుణమైన విషయం అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప జిల్లాలో కూడా కరవు కనిపించకపోతే ఎలా అని వారు ప్రశ్నించారు. వారిని అదుకోవడం మాట అట్లుంచి వేళాపాళ లేని కరెంటు కోతలతో మరింత ఉసురు తీసుకుంటున్నారని వారు అన్నారు. రాష్ట్రంలో ఒక్క రైతు అయినా సంతోషంగా ఉన్నారా అని వారు ప్రశ్నించారు. పల్నాడుజిల్లాలోని మండలాలన్నింటిని కరవు మండలాలుగా ప్రకటించాలని వారు డిమాండ్‌చేశారు.

## ప్రముఖ నాదస్వర విద్యాంస దంపతులకు సత్కారం

చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: నూర్‌బాషా దూదేకుల ముద్దబిడ్డలు, ప్రముఖ నాదస్వర



విధ్యాంసులు పద్మశ్రీ షేక్ మహబూబ్ సుభాని, పద్మశ్రీ మహబూబ్ కాలేషాబిలు వైఎస్ఆర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు తీసుకున్న సందర్బాన్ని పురస్కరించుకొని శుక్రవారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా వారిద్దరిని ఘనంగా సత్కరించారు.


## ట్రాఫిక్ నియంత్రణకు శాశ్వత పరిష్కార చర్యలు: : అర్బన్ సిఐ సీతారామయ్య

చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారదిశగా చర్యలు తీసుకుంటామని అర్బన్ సిఐ సిహెచ్ సీతారామయ్య తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరువ్యాపారులు, తోపుడు బండ్లవారు సహకరించాలని కోరారు. మార్కెట్ సెంటర్‌లో తోపుడు బండ్ల వ్యాపారులు



పోలీసులు సూచించిన పరిధిలోనే తమ బండ్లను పెట్టుకోవాలని వాటిని అతిక్రమించరాదని తెలిపారు. పట్టణంలో పలు ప్రాంతాలలో ఉదయం సమయాలలో లోడింగ్, అన్‌లోడింగ్ నిషేదించే ఆలోచనలు ఉన్నట్లు ఆయన తెలిపారు. దుకాణ యజమానులు తమ సరుకులను రోడ్లపై ఉంచరాదని సిఐ తెలిపారు. ఆటోడ్రైవర్లు నిర్దేశించిన ప్రదేశాలలోనే ఆటోలు నిలపాలని, పోలీసులు నిర్దేశించన పరిధిని అతిక్రమించరాదని తెలిపారు. ఎన్ఆర్‌టి సెంటర్‌నుండి పట్టణంలోనికి వెళ్లడానికి, వెలుపలకు రావటానికి ఒన్‌వే ట్రాఫిక్‌ను పునరుద్దరించనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్‌టి సెంటర్, అడ్డరోడ్ సెంటర్, ఇతర ప్రాంతాలలో ఆర్‌టిసి బస్‌లు నిర్దేశించన ప్రాంతాలలో నిలిపి ప్రయాణికులను ఎక్కించు కోవాలని తెలిపారు. ఉదయం సమయాలలో భారీ వాహనలు పట్టణంలోని ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. అన్నివర్గాల ప్రజలు సహకరిస్తే ట్రాఫిక్ సమస్య జఠిలం కాకుండా చర్యలు చేపట్టవచ్చునని సిఐ తెలిపారు.

## రూరల్ సిఐ అశోక్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ ఎస్ఐ రాజేష్



చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: చిలకలూరిపేట రూరల్ సిఐగా భాద్యతలు చేపట్టిన బి అశోక్‌కుమార్‌ను రూరల్ ఎస్ఐ రాజేష్ శుక్రవారం పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్‌కు సంబందించి వివరాలన్నింటిని అడిగి సిఐ తెలుసుకున్నారు. మండల పరిధిలో జాతీయ రహదారిపై రోడ్ ప్రమాదాలతో పాటు క్రైం నిర్మూలనకు ప్రణాళికా బద్దమైన చర్యలు తీసుకోవాలని సిఐ రాజేష్‌కు సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకిత భావంతో చట్టానికి లోబడి సత్వర సేవలు అందించాలని, గ్రామాలలో శాంతి భద్రతలతో పాటు ఇతర సమస్యల పరిరక్షణలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు.

## ముస్లింలందరూ సిఎం జగన్‌కు అండగా నిలవాలి : ఖాదర్‌భాషా

చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్‌కు ముస్లింలంతా ఎకతాటిపై అండగా నిలవాలని రాష్ట్ర వైసిపి మైనారిటి సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర వక్స్‌బోర్డ్ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా అన్నారు. శుక్రవారం చిలకలూరిపేట వచ్చిన సందర్బంగా



పార్టీ కార్యాలయంలో ఎర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మంత్రి విడదల రజినిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, ముస్లిం కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, మైనారిటి సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ అలీమియా, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, షేక్ బాజీ, కౌన్సిలర్లు, మౌజన్లు, మైనారిటి నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి మొక్కుతీర్చుకున్న తెదేపా శ్రేణులు



చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: చంద్రబాబు నాయుడుకు బెయిల్ వచ్చిన సందర్బాన్ని పురస్కరించుకొని కొండవీటి కొండమీద ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి అడ్డమార్గంనుండా కొండలమద్యగల పురాతన కాలంలో రాజులు ప్రయాణం చేసినటువంటి రాళ్లు, రప్పలమీదుగా నడుచుకుంటూ 18 వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు ఆరెకట్ల కోటేశ్వరరావు, యం సాంబశివరావు ఆధ్వర్యంలో వెళ్లి స్వామికి మొక్కులు తీర్చుకున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## వైకాపా కేసులకు భయపడే ప్రసక్తే లేదు : డాక్టర్ కడియాల



నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకులపై, మాజీ మంత్రులపై వరుసగా ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని ఆ పార్టీ రాష్ట్ర మెడికల్ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. అభివృద్ధికి చిరునామాగా నిలిచిన పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై పదుల సంఖ్యలో కేసులు బనాయిస్తున్నారన్నారు. కనీసం ప్రాథమిక ఆధారాలు లేకుండా వైకాపా నాయకులు చెప్పిందే వేదంగా సిఐడి పోలీసులు కేసులు పెట్టడం దుర్మార్గంగా ఉందన్నారు. ఇప్పటికే న్యాయస్థానాలు పార్టీ అధినేత చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయడం జరిగిందన్నారు. అసత్యంతో కూడిన కేసులపై, ఫిర్యాదులపై తెలుగుదేశంపార్టీ న్యాయస్థానంలోనే తేల్చుకుంటుందన్నారు.

## ఊటుకూరులో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ'

క్రోసూరు, నవంబర్ 3 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని అధికారంలో నుండి దించినప్పుడే రాష్ట్రం బాగు పడుతుందని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని ఊటుకూరు



గ్రామంలో శుక్రవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అరాచకాలు, అక్రమ అరెస్టులు, ఇసుక దోపిడి, మద్యం మాఫియాతో ప్రజలను జలగలాగా పీడించుకుతింటుం దన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో పెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాషా, కొండవీటి శ్రీను, వేగుంట రాణి, దుద్దుల యోహాను, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, చట్టాలపై శిక్షణ



పెదకూరపాడు, నవంబర్ 3 ప్రభాతవార్త : మండలంలోని 75 తాళ్ళూరు గ్రామ సచివాలయంలో అమరావతి గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ వారు బాలల హక్కులు, చట్టాలు మన బాధ్యత గురించి అంగన్‌వాడీ టీచర్స్‌కి శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సిడిపిఓ సరళ హాజరు కాగా సిస్టర్ విన్నారాసి అధ్యక్షత వహించారు. రిసోర్స్‌పర్సన్ కోలా సమీర్‌కుమార్, సూపర్‌వైజర్ మున్ని పాల్గొన్నారు. సరళ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లోని కిషోర్ బాలికలకు బాలల హక్కుల గురించి తెలియజేశారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు.

## 11న ఏఐటియుసి ప్రథమ మహాసభ



పెదకూరపాడు, నవంబర్ 3 ప్రభాతవార్త : ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం చేయాలని మునగోటి శ్రీనివాసరావు కోరారు. ఈ నెల 11న ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ జరుగుతుందని పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు, సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో శుక్రవారం హమాలీల ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేసి పోస్టర్లు ఆవిష్కరించారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

అమరావతి, నవంబర్ 3 ప్రభాతవార్త : భారతీయ పురాతత్వ సర్వేక్షణ అమరావతి మండలం విజయవాడ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 30 నుండి నవంబర్ 5వ తేదీ వరకు విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. భారతీయ పురాతత్వ సర్వేక్షణ కార్యాలయ సిబ్బందితో పి.వి.పి.సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల కానూరు విద్యార్థుల సహకారంతో అవినీతిని అరికట్టాలనే నినాదంతో కానూర్ మెయిన్ రోడ్డుపై పాదయాత్ర (వాకథాన్) నిర్వహించారు. ఈ



పాదయాత్రలో భారతీయ పురాతత్వ సర్వేక్షణ తరుపున గోపినాథ్ జెనా, పురాతత్వ ఆదీక్షకులు కె.ఎస్.వెంకటేశ్వరస్వామి, వరిష్ట ప్రశాసనిక అధికారి వి.పి.మహోద్, భానుప్రకాష్ వర్మ, పి.శ్రీనివాసరావు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

## తాళ్లపల్లిలో ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ



విజయపురిసౌత్, నవంబరు 3 ప్రభాతవార్త: మాచర్ల మండలంలోని తాళ్లపల్లి గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ సరోజినీదేవి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో మురుగునీటికి సంబంధించిన సోఫిట్‌ను నిర్మించేందుకు స్థల పరిశీలన చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ కోటేశ్వరరావు, సర్పంచ్ యండ్రా గాలయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్రామయ్య, పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'సామాజిక సాధికార యాత్ర'కు భారీగా జనసందోహం

విజయపురిసౌత్, నవంబరు 3 ప్రభాతవార్త: సామాజిక సాధికార బస్సుయాత్రకు మాచర్ల మండలంలోని విజయపురిసౌత్, చింతలతండా, కొప్పునూరు, నాగులవరం, బెల్లంకొండ వారిపాలెం, కొత్తపల్లి,



పశువేముల, తాళ్లపల్లి, భైరవునిపాడు మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భారీగా వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. మాచర్ల ఎంపీపీ బూడిద మంగమ్మ తనయుడు బూడిద శ్రీను ఆధ్వర్యంలో విజయపురిసౌత్ నుండి వైకాపా కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. తాళ్లపల్లి గ్రామం నుండి వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి ఆధ్వర్యంలో, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల ఛైర్మన్ బూడిద సైదులు ఆధ్వర్యంలో నాగులవరం నుండి వైకాపా కార్యకర్తలు, అభిమానులు కోలాహలంగా మాచర్లలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు వేలాదిగా హాజరయ్యారు.

## 20వ వార్డులో సమస్యలు పరిష్కరిస్తాం: చైర్మన్ షేక్ రఫాని



చిలకలూరిపేట, నవంబర్ 3, ప్రభాతవార్త: పట్టణంలోని 19,20 వార్డులలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పర్యటించారు. ఈ సందర్బంగా ఆ ప్రాంత ప్రజలు మంచినీటి, డ్రైనేజి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వెంటనే పరిష్కరిస్తానని చైర్మన్ తెలిపారు. చైర్మన్‌తో పాటు వైసిపి నాయకులు వేటపాలెం సుభాని, మున్సిపల్ ఎఈ జ్యోతి, ప్రకాష్, పాల్గొన్నారు.

## టిడిపి క్రియాశీలక సభ్యుడు వెంకట్రావు మృతి



క్రోసూరు, నవంబర్ 3 ప్రభాతవార్త : మండల కేంద్రమైన క్రోసూరుకు చెందిన టిడిపి క్రియాశీలక సభ్యుడు గుంటనాల వెంకట్రావు (58) శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గ్రామానికి చేరుకొని వెంకట్రావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో మండల నాయకులు కాంద్రు కాశయ్య, గుడిపాటి బాషా, మన్నెం శ్రీనివాసరావు, దుద్దుల యోహాను తదితరులు ఉన్నారు.

## పట్టణంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన



నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పట్టణంలో శుక్రవారం పర్యటించారు. కోటప్పకొండ రోడ్డులోని 8వ వార్డు పరిధిలో ఉన్న వెంగళరెడ్డినగర్‌లో ఆయన పార్టీ కార్యకర్తలను, నాయకులను కలిశారు. వార్డు సమస్యలను, వ్యక్తిగత సమస్యలను ఈ సందర్భంగా పలువురు స్థానికులు, పార్టీ నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు ఆయన సతీమణి డాక్టర్ సుస్మితారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని స్థానికులు ఘనంగా సత్కరించారు. అదే విధంగా రామిరెడ్డిపేటలో ఆయన పర్యటించి వృద్ధాప్యంతో కనుమూసిన నంద్యాల సుబ్బాయమ్మకు నివాళులర్పించారు. ఆమె పార్థివదేహానికి సంతాపం తెలిపారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి తన సానుభూతిని తెలియజేశారు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో బ్లడ్ గ్రూపింగ్

నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త : ఎంఏఎం ఫార్మసీ కళాశాల, కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమం జరిగింది. అదే విధంగా రక్తదానంపై అవగాహన కల్పించారు. ఎన్‌సిసి విభాగం బ్లడ్‌గ్రూప్ పరీక్షలను ఈ సందర్భంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, డాక్టర్ ఎస్.రామారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. రక్తదానం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు వాగ్దేవి విద్యార్థుల ఎంపిక



నరసరావుపేట టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు వాగ్దేవి కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో క్రీడాకారుల అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, అచ్యుతరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అండర్-19 ఖోఖో విభాగంలో తమ కళాశాల విద్యార్థులు కంచపు అరవింద్, బోయిన గోపి, రావెళ్ళ వెంకటసాయి, ఎనుముల ఓంకార్ ఎంపికైన వారిలో ఉన్నారని తెలియజేశారు. అక్టోబర్ 30వతేదీన అమరావతిలో ఖోఖో జిల్లా స్థాయి పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. తమ కళాశాలలో చదువుతో పాటు క్రీడలలోనూ విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తున్నామని ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు శ్రీనివాసరావు తెలియజేశారు.

## తహశీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పరిశీలన



సత్తెనపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో, రీ సర్వే యొక్క వివరాలు ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఒక పోలింగ్ బూత్ నందు ఒకే డోర్ నెంబర్ కలిగినటువంటి ఓటర్ల యొక్క వివరాలపై బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. తప్పులు జరగకుండా జాగ్రత్తగా ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజకుమారి, తహశీల్దార్ సురేష్, మండల సర్వేయర్, రెవిన్యూ, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## 'సామాజిక న్యాయ సాధికార యాత్ర చేసే అర్హత వైకాపాకు లేదు'


సత్తెనపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : ఒక దళిత వైద్యుడిని పొట్టన పెట్టుకొని మరొక దళితుడిని చంపిన ఎమ్మెల్సీని నెత్తిన పెట్టుకొని పాలన సాగిస్తున్న వైకాపాకు సామాజిక న్యాయ సాధికార యాత్ర చేసే అర్హత లేదని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు అన్నారు. వైకాపా చేస్తున్నది భూటకపు యాత్ర తప్ప మరొకటి కాదన్నారు. మంత్రి అంబటి రాంబాబుకు బిసి, ఎస్.సి.ల గురించి కనీసం మాట్లాడే హక్కు కూడా లేదని, నకరికల్లులో ఎస్.సి.మహిళను ట్రాక్టర్‌తో తొక్కించినప్పుడు పలుదేవర్లపాడులో దళిత యువకుడి ఉపాధి తీసేసినప్పుడు మంత్రి అంబటి రాంబాబు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

## రెండవ రోజు రిలే దీక్ష చేపట్టిన అప్పారావు




సత్తెనపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : జనసేన - తెలుగుదేశం సంకల్పయాత్రను అడ్డుకున్న పోలీసుల వైఖరికి నిరసనగా పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ మాకు డబ్బులతో పని లేదని పవన్‌కళ్యాణ్ సభ పెడితే స్వచ్ఛందంగా 60 - 70 వేల మంది స్వచ్ఛందంగా వచ్చారన్నారు. తాను మొదటి నుండి మెగా ఫ్యామిలీకి అభిమానిని అని, ఆ కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. నేను ఎవరి మాటలు పట్టించుకోనని, ద్రోణాచార్యుడు లాంటి గురువు పవన్‌కళ్యాణ్‌కు తాను ఏకలవ్యశిష్యుల పని చేస్తానన్నారు. మంత్రి అంబటి రాంబాబు పవన్‌కళ్యాణ్‌ను ఇష్టారీతిన విమర్శిస్తున్నారని ఇదే విధంగా వ్యవహరిస్తే దండయాత్రగా వస్తానని బొర్రా వెంకట అప్పారావు హెచ్చరించారు. తనను ఎవరూ ఏమి చేయలేరని, జన సైనికులు, వీర మహిళలు, మెగా అభిమానులు తనకు అండగా ఉన్నారని అన్నారు. ఈ రిలే దీక్షా కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శి బయ్యవరపు నరసింహారావు, సత్తెనపల్లి అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి, 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, వరి పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టాలి



సత్తెనపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త : పత్తి, వరి పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టాలని ఈఏవో ఐ.మురళీ అన్నారు. మండలంలోని బృగుబండ, కందులవారిపాలెం గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించి పత్తి, వరి పంటలను పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా పత్తి పంటలో పూత, పిందె రాలడం జరుగుతుందని, గులాబి రంగు పురుగు కూడా ఉన్నట్లుగా గుర్తించారు. నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు వివరించారు. శనగలు విత్తుకునే రైతులు విత్తనాలను ముందుగా విత్తనశుద్ధి చేసుకొని నాటాలని త ద్వారా భూమి ద్వారా వ్యాపించే వివిధ రకాల తెగుళ్ళను అరికట్టవచ్చని రైతులకు తెలియజేశారు. ప్రభుత్వం పత్తి పంటకు అందించే కనీస మద్దతు ధర క్వింటాకు రూ.7020లు ఉందని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోకుండా మార్కెట్‌యార్డు పత్తి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని మురళీ సూచించారు. పొలాలను పరిశీలించిన వారిలో జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.శ్రీధర్‌రెడ్డి, విఏఏలు జ్యోతి, ఎస్.ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

## బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



రాజుపాలెం, నవంబర్ 3 ప్రభాతవార్త : నెల రోజుల క్రితం అదృశ్యమైన బాలుడిని రాజుపాలెం పోలీసులు కుటుంబం సభ్యుల చెంతకు చేర్చారు. ఎస్.ఐ. ఎం.నారాయణ తన సిబ్బందితో ఇందుకు కృషి చేశారు. రాజుపాలెం మండలంలోని కొండమోడు గ్రామానికి చెందిన అనాథ ఆశ్రమంలో వెంకట యలమంద నెల రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. అదే విధంగా గత నెల 30వతేదీన బత్తుల మహేష్, ఎం.ప్రేమ్‌కుమార్‌లు బిసి హాస్టల్ నుండి కనిపించకుండా పోయారు. ఈ అంశంలో పోలీసులు తక్షణమే స్పందించి బాలురను కారంపూడి మండలంలో గుర్తించారు. వెంటనే వారిని తల్లిదండ్రుల చెంతకు ఎస్.ఐ. ఎం.నారాయణ సహకారంతో సిబ్బంది అప్పగించారు. అదే విధంగా సెప్టెంబర్ 24వతేదీన అనుపాలెం గ్రామానికి చెందిన ఏకుల వెంకటేష్ ఇంటి నుండి వెళ్ళిపోయారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి శుక్రవారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో బాలుడు వెంకటేష్‌ను గుర్తించారు. అతనిని తీసుకువచ్చిన తల్లి చెంతకు చేర్చారు.

## 'రైతుల వ్యధ వినలేని దిక్కుమాలిన ప్రభుత్వం'

చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త: రాష్ట్రంలో కరవు కనలేని, రైతుల వ్యధలేని దిక్కుమాలిన జగన్ ప్రభుత్వం ఉందని తీవ్రస్థాయిలో ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. అధికారం చేతులలో ఉండే ఈ



ఆరునెలలు అయినా వ్యవసాయరంగంలో నెలకొన్న సంక్షోభం, కరవు కాటకాలతో రైతులు పడుతున్న ఇబ్బందులపై జగన్ దృష్టిపెట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. రైతు ఆత్మహత్యలలో ఇప్పటికే రాష్ట్రం 3వ స్థానంలో ఉందని, రాష్ట్రం ప్రతి కుటుంబంపై రూ 3.45 లక్షల సగటు అప్పు ఉందని పేర్కొన్నారు. ఈరోజున రాష్ట్రంలో ఒక్క రైతైనా సంతోషంగా ఉన్నారా అని ప్రశ్నించారు. విమానాలు, హెలీకాప్టర్లలో విహారాలు కాదు ఎండిన పంటచేలలోకి వెళ్లి చూస్తే రైతుల కష్టాలు ఎమిటో కనిపిస్తామని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి సూచించారు. శుక్రవారం రాత్రి 27వ వార్డులో నిర్వహించిన బాబుతో నేను, బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన మినిమేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలలో సత్తాచాటిన జెడ్పీ పాఠశాల విద్యార్థులు

యడ్లపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త : చిలకలూరిపేట రోటరీక్లబ్ వారు నిర్వహించిన లింగమనేని ఉమామహేశ్వరరావు మెమోరియల్ నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలలో భాగంగా జరిగినటువంటి



వాలీబాల్ పోటీలలో లింగారావుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ ప్రథమ స్థానం గెలుచుకోవటం జరిగిందని పాఠశాల హెచ్ఎమ్ కెవి రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం అభినందన సభను ఏర్పాటుచేసి ప్రతిభకనపర్చిన విద్యార్థులను అలాగే పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని మేరీశౌరీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అలోకం పెద్దబ్బయ్య, నంబూరు శివరామకృష్ణయ్య, విద్యాకమిటీ ఛైర్మన్ లోకం సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు టి శైలజ, డి రామాంజనేయులు, పి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నతి పథకంపై అవగాహన కార్యక్రమం



యడ్లపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉన్నతి పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి సుధాకర్‌బాబు, డిఎల్‌సి పద్మావతి, ఎంపీడీవో వై హనుమారెడ్డి, శీడ్ యాప్ మేనేజర్ శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 2018-22వ సంవత్సరం వరకు వంద రోజుల పనిదినాలు పూర్తిచేసుకున్న కుటుంబాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. వంద రోజులు పూర్తిచేసిన కుటుంబాల వ్యక్తులకు మరియు పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇస్తుందన్నారు. కావున దీనిని సద్వినియోగ పర్చుకోవల్సిందిగా వారు కోరారు.

## ఔషధ మొక్కల పంపిణీ

యడ్లపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద శుక్రవారం పీపుల్స్ వెల్ఫేర్ సొసైటి వారి అధ్వర్యంలో ఉచితంగా ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



సంస్థ నిర్వాహకులు వివరిస్తూ అటవీశాఖ వారి ఆదేశాలను సారంగా ఇంటింటికి ఔషధ మొక్కలు ఉండాలన్న ఉద్దేశంతో సచివాలయ సిబ్బందికి, పంచాయితీ సిబ్బందికి అవగాహన కలుగజేయాలని అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై హనుమారెడ్డి, పిస్ శశికళ, వైసిపి నాయకుడు పిడతల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన అధికారులు

దుర్గి, నవంబర్ 3, ప్రభాతవార్త : దుర్గి కస్తూరిభా గాంధీ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను శుక్రవారం అధికారులు సందర్శించారు. మండల స్పెషల్ సంజీవరావు,తహశీల్దారు రమేష్‌కుమార్,



ఎంపిడిఒ సమతావాణిలతో కలసి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థినులకు అందుతున్న వసతి, భోజన సదుపాయం అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రప్రథమంగా నిర్వహిస్తున్న బంగారుతల్లి పథకాన్ని పరిశీలించి విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా పల్నాడు జిల్లాలోని ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, విద్యార్థులలో రక్తహీనతను గుర్తించి తగిన మందులను, పోషాకాహారాలను అందిస్తుందన్నారు. విద్యార్థుల వద్దవున్న బంగారుతల్లి ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి రక్తహీనత ఉన్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు దానికి నివారణకు తెలియపరచాల్సిన అధికారుల వివరాలు, టోల్‌ఫ్రీ నెంబరును తెలియచేశారు. ఆరోగ్యంగా ఉండి ఉత్తమ విద్యను పొంది మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. వారి వెంట యంఈఓ బెంజిమెన్, విఆర్వో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవన కార్మికుడు మృతి

పెదకాకాని,నవంబర్3,ప్రభాతవార్త: మండల పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న అపార్టెమెంట్లో పనిచేస్తున్న భవనకార్మికుడు కాలుజారి క్రింద పడిమృతిచెందాడు.వివరాలులో వెళితే చీపురుపల్లి మండలం కర్లం గ్రామానికి చెందిన బుల్లె శ్రీనివాసరావు వయస్సు 38సం॥ం ఇతను గుంటూరులోని నల్లచెరువులో నివాసం ఉంటున్నాడు.ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.ఈ కుటుంబానికి న్యాయం చేయాలని సి.ఐ.యూ.టి.నాయకులు నిర్మిస్తున్న అపార్ట్మెంట్ ముందు ధర్నా నిర్వహించారు.అ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు సిఐటియు పోరాటం చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ, ఎస్.కె. కాసింవలి ,సిహెచ్.శ్రీనివాస్, కే.శ్రీనివాసరావు,మృతిచేదినవారి కుటుంబసభ్యులు ధర్నాలో పాల్గొన్నారు.

## దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలి: నాలాది

కొల్లిపర,నవంబరు 3 ప్రభాతవార్త: దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని వైసీపీ



జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు నాలాది ప్రభాకర్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మునికోటిపురం సోషల్‌వెల్ఫేర్ సొసైటీ అందజేసిన నోట్ పుస్తకాలను విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు, నాయకులు,గ్రామపెద్దలు రలసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో్నే మెరుగైన విద్య అందిస్తున్నట్లు చెప్పారు.దాతల ప్రోత్సాహం వలన విద్యాభివృద్ధికి దోహదపడు తుందన్నారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కిరణ్,సేవారత్న సుద్దపల్లి నాగరాజు,ఉపాధ్యాయులు సాంబశివరాజు,రమేష్, గ్రామపెద్దలు ఆరిగ కోటిరెడ్డి,వంగా సాంబిరెడ్డి,తోడేటి బాలు,పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తెనాలి డివిజన్ హర్షం

తెనాలి, నవంబర్ 3, ప్రభాతవార్త : జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు శుక్రవారం సిఎం జగన్మోహనరెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలపడం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తెనాలి డివిజన్ హర్షం ప్రకటించింది. స్థానిక ఫెడరేషన్ కార్యాలయంలో శుక్రవారం టాక్స్ సిఎం అనే కార్యక్రమాన్ని నిర్వహించగా రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ళ స్థలాల మంజూరు విషయంపై ప్రభుత్వం ఆమోదం తెలపడం సంతోషకరమని అన్నారు. సిఎం జగన్మోహనరెడ్డికి ఈ సందర్భంగా



కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ అనేక పోరాటాలు చేసిందని ఇళ్ళ స్థలాలు సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్ళిందని అన్నారు. ఆ పోరాటాల ఫలితంగానే జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు సమస్యలపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్‌సాగర్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టులను గుర్తించి వారికి కూడా ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరారు. డివిజన్ కార్యదర్శి దొండపాటి కోటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి పి.పున్నయ్య, వేమూరు నియోజవర్గం అధ్యక్షులు మేకల సుబ్బారావు, ఎస్ఎస్ జహీర్, బచ్చు సురేష్ జర్నలిస్టులకు స్థలాలు మంజూరు చేసిన సిఎం జగన్మోహనరెడ్డికి స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.నాగరాజు, కరేటి సాంబశివరావు, వి.వి.ఆర్.నాయుడు, సి.హెచ్.చంద్రశేఖర్, ఎ.సంజయ్‌కుమార్, పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించాలి: కమిషనర్

తెనాలి, నవంబర్ 3, ప్రభాత వార్త : నేషనల్ గ్రీన్ ట్రిబుల్ గైడ్‌లైన్స్ ప్రకారం తెనాలి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల అమ్మకాన్ని పూర్తిగా నిలిపివేయాలని ప్రజలు కూడా నిషేదిత ప్లాస్టిక్



వాడకాన్ని నియంత్రించుకునే గుడ్డ సంచులు వాడుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో వ్యాపారస్తుల వద్ద సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలను వాడకాన్ని నియంత్రించే దిశగా చర్యలు చేపట్టారు. ప్రధానంగా కూరగాయల మార్కెట్‌కు వచ్చేటప్పుడు గుడ్డ సంచులను, మటన్, చికెన్ వంటివి కొనుగోలు చేసేటప్పుడు స్టీలు బాక్సులను తెచ్చుకోవడం ప్రజలు అలవాటు చేసుకోవాలని వ్యాపారస్తులు కూడా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. పట్టణంలో విచ్చల విడిగా ఉన్న నిషేదిత ప్లాస్టిక్ వస్తువులపై తనిఖీలు చేపట్టి ఆయా వ్యాపార సంస్థల వారికి అపరాధ రుసుములు వేయడంతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, గుమ్మడి ప్రసాద్, శానిటేషన్ సెక్రటరీలు జి.నాగేశ్వరరావు, కె.సురేష్, పి.శాంతకుమారి, కె.శ్రీనాథ్, వై.నాగమల్లేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాస్, నగర దీపికలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య ప్రయోజనానికే జగనన్న ఆరోగ్య సురక్ష'

తెనాలి, నవంబర్ 3, ప్రభాత వార్త : ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఓ కార్యచరణగా ముందుకు తీసుకువెళుతుందని ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా మెరుగైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసిందని మున్సిపల్ కమీషనర్



ఎం.జస్వంతరావు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ ఆర్‌సిఎం ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ వి.మహిత, డాక్టర్ వేముల ప్రియాంక, డాక్టర్ వరుణ్‌కుమార్, డాక్టర్ మౌనికలు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ క్రమంలో జనరల్ ఓపి 182మంది, ఆర్థమాలజీ ఓపి 49మంది, సైకియార్టిక్ ఓపి 36మంది, జనరల్ మెడిసన్ ఓపి 34మంది, ఇఎన్‌టి ఓపి 15మంది, ఆర్థోమెట్రీషియన్ ఓపి 140మంది వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమాన్ని 29వ వార్డు కౌన్సిలర్ రమావత్తు కవితబాయి పర్యవేక్షించారు. అనంతరం క్షయవ్యాధి గ్రస్తులకు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలను వైద్యాధికారి డాక్టర్ మహిత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ టి.రాజ్‌కుమార్, బిపిఎంఓ జంగం శ్యామ్, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, సూపర్‌వైజర్ బండారు మల్లేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, బాషిద్, టిబి సూపర్‌వైజర్ పల్లికొండ రవికుమార్, వెంకటేశ్వరమ్మ, దాసరి సత్యం, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 30వ వార్డులో 'భవిష్యత్‌కు గ్యారెంటీ' చైతన్య యాత్ర

తెనాలి, నవంబర్ 3, ప్రభాత వార్త : రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడటం ద్వారా రానున్న రోజుల్లో చంద్రబాబునాయుడు నాయకత్వంలో అన్ని సామాజిక వర్గాలకు



భవిష్యత్‌కు గ్యారెంటీ లభిస్తుందని తెలుగుదేశం నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. 30వ వార్డులో భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య యాత్ర అక్రమంగా బాబు అరెస్టు అనే అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళారు. అదే విధంగా మహానాడులో తొలివిడతగా ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో సూపర్ 6 అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, రావితేజ, బోయపాటి అరుణ, దుర్గ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నమాచార్య కీర్తనల ఉచిత శిక్షణా తరగతులు

తెనాలి, నవంబర్ 3, ప్రభాత వార్త : ఆధ్యాత్మిక చింతనలో అన్నమాచార్య సంకీర్తలను ఎంతో ప్రాధాన్యత ఉందని కొండపి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి



కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి వారి మండపం నందు ఆసక్తిగల వారికి ఉచిత అన్నమాచార్య సంకీర్తన శిక్షణా తరగతులను శుక్రవారం ప్రారంభించారు. శిక్షణా తరగతుల ప్రాధాన్యతను కొండపి శ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమంలో నంబూరు వినతి, మరలా లలిత, మాజేటి వాసవి, లక్కరాజు కనకదుర్గ, అందే రాజేశ్వరి, రమాదేవి, తదితర 35మంది సభ్యులు అన్నమాచార్య సంకీర్తన శిక్షణలో పాల్గొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యక్రమ కన్వీనర్ శ్రీనివాసరావు తెలిపారు.

## తాళ్లపల్లిలో పర్యటించిన ఎంపీడీవో సరోజిని

మాచర్ల, నవంబర్ 3 ప్రభాతవార్తః మండలంలోని తాళ్లపల్లిలో శుక్రవారం ఎంపీడీవో సరోజిని పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరు ముద్దలో భాగంగా విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు. అలాగే మురుగునీరుకు సంబంధించి సోఫిట్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, సర్పంచ్ యంగ్ర గాలయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేతల ఆర్థికసాయం

మాచర్ల, నవంబర్ 3 ప్రభాతవార్తః ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గృహంలో చికిత్స పొందుతున్న మండలంలోని జమ్మలమడకకు చెందిన జనసేన మండల ఉపాధ్యక్షుడు కూరాకుల నాగేశ్వరరావును శుక్రవారం జనసేన నేతలు పరామర్శించారు. గ్రామానికి చేరుకొని నాగేశ్వరరావును పరామర్శించి



వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేల ఆర్థికసాయం అందించారు. నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి, మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు, కొప్పుల వెంకటరమణ, రుద్రాల రవి, కొత్త రామలక్ష్మయ్య, గోపి, శ్రీనివాసరావు, సాయి, అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోకపోవడం బాధాకరం: సీపీఐ



మాచర్ల, నవంబర్ 3 ప్రభాతవార్తః వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం బాధాకరమని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో అంతంత మాత్రంగానే వర్షాలు పడ్డాయన్నారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో సాగర్ ఆయకట్టు పరిధిలో లక్షలాది ఎకరాల్లో ఇప్పటి వరకు ఖరీఫ్ సాగు చేపట్టలేదన్నారు. పల్నాడు ప్రాంతంలోని వినుకొండ, మాచర్ల, గురజాల నియోజకవర్గాలు కరువుతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. నీటి పారుదల శాఖా మంత్రి హామీ మేరకు కనీసంగా ఆరుతడి పంటలకైనా నీటిని అందించాలన్నారు. ఇప్పటికైనా పల్నాడును జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

## పల్నాడుజిల్లా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి : బీజేపీ

గురజాల, నవంబర్ 3 ప్రభాతవార్తః ప్రభుత్వ వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పల్నాడు జిల్లాలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటిం చాలని బీజేపీ మం డల అధ్యక్షుడు ఎక్కలూరి రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ప్రభు త్వం విడుదల చేసి కరువు మండలాల జాబితాలో పల్నా డు జిల్లాలో ఒక్క మండలానికి కూడా చోటు కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు.



పల్నాడు ప్రాంతంలో రెండున్నర లక్షల ఎకరాలు భూమి సాగు లేక ఖాళీగా ఉందన్నారు. వర్షాలు లేక, కాలువకు నీరు వదలకపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 40 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఆయన వెంట దేవండ్ల సత్యనారాయణ, పెనుగొండ అమృతలింగేశ్వరరావు, కాళ్ల రమేష్, గంగిశెట్టి శ్రీనివాసరావు, బొప్పూరి లక్ష్మీనారాయణ, జోజి, నాగూర్ ఉన్నారు.

## రాష్ట్రంలో కరవు కన్పించటం లేదా సిఎంసారూ:?: రాధాకృష్ణ

నాదెండ్ల,నవంబర్3,ప్రభాతవార్త: రాష్ట్రంలో కరవు విలయతాండవం చేస్తుంటే చోద్యం చూస్తున్నారా ముఖ్యమంత్రి సారు అని రాష్ట్ర పిసిసి కార్యదర్శి రాధాకృష్ణ ప్రశ్నించారు. 400మండలాలలో పంట తీవ్రనష్టం వాటిల్లిందని, కేవలం ప్రభుత్వం 103 మండలాలలోనే కరవు ఉందని ప్రకటించి చేతులు దులుపుకోవడం పట్ల



ఆయన మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని ఎండుగుంపాలెం, కోమటినేనివారిపాలెం పంటపొలాలను పరిశీలించి రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దార్ల రాజు, పార్టీ నాయకులు ఎ స్వప్నకుమార్, చిలకా నాగరాజు, కే శ్రీహరి, కె హరీష్, బి మురళీ, మరియదాసు, వీరాస్వామి, దానియేల్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఫుడ్ కమిటీ ఛైర్మన్ తనిఖీలు

ఈపూరు,నవంబర్3,ప్రభాతవార్త: మండలంలోని కొండ్రముట్ల గ్రామంలోని రేషన్ షాపు, ఈపూరు కస్తూర్బా పాఠశాల, బొమ్మరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని రాష్ట్ర ఫుడ్ కమిటీ ఛైర్మన్ చిట్టా విజయప్రతాప్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టాలని ఎటువంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన....

నూజెండ్ల,నవంబర్3,ప్రభాతవార్త: మండలంలోని ములకలూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రంగారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపయోగంగా మరుగుదొడ్లు....!

వినుకొండ,నవంబర్3,ప్రభాతవార్త: స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురు నిర్మించిన మున్సిపల్ మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. నిర్మాణం పూర్తి చేసుకున్నా ప్రజలకు అందు బాటులోకి తీసుకురాకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి. ప్రజా ధనాన్ని ఇలా వృధా చేయడం పట్ల మున్సిపల్ అధికారుల పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### రాష్ట్ర ఫుడ్ కమిటీ ఛైర్మన్ చిట్టా విజయప్రతాప్‌రెడ్డి

కారంపూడి, నవంబరు 3 ప్రభాతవార్త: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించడం జరిగిందని రాష్ట్ర ఫుడ్ కమిటీ ఛైర్మన్ చిట్టా విజయప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కారంపూడిలోని మోడల్ స్కూలును ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం



అందిస్తున్న గోరుముద్ద కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. విద్యార్థులకు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని, పాఠశాల మెనూను తప్పనిసరిగా అమలు పరచాలని అన్నారు. రాగిజావను తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలని తెలిపారు. పాఠశాలలోని వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిరియాల గ్రామానికి వెళ్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. గత ఏడు నెలల క్రితం అంగన్‌వాడీ కేంద్రంపై ఫిర్యాదు రావడంతో పరిశీలించేందుకు వెళ్లారు. ఫిర్యాదు దారులతో సానుకూలంగా మాట్లాడి వివాదాస్పదం లేకుండా చేశారు.

**ఫుడ్ కమిటీ ఛైర్మన్ పర్యటనతో అధికారుల్లో అలజడి**

ఫుడ్ కమిటీ ఛైర్మన్ జయప్రకాష్‌రెడ్డి పర్యటన ఖరారు కావడంతో అధికారుల్లో అలజడి మొదలైంది. వచ్చిన వెంటనే ఏమి అడుగుతారో, ఎక్కడికి వెళతారో అర్థం కాక అధికారులు సతమతమయ్యారు. ముఖ్యంగా రేషన్ షాపులు, హాస్టళ్లు, పాఠశాలలపై నిఘా వేస్తారని ఊహించిన అధికారులకు టెన్షన్ మొదలైంది. విద్యార్థుల సౌకర్యాల కోసం ఏ విధంగానైనా ఆయన కృషి చేస్తారని తప్పు జరిగితే ఉపేక్షించరని పసిగట్టిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. మొక్కుబడిగా అంగన్‌వాడీ కేంద్రాన్ని, పాఠశాలను తనిఖీ చేసి వెళ్లడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాసయాదవ్, ఎంఈఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార యాత్రకు భారీగా తరలివెళ్లిన వైసీపీ నేతలు

కారంపూడి, నవంబరు 3 ప్రభాతవార్త: రాజ్యాధికారాన్ని సమానంగా అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మాచర్ల పట్టణంలో జరిగిన యాత్రకు మండలంలోని పార్టీ శ్రేణులు



భారీగా తరలివెళ్లారు. ద్విచక్రవాహనాలతో ర్యాలీగా గ్రామగ్రామం నుండి పార్టీ కార్యకర్తలు, నేతలు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, కొమ్ము చంద్రశేఖర్, షేక్ ఆరీఫ్, వేముల లింగయ్య, గాడిపర్తి పూర్ణయ్య, పంగులూరి రామకృష్ణయ్య, రామిదేని ఆంజనేయులు, పంగులూరి చినవెంకట నర్సయ్య, దారెడ్డి ప్రభాకరరెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, మందాల అంజిరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, చోటా కరీం, షేక్ చిన్ని, తదితరులు భారీగా కార్యకర్తలతో తరలివెళ్లారు.

## జాతీయ జూనియర్ అథ్లెటిక్స్‌కు జిల్లా క్రీడాకారులు

గుంటూరు స్పోర్ట్స్,నవంబర్ 3,ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లాకు చెందిన 8మంది క్రీడాకారులు ఏపి స్టేట్ అథ్లెటిక్స్ జట్టుకు ఎంపికై ఈనెల 7వ తేది నుంచి 10వ తేది వరకు తమిళనాడులోని కొయంబత్తూరులో జరిగే 38వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో



పాల్గొంటున్నందుకు గాను స్థానిక చంద్రమౌళినగర్‌లోని నాథ్‌వెల్‌నెస్ వరల్డ్‌లో శుక్రవారం జరిగిన అభినందన సభలో ఏపి స్టేట్ టిఎంసీ ప్యాక్టరీస్ ప్రధాన కార్యదర్శి,రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీనివాసరావు (కేఎస్‌ఆర్),అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్,నాథ్‌వెల్‌నెస్ వరల్డ్ అధినేత నూతలపాటి గోపినాథ్‌లు క్రీడాకారులను ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా కేఎస్‌ఆర్ మాట్లాడుతూ జాతీయ పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు.అథ్లెటిక్స్‌కి కావాల్సిన సహాయ సహకారాలు తమ రోటరీ క్లబ్ ద్వారా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మేటి అథ్లెటిక్స్ కి కొరత లేదని,వారికి స్పాన్సర్ల అవశ్యకత ఎంతో ఉందని,పారిశ్రామిక వేత్తలు ముందుకొచ్చి జిల్లా అథ్లెటిక్స్‌కి చేయూతనిస్తే రాబోయే రోజుల్లో మరింత మందిని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుంటూరు నుంచి చూడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్‌లు కె.రవి,బి.రామకృష్ణ,సీనియర్ టెన్నిస్ క్రీడాకారులు పాల్ మనోహర్,కె.అరుణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఇళ్ల స్థలాల మంజూరుపట్ల హర్షం

గురజాల, నవంబర్ 3 ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వ క్యాబినేట్‌లో శుక్రవారం పాత్రికేయులకు మూడు సెంట్ల స్థలం కేటాయింపుపై గురజాల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు షేక్ సైదా, ప్రధాన కార్యదర్శి జంపుల శ్రీనివాసరావు, నేతలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న వారిక ఇదొక అరుదైన ఘట్టమని కొనియాడారు. జర్నలిస్ట్ ఎప్పుడూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటారన్నారు. జర్నలిస్టులకు సరైన గౌరవం దక్కకపోవడం ఆందోళనగా ఉందన్నారు. జర్నలిస్ట్‌లకు అపూర్వ గౌరవమందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, క్యాబినేట్ మంత్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రామ్‌చరణ్‌కు అరుదైన గౌరవం

ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్స్ సంస్థ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌ను యాక్టర్స్ బ్రాంచిలోకి స్వాగతించింది.. ఈసారి ఆస్కార్ వేడుకల్లో ఆర్ఆర్ఆర్ చేసిన సందడి, రామ్‌చరణ్ మీద వచ్చిన ప్రకటనలు తెలిసిందే.. ప్రపంచ వ్యాప్తంగా రామ్‌చరణ్ పేరు మార్మోగిపోయింది.. ఆర్ఆర్ఆర్‌లోని నాటు నాటు సాంగ్‌కు బెస్ట్ ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఆస్కార్ అవార్డు వచ్చిన





సంగతి తెలిసిందే.. 94వ ఆస్కార్ వేడుకల్లో ఆర్ఆర్ తన మార్క్ చేసింది.. అంతేకాదు తన అద్భుతమైన నటనతో రామచరణ్ సైతం ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించుకున్నారు.. ఇపుడు ఆయన్ని యాక్టర్స్ బ్రాంచ్‌లోకి తీసుకుని తగిన స్థానాన్ని ఇచ్చారు.ఈ మేరకు అకాడమీ సోషల్‌మీడియాలోపోస్ట్‌చేసింది.. ఎంతోఅంకితభావంతో ఈ నటులు ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారని, ఎన్నో సినిమాల్లో వారి నటనతో పాత్రలకు ప్రాణం పోశారని పేరొనకంటూ రామ్‌చరణ్‌తోపాటు మరికొంత మంది హాలీవుడ్ నటుల పేర్లను ప్రకటించింది.

# ఫ్యాన్స్‌కోసం దీపావళి సర్‌ప్రైజ్

ఈ దీపావళికి, ఈ పండుగ సీజన్‌లో గొప్ప యాక్షన్, అడ్వెంచర్ పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించటానికి సిద్ధంగా ఉన్న మార్వెల్ స్టూడియో ది మార్వెల్స్ నవంబర్ 10న విడుదల కానుంది.. దీనిపై భారీ అంచనాలుఏర్పడ్డాయి.. సూపర్‌స్టార్ సమంత హైదరాబాద్‌లో జరిగిన ఒక గ్రాండ్ ఈవెంట్ లో భారతీయ అభిమానుల కోసం ప్రత్యేక వీడియోను విడుదల చేసి అభిమానుల్లో జోష్‌ను పెంచేశారు.. అలాగే దానికి సంబంధించిన దేశవ్యాప్తంగా నవంబర్ 4న అన్ని ఫార్మాట్లలో ముందస్తు బుకింగ్స్ ప్రారంభమవుతాయని ప్రకటిం చారు. 2019 బ్లాక్ బస్టర్ హిట్ కెప్టెన్ మార్వెల్ కోసం మార్వెల్ స్టూడియోస్‌లోఅమె చిరస్మరణీయమైన అనుబంధం తర్వాత ఎల్లపుడూ నిజమైన బ్లూ సూపర్‌హీరోఅభిమాని అయిన సమంత సినిమా కోసం తన ఉత్సాహాన్ని తన అసమానమైన శైలిలో ప్రేక్షకులతోపంచుకుని, వారిని స్వాగతించటానికి తిరిగి వచ్చింది.. సమంత హైదరాబాద్‌లో ది మార్వెల్స్ కోసం ప్రత్యేక



వీడియోను ఆవిష్కరించినపుడు ఆమె తన సూపర్ హీరోగురించి తన ఎక్స్ యిట్‌మెంట్ తెలియ జేసింది.. కెప్టెన్ మార్వెల్ ఎపుడూ నాకు అత్యతం ఇష్టమైన సూపర్ హీరోలు అని పేర్కొంది. అవెంజర్, ఈ ఎపిక్ దీపావళి ఎంటర్‌టైనర్ కోసం మరోసారి మార్వెల్ ఇండియాతో జతకట్టటాన్ని నేను థ్రిల్‌గా ఫీలవుతున్నానని తెలిపింది.. ఒకరు కాదు ముగ్గురు శక్తివంతమైన సూపర్ హీరోలు ఈ సారి చెడుపై సాగించే అంతిమ యుద్ధంలో పోరాడుతున్నారని పేర్కొంది..ఈ దీపావళికి పెద్ద స్క్రీన్‌పై చూడటానికి ఎదురుచూస్తున్నానని పేర్కొంది.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: ప్రదీప్ మద్దాలి

సత్యదేవ్ హీరోగా 47 డేస్ అనే థ్రిల్లర్ ద్వారా దర్శకుడిగా పరిచయం అయిన ప్రదీప్ తన రెండో ప్రాజెక్టుగా సర్వం శక్తి మయం అనే సిరీస్‌కు దర్శకత్వం వహించారు. దీనికి కథను అందించిన రవి క్రియేటర్‌గా వ్యవహరించారు. ప్రదీప్‌దర్శకత్వం వహించారు. ఆహాలో విడుదలైన 10 ఎపిసోడ్స్ సిరీస్ శక్తి పీటాలు , హిందూ మతంలోని విశిష్టతను తెలియజేసే విధంగా ఆసక్తికరంగా రూపుదిద్దుకుంది.. ఈసందర్భంగా విడుదలైన సర్వం శక్తిమయం విశేష ఆదరణతో ఓటిటిలో దూసుకు పోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు ప్రదీప్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. మాది రాజమహేంద్ర వరం, నేను ఇంజనీరింగ్ అక్కడచేశాను.. ఆ తర్వాత ఐదేళ్లు ఐటిలోపనిచేశాను... తర్వాత రామ్‌గోపాల్‌వర్మ గారితో, పూరి జగన్నాథ్‌గారితో పరిచయంఏర్పడింది.. నేను పూరి గారి వద్ద పనిచేశాను.. తర్వాత 47 డేస్ తో దర్శకుడిగా మారాను.. ఇలాంటి కథ చేయటం పెద్ద బాధ్యత.. రవిగారు పరిచయంతో ఆయన ఏమన్నా ప్రాజక్టును డిస్కస్ చేయటానికి పిలిచేవారు. సర్వం శక్తి మయంకు రవిగారు క్రియేటర్.. ఆయన ఈఐడియా



చెప్పినపుడు నాకు బాగా నచ్చింది.. చాలా మంచి అవకాశం అని వెంటనే చేస్తానని అన్నాను. రవి, హేమంత్ మధుకర్ వంటివారు చాలా రోజుల నుంచి దీనిపై వర్క్ చేస్తున్నారు. కొన్ని కారణాల వల్ల వాళ్లు చేయలేకపోయారు. తర్వాత నేను ఎంటర్ అయ్యాను. ప్రాజెక్టు స్కిల్ చాలా పెద్దది.. వర్కింగ్ డేస్ తక్కువ. 58 రోజుల్లో చేశాం కానీ లొకేషన్స్ కోసం చేసిన ట్రావెల్ , రెక్కీ ఇవన్నీ బాగా సమయం తీసుకున్నాయి... వీళ్లందరూ ఉన్నారు కాబట్టి అవన్నీ చేయగలిగాం., మాకు అద్భుతమైన నటీనటులు దొరికారు. ప్రియమణిగారు, సంజయ్ సూరిగారు, సమీర్ సోనిగారు,ఆశ్లేష ఠాకూర్,..వంటి యాక్టర్లు ఉండటంతో నా పని చాలా సులువైంది. అమ్మవారి శక్తి పీఠాల కథను ఇందులోచెప్పాం.. దక్షయజ్ఞం జరుగుతున్నపుడు సతీదేవి తండ్రి, తన భర్త శివుడిని పిలవకుండా అవమానించినందుకు అవమాన భారంతో అదే హోమగుండంలో ఆవిడ ఆత్మాహుత చేసుకున్నపుడు కోపంతో ఉన్న శివుడిని శాంతపరచటానికి శ్రీ మహావిష్ణువుని ప్రాధేయపడితే.. అమ్మవారి శరీరాన్ని ఖండించినపుడు ఆ శరీర భాగాలు పడ్డ ప్రాంతాలను మనం శక్తి పీఠాలుగా కొలుస్తాం.. రచయిత తోట ప్రసాద్‌గారు నాతో అష్టాదశ శక్తిపీఠాలను శక్తివంతమైనవిగా చెప్పారు.. శరీర భాగాలతోపాటు, ఆ రక్తంతో తడిసిన నేల అమ్మవారి శక్తితో నిండి ఉంది.. అందుకే భారత దేశం గొప్పది అయ్యింది.. ఇది నమ్మకం మీద ఆధారపడి ఉండే అంశం. తదుపరి ప్రాజెక్టు రామ్ తాళ్లూరి గారి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రతిష్టాత్మకంగా వెబ్‌సిరీస్ చేస్తున్నాను.. మిగతా వివరాలు త్వరలో చెబుతాను.

# విశ్వక్‌సేన్‌చే 'తెరచాప' ఫస్ట్‌లుక్

నవీన్‌రాజ్ సంకరపు, పూజా సుహాసిని శ్రీ కీలకపాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం తెరచాప. జోయన్ జార్జ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని అనన్యా క్రియేషన్స్, హరితవనం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై కైలాష్ దుర్గం నిర్మిస్తున్నారు. ఈచిత్రం టైటిల్‌ను మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ సినిమా కథ, కథనం, టీజర్, నిర్మాణ విలువలు అన్ని విషయాలు నాకు తెలుసు అన్నారు. టైటిల్ డిజైనింగ్ చాలా బావుంద న్నారు. సినిమా బాగా ఆడి మంచి విజయం అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్‌అని తెలిపారు.





లేటెస్ట్ ఫొటో షూట్
జాన్వీ కపూర్

# రోటి..కపడా..రొమాన్స్

రోటి కపడా రొమాన్స్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా అలరిస్తుందనే నమ్మకం ఉందని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు అన్నారు. తాజాగా ఆయన చిత్రం టైటిల్ లోగోను ఆవిష్కరించారు. యూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్ సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించారు.. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా,సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ హీరో హీరోయిన్లుగా నటించారు.. విక్రమ్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. 90శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, ఈ చిత్ర కథను విన్నానని, ఇలాంటి టైటిల్‌తో నేను ఓ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను తీద్దామని అనుకున్నానని అన్నారు. అయితే తమ సినిమాకు ఈ టైటిల్ యాప్ట్‌గా ఉంటుందని



అడిగితే, ఈ టైటిల్‌ను ఇచ్చినట్టు తెలిపారు. కొత్త నటీనటులతో, సాంకేతిక నిపుణులతో రూపొందుతున్న ఈచిత్రం కొత్తగా ఉంటుందని అనుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత వేణుగోపాల్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు మా సంస్థలో చాలా యూత్‌ఫుల్ చిత్రాలు చేశామని, ఆడియెన్స్ కూడా ఆ చిత్రాలను బాగా ఆదరించారని అన్నారు. మళ్లీ ఇలాంటి యూత్‌ఫుల్ సినిమా చేయాలనే ఆలోచనతో ఈ సినిమాను నిర్మించినట్టు తెలిపారు. ఇదొక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అన్నారు. అన్నిఎలిమెంట్స్ ఉంటాయన్నారు.. హర్ష నర్రా, సందీప్ రోజ్, తదితరులు నటిస్తున్నారు.

# 'తమిళ్‌లోకి ఎంట్రీ గర్వంగా ఉంది'

ప్రముఖ నిర్మాత స్రవంతి రవి కిశోర్ తొలిసారిగా తమిళంలో నిర్మించిన చిత్రం కీడ.. తెలుగులో దీపావళి పేరుతో అనువదించారు. ఆర్ఎ వెంకట్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పూ రాము, కాశీ వెంకట్ తదితరులు నటించారు. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న చిత్ర మిది.. దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 11న తెలుగు,తమిళ రాష్ట్రాల్లో సినిమాను విడుదల చేస్తున్నారు.. దర్శకుడు వెంకట్ ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. సినిమా రంగంపై ఆసక్తితో 2003లో చెన్నైలో అడుగుపెట్టాను.. కానీ ఇక్కడ నాకు ఎవరూ తెలియదు. ఏం చేయాలో తెలియదు.సమయంలో ఓ స్నేహితుడి సహాయంతో దర్శకుడు వెళిల్ వద్ద ఆఫీస్ బాయ్‌గా చేరాను. అక్కడ నుంచే నా సినీ ప్రయాణం మొదలైంది..ఆ తర్వాత దర్శకత్వ శాఖలో చేరాలనే కోరితో మరో డైరెక్టర్ వద్దకు వెళ్లి అసిస్టెంట్‌గా చేరాను.. అలా కీలక మలుపుతిరిగింది.. అసోసియేట్ డైరెక్టర్‌గా ఎదిగాను.. ఈ క్రమంలో సినిమాను ఎలా తెరకెక్కిస్తారు ,ఎలా చేయాలి..దర్శకుడు ఎలా ఆలోచిస్తాడు.. ఇలాంటి విషయాలను గమనిస్తూ నేర్చుకుంటూ వచ్చాను. దీపావళి విషయానికొస్తే.. అందులో ఎమోషన్స్‌కే ప్రేక్షకులు కనెక్ట్ అవతారనే విషయాన్ని నేను నమ్ముతాను..నా మైండ్‌లో దీపావళి కథకు సంబంధించిన ఆలోచన మొదలైంది.. పల్లెటూరు, అందులో మేకలు పెంచుకునే ఓ ముసలి వ్యక్తి మనవడు వారు ప్రేమగా పెంచుకునే మేక పిల్ల ఈ అంశాలను కనెక్ట్ చేస్తూ ఎమోషనల్‌గా ఒకథ రాసుకున్నాను. ఈ కథను రాసు కున్నపుడు దాని గురించి వేణు అని నాకు తెలిసిన నిర్మాతకు



చెప్పాను. ఆయన దీన్ని స్రవంతి రవికిశోర్‌గారికిచెప్పారు.. వెంటనేఆయన నాకు టచ్‌లోకి వచ్చి పూర్తికథను ఆడియో రూపంలో పంపమన్నారు... పెద్ద హీరోలతో సినిమా చేసే నిర్మాతకు నా కథ ఏం నచ్చుతుందనే చిన్న డౌట్ మనసులో ఉండేది. అయినా కూడ అడిగారు కాబట్టి కథను నెరేట్ చేసి పంపా,. మరుసటి రోజే సినిమా చేద్దామని ఆయన అన్నారు. నా ఆనందానికి అవధుల్లేవు. రవికిశోర్‌గారి తొలి తమిళ చిత్రానికి నేను డైరెక్టర్ అని చెప్పుకోవటం గర్వంగా ఉంటుంది. ఇది నా రియల్ లైఫ్ కథ కాదు.. కానీ అందులోనూ తాత, అవ్వల పాత్రలను బేస్‌చేసుకుని తాతయ్య పాత్రలో నటిం చిన పూ రాము, అవ్వ పాత్రలను రాసుకున్నాను. పూ రాము ఇపుడు మన మధ్య లేరు. తదుపరి ప్రాజెక్టుగా ఎమోషనల్ పాయింట్‌తోనే ఒకథను సిద్ధం చేస్తున్నాను. స్రవంతి రవికిశోర్ గారికి లైన్ చెప్పా... ఆయనకు నచ్చింది..పూర్తికథను సిద్ధం చేయమన్నారు.. దీన్ని స్టార్ హీరోతోచేయాలనే ఆలోచన ఉంది.. కథంతా పూర్తయిన తర్వాత నిర్ణయం ఉంటుంది..

# 'భారతీయుడు' ఈజ్ బ్యాక్...

యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తోపాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం భారతీయుడు2. వీరిద్దరి కాంబినేషన్‌లో 1996లో వచ్చిన ఇండియన్ చిత్రాన్ని భారతీయుడుగా విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఈ మూవీకి సీక్వెల్‌గా ఇపుడు భారతీయుడు 2 రాబోతోంది.. శుక్రవారం ఈచిత్రం ఇంట్రో గ్లింప్స్‌ను మేకర్స్



విడుదల చేశారు.. తెలుగులో ఈ గ్లింప్స్‌ను పాన్‌ఇండియా స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో కమల్‌హాసన్‌తోపాటు హీరో సిద్ధార్థ్, ప్రియా భవానీ శంకర్, రకుల్‌ప్రీత్‌సింగ్, ఎస్‌జె సూర్య, బాబీ సింహా తదితరులు కన్పించారు..అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# 'విక్టరీ' వెంకటేష్‌చే 'బబుల్‌గమ్' ఫస్ట్ సింగిల్

రోషన్ కనకాల తొలి చిత్రం బబుల్ గమ్..రవికాంత్ పేరేపు దర్శకత్వం వహిస్తు న్నారు. ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధంగా ఉంది.. అగ్రహీరో వెంకటేష్ ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ ' హబీబీ జిలేబీ ' సాంగ్‌ను లాంచ్ చేశారు.. ఈసందర్భంగా వెంకటేష్ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీచరణ్ పాకాల మాస్, యూత్ ఆకట్టుకునే పెప్పీ ట్రాక్‌గా కంపోజ్ చేసిన ఈ పాట లీడ్ పెయిర్ డ్యాన్స్ ఫెర్ఫామెన్స్‌కు స్కోప్ ఇచ్చింది.. రోషన్ కనకాల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకున్నారు. పాపులర్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. కాసర్ల శ్యామ్ లిరి క్స్ మనుసుని హత్తుకునే ప్రేమకథ తో ఈచిత్రం రాబోతోంది.. సరికొత్త రొమాంటిక్ జర్నీగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది.. డిసెంబర్ 29న విడుదల కానుంది.



# అజయ్ భూపతి 'మంగళవారం' గీతం


ఆర్ఎక్స్ 100, మహాసముద్రం చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వం వహించిన చిత్రం మంగళవారం.. పాయల్ రాజ్‌పుత్ ,రంగం ఫేం అజ్మల్ అమీర్ జంటగా నటించారు.. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్‌ఘోష్, శ్రీతేజ్, శ్రవణ్‌రెడ్డి ఇతర ప్రధాన తారాగణం... ఈచిత్రానికి అజయ్ భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి.. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ సంయుక్తంగా నిర్మించారు. మంగళ వారం సినిమాలో యువ దర్శకుడు తరుణ్ భాస్కర్ అప్పుడప్పుడు తాండ్ర ఆవకాయ తాండ్ర..



అంటూ సాగే ప్రత్యేక గీతం చేశారు..గణేష్.ఎ. రాసిన ఈ పాటను రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. తాజాగా సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు.. దర్శకుడు మాట్లాడుతూ, తరుణ్ భాస్కర్ ఈ సాంగ్ చేయటం ఓ స్పెషల్ అనాననరు. మాస్ గెటప్, లుంగీలో డ్యాన్స్ చేయటం మరోస్పెషల్ అన్నారు. కోనసీమలోని ఓ పల్లెటూరులో ఈ పాటను చిత్రీకరించారు. ఇదొక డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ అని చెప్పారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని ప్రయత్నంచేశామన్నారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందని అన్నారు.

# ప్రజల్లో మార్పును ఆకాంక్షిస్తూ 'జనం'

రానున్న ఎలక్షన్స్ ముందు దర్శకుడు వెంకటరమణ పసుపులేటి ప్రజలకు ప్రజల్ని ఒకసారి తెరపై పరిచయంచేసి ప్రజల్లో మార్పును ఆకాంక్షించి , రాసుకుని తెరకెక్కించిన చిత్రం జనం.. రాజకీయాలను, రాజకీయ నాయకుల్ని ప్రజలు ఏవిధంగా తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఘాటైన చర్చను రాజేసే ఈ సినిమా నవంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. కథతోపాటు, స్క్రీన్‌ప్లే, డైలాగులు కూడ రాసుకునివిఆర్‌పి క్రియేషన్స్ బ్యానర్‌పై





దర్శకుడు వెంకటరమణ పసుపులేటి ఈచిత్రాన్ని నిర్మించారు.. కథ విషయానికొస్తే.. ప్రతి తల్లి తన బిడ్డను గొప్ప లక్షణాలతో పెంచాలనుకుంటుంది. కానీ ఎలక్షన్స్‌లో ఓటు విషయానికి వచ్చేసరికి కులం, మతం, ప్రాంతం, డబ్బు లాంటి ప్రలోభాలకు లోబడి తప్పు దారిలో వెళ్లేలా చేస్తుంది... ప్రజలకు ఎంతోమంచి ఏయాలని రాజకీయాల్లోకి వచ్చే ప్రతి నాయకుడు ఈ తప్పుదారి పట్టిన ప్రజల ఓట్ల కోసం, ఎలక్షన్స్‌లో గెలవటం కోసం ఎలా తప్పు దారి పడుతున్నాడన్న దానిపై నడిచే గొప్ప కథ ఇందులో ఉంది.. సుమన్, అజయ్ ఘోష్, వంటి వారితోతోపాటు కిశోర్, వెంకటరమణ, ప్రగ్య నయన్, మౌనిక, లక్కీ జయవాని, రషీదా కీలకపాత్రల్లో నటించారు. పి.పద్మావతి సమర్పిస్తున్నారు డాక్టర్ సైమల్లి అరుణ్ కుమార్ సహనిర్మాతగా వ్యవహరించారు. చిన్న సంగీతం అందించారు.

# గాజా గగనతలంలో అమెరికా డ్రోన్లు

**గాజా, నవంబరు 3:** హమాస్ అపహరించిన బందీల జాడ తెలుసుకునేందుకు అమెరికా డ్రోన్లు రంగంలోకి దిగాయి. తాజాగా గాజా గగనతలంలో అమెరికా నిఘా డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. బందీలను దాచిన ప్రదేశాలకు సంబంధించిన



ఇంటెలిజెన్స్‌ను సేకరిస్తున్నాయి. దాదాపు వారం క్రితం నుంచే ఇవి గాలింపు చేపట్టాయని ఇజ్రాయెల్ అధికారి ఒకరు వెల్లడించారు. పదుల సంఖ్యలో అమెరికన్లు హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కుందని జోబైడెన్ పేర్కొన్నారు. ఆయన వాషింగ్టన్‌లో చిలీ, డొమినికన్ రిపబ్లిక్ నాయకులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తనను తారు రక్షించుకొనేందుకు ఇజ్రాయెల్ చేసే ప్రయత్నాలకు అమెరికా మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అదే సమయంలో గాజాలోని ప్రజలకు మానవతా సాయం అందిస్తామని అమెరికా పేర్కొంది. ఈ సమావేశంలో చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్, డొమినికన్ రిపబ్లిక్ అధ్యక్షుడు లూయిస్ ఉన్నారు. గాజాలో పౌర మరణాలు జరగకుండా ఏమైనా నిబంధనలు విధించి ఇజ్రాయెల్‌కు ఆయుధాలను సరఫరా చేస్తారా? అని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌ను లండన్‌లో విలేకర్లు ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ, 'మేం ఇజ్రాయెల్‌కు మద్దతు కొనసాగిస్తాం. ఒక విషయం స్పష్టం చేయదల్చుకొన్నారు. అక్టోబరు 7న 1400 మంది అమాయక ప్రజలను చంపేశారు. ఓ కార్యక్రమానికి హాజరైన వందల మందిని హత్య చేశారు. అందుకే మేము మద్దతు ఇవ్వడానికి ఎలాంటి నిబంధనలు విధించదల్చుకోలేదు. యుద్ధం ఎలా చేయాలనేది మేము ఇజ్రాయెల్‌కు చెప్పదల్చుకోలేదు' అని స్పష్టం చేశారు. అమెరికా మద్దతు లేకపోతే కొన్ని రోజుల్లోనే ఇజ్రాయెల్ ఓడిపోతుందని ఇరాన్ అగ్రనేత అయాతుల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఆయన ఈ మేరకు ఎక్స్‌లో మెసేజ్ చేశారు. ఇజ్రాయెల్‌ను యూదు సంస్థతో పోల్చారు. 'యూదు సంస్థ మీకు అబద్ధం చెబుతోంది. అది నిస్సహాయంగా, గందరగోళంలో ఉంది. అమెరికన్ల మద్దతు లేకపోతే కొన్ని రోజుల్లోనే కుప్పకూలిపోయేది' అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



# 'మోడీ గ్యారంటీ' 2023 పేరుతో మేనిఫెస్టో విడుదల

**రాయ్‌పూర్, నవంబర్ 3:** చత్తీస్‌గఢ్: అసెంబ్లీ ఎన్నికల బిజెపి మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం విడుదల చేశారు. మోడీకి గ్యారంటీ 2023 పేరుతో రాయపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మేనిఫెస్టోను రిలీజ్‌చేశారు. రాబోయే అయిదేళ్లలో చత్తీస్‌గఢ్‌ను పూర్తి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అమిత్‌షా హామీ ఇచ్చాడు. చత్తీస్‌గఢ్ మాజీ సిఎం రమణ్‌సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కృషి ఉన్నతి యోజన కింద ఎకరాకు 21 క్వింటాళ్ల పంటను సేకరిస్తామని, వివాహిత మహిళలందరికీ యేడాదికి రూ.12,000 చొప్పున ఇవ్వాలని నిర్ణయించామని అమిత్‌షా చెప్పారు. రేండేళ్లలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి యోజన కింద 18 లక్షల ఇళ్లు నిర్మిస్తామని, ట్యాప్‌ల ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నీళ్లు అందిస్తామని, కౌలు రైతులకు వార్షికంగా రూ.10,000 సాయం అందిస్తామని, కొత్తగా 500 జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనికి ముందు, పండారియా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో అమిత్‌షా మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో ఉండేవన్నీ కుంభకోణాలేనని, బిజెపికి అధికారం ఇస్తే అవినీతికి పాల్పడే వాళ్లను జైళ్లకు పంపుతామని అన్నారు. ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ కాంగ్రెస్ ప్రీపెయిడ్ సిఎం అని విమర్శించారు. రాష్ట్ర ఖజానాను కాంగ్రెస్ పార్టీకి ఎటిఎంగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో మత మార్పిడులు పెరిగి పోతుంటాయని, రాజ్యాంగం ప్రతి మనిషికి తమకు నచ్చిన మతవిశ్వాసాలు పాటించే హక్కు ఇచ్చినప్పటికీ పేద గిరిజనుల మతమార్పిడికి రాష్ట్ర యంత్రాంగాన్ని కాంగ్రెస్ వినియోగిస్తోందని ఆరోపించారు. ఫలితంగా రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో, గ్రామంలో ఘర్షణలు తలెత్తుతున్నాయని, శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తోందని అన్నారు. కాగా 90 అసెంబ్లీ స్థానాలున్న చత్తీస్‌గఢ్ అసెంబ్లీకి తొలి విడతగా నవంబర్ 7న 20 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. తక్కిన 70 నియోజకవర్గాల్లో నవంబర్ 17న తుది విడత పోలింగ్ ఉంటుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి. చత్తీస్‌గఢ్‌లో జరిగిన 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 సీట్లకు 68 స్థానాలు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. బిజెపి కేవలం 15 సీట్లకే పరిమితమైంది. మాజీ సిఎం అజిత్ జోగి సారథ్యంలోని జనతా కాంగ్రెస్ చత్తీస్‌గఢ్ (జె) 5 సీట్లు, బిఎస్పీ 2 సీట్లు గెలుచుకున్నాయి.

# ప్రమాదస్థాయిలో ఢిల్లీలో వాయు నాణ్యత



**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఢిల్లీలో మరోసారి కాలుష్య తీవ్రత ప్రమాదస్థాయికి చేరింది. శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యతో తీవ్రస్థాయి'కి చేరుకుంది. మొత్తంగా సెంట్రల్ పొల్యూషన్ బోర్డు గణాంకాల ప్రకారం వాయునాణ్యత సూచి 346గా నమోదైంది. లోధీ రోడ్, జహంగీర్‌పురి, ఆర్కేపురం, ఐజిఐ ఎయిర్‌పోర్టు టి3 వద్ద పొగమంచు తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాల్లో వరుసగా 438, 491, 486, 463గా వాయు నాణ్యత నమోదైంది. లోధి రోడ్డు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నీటిని చల్లుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని సెక్టార్ 62, సెక్టార్ 1, సెక్టార్ 116 వద్ద గాలి నాణ్యత పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అనవసరమైన నిర్మాణ పనులకు తక్షణమే నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీచేశారు. 'శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందిపడే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. చాలా మంది దగ్గు, జలుబు, కళ్ల నుంచి నీరు కారడం, కళ్లు మండడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు' అని నిఃల్ మోడీ అనే వైద్యుడు వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాజధానిలో ఐదు రోజుల పాటు నిర్మాణ పనులు చేపట్టకూడదని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఆదేశాలు జారీచేశారు. వాహనాల నుంచి వచ్చే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు నగరంలో రెడ్ సిగ్నల్ పడగానే వాహన ఇంజిన్ ఆపేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పాటు 1,000 సిఎన్‌జి ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టేందుకు యత్నాలు చేస్తున్నారు.

# హైకమాండ్ అడిగితే సిఎం పదవి చేపట్టేందుకు సిద్ధం: ప్రియాంక్ ఖర్గే

**బెంగళూరు,నవంబర్3 :** కర్ణాటక ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం పదవిపై కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు భాజాపా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కర్ణాటక ముఖ్య మంత్రి మార్పు అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సీఎం సిద్ధరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు దీనిపై స్పష్టత ఇచ్చినప్పటికీ, మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం కుర్చీపై తమ మనసులోని కోరికను వెలిబుచ్చుతూనే ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు, కర్ణాటక ఐటీశాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే సైతం సీఎం పీఠంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఆదేశిస్తే ముఖ్య మంత్రి పదవి చేపట్టేందుకు తాను సిద్ధమేనని



అన్నారు. శుక్రవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ముఖ్య మంత్రి పదవి చేపట్టాలని హైకమాండ్ నన్ను అడిగితే.. నేను సరే అంటాన్ను అని అన్నారు. దీంతో ప్రియాంక్ ఖర్గే వ్యాఖ్యలు కర్ణాటకలో రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు రాష్ట్ర భాజపా నాయకులకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రూ. వెయ్యికోట్లు పంపారని ప్రియాంక్ ఖర్గే ఆరోపించారు. అంతకుముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ మారితే రూ. 50కోట్లు నగదు, మంత్రి పదవి ఇస్తామని కొందరు భాజపా నాయకులు ఆశ చూపారని కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ ఆరోపించారు. రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. గురువారం సీఎం మార్పు అంశంపై సిద్ధరామయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికార మార్పు ప్రసక్తే లేదని ఐదేళ్లపాటు తానే ఈ పదవి కొనసాగుతానని తేల్చిచెప్పారు. ఒసారి ఆపరేషన్ కుమలం విజయం సాధించడంతో మరోసారి అలాగే చేయచ్చని ప్రయత్నిస్తున్నారు. కానీ ఈసారి శివకుమరాన సైతం భాజాపాపై విమర్శలు చేశారు.



# కేసుల వరుస వాయిదాలపై సిజెఐ అసహనం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** న్యాయస్థానాల్లో కేసులు పదేపదే వాయిదా పడడంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 3,668 కేసుల్లో వాయిదాలు కోరినట్లు వెల్లడించారు. ఈ వివరాలు వెల్లడిస్తూ ఆయన బాలీవుడ్ సినిమా దామినిలోనో తారిక్ పే తరిక్' (వాయిదా మీద వాయిదా) అనే డైలాగ్‌ను ప్రస్తావించారు. 'ఈ ఒక్కరోజే 178 కేసులు వాయిదా వేయాలని డిమాండ్లు వచ్చాయి. ఈ న్యాయస్థానాలు వాయిదాల మీత వాయిదాలు వేసే వాటిగా ఉండాలని మేం కోరుకోవడం లేదు. దానివల్ల కేసుల్ని త్వరతగతిన పరిష్కరించాలనే ఉద్దేశం నెరవేరదు' అని సిజెఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలీవుడ్ చిత్రం 'దామిని'లో సన్నీదేఓల్ న్యాయవాదిగా నటించారు. ఆయన అత్యాచార బాధితురాలి తరపున కేసు వాదిస్తారు. నిందితుడి తరపు న్యాయవాది అతడిని కేసు నుంచే తప్పించే ఉద్దేశంతో వాయిదాలు కోరతాడు. ఈ క్రమంలోనే సన్నీ తారిక్ పే తరిక్ డైలాగ్ ఉపయోగిస్తారు. న్యాయస్థానాల్లో ఖాళీలు, వాటి మూలంగా పెరుగుతున్న పని భారం కేసుల్లో తీర్పులు ఆలస్యం అయ్యేందుకు కారణమవుతున్నాయనే వాదనా ఉంది. సుప్రీంకోర్టుతో సహా దిగువ న్యాయస్థానాల్లో పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మణిపూర్, మేఘాలయ, సిక్కిం, త్రిపుర హైకోర్టులు మాత్రమే పూర్తి సిబ్బందితో సేవలు అందిస్తున్నాయి. ఇక పెండింగ్ కేసుల విషయంలో డిసెంబరు 31, 2022 వరకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఈ యేడాది ఫిబ్రవరిలో కేంద్ర న్యాయశ్ పార్లమెంట్‌కు వెల్లడించింది. జిల్లా, దిగువ స్థాయి కోర్టుల్లో 4.32 కోట్లకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. సుప్రీంకోర్టులో 69వేలకుపైగా, హైకోర్టుల్లో 59 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. గణాంకాలపై అప్పటి న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఇది న్యాయమూర్తి తప్పుకాదని, వ్యవస్థలో లోపం అని అన్నారు. ఆ లోపాన్ని సరిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

# పాము విషంతో రేవ్ పార్టీ బిగ్‌బాస్ ఒటిటి విజేతపై కేసు!

**నోయిడా, నవంబరు 3:** నోయిడాలోని సెక్టార్ 49లో జరుగుతున్న ఓ రేవ్‌పార్టీపై పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. ఈ సందర్భంగా ఐదురుగు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. బిగ్‌బాస్ ఒటిటి హిందీ) సీజన్-2 విజేత, ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఎల్విష్ యాదవ్ పేరును కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. కొన్ని పాములను స్వాధీనం చేసుకోగా వాటిల్లో ఐదు త్రాచులు, ఒక కొండ చిలువ, రెండు తలల పాము, ర్యాట్ స్నేక్ ఉన్నాయి. వీటితో పాటు పార్టీలో 20 ఎంఎల్ పాము విషాన్ని కూడా గుర్తించి సీజ్ చేశారు. ఎల్విష్ ఒక పామును చేత్తో పట్టుకొని ఆడుతున్న విడియో బయటకు రావడంతో అతడిపై కేసు పెట్టినట్లు పోలీసులు చెప్పారు. ఈ దాడి సందర్భంగా అరెస్టు చేసిన వారిని ప్రశ్నించగా, ఎల్విష్ పేరు బయటకు వచ్చింది. ఎల్విష్ నిర్వహించే పార్టీలకు తరచూ పాములను సరఫరా చేస్తుంటామని వారు వెల్లడించారు. ఇందుకోసం భారీ మొత్తంలో డబ్బు తీసుకుంటామని అంగీకరించారు. ఈ దాడుల్లో మాదకద్రవ్యాల నిరోధక శాఖ, అటవీ శాఖ, నోయిడా పోలీసులు పాల్గొన్నారు. కేసు నమోదు చేసిన విషయం బయటకు రాగానే ఎల్విష్ పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.



మరోవైపు ఈ కేసుపై ఢిల్లీ మహిళా కమిషన్ చైర్మన్ స్వాతీ మాలీవాల్ స్పందించారు. ఎల్విష్‌తో కలిసి హర్యానా ముఖ్య మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ దిగిన ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్‌చేశారు. 'ఎల్విష్‌పై ఎఫ్ఐఆర్ నమోదైందని తెలిసింది. అతడు రేవ్ పార్టీలు నిర్వహిస్తుంటాడని, పాము విషం మత్తు వాటిల్లో వాడతారని పోలీసులు ఆరో పించారు. ఇలాంటి వ్యక్తిని సిఎం వేదికపై ప్రమోట్ చేశారు. మరోవైపు ఆయన ప్రభుత్వం సాక్షిమాలిక్, బజరంగ్ పునియా వంటి ప్రతిభా వంతులను కర్రలతో కొడుతుంది. ఇతడు విడియోల్లో మహిళలను దూషిస్తుంటాడు' అని ఆరోపణలు చేశారు.



# విమానాశ్రయంలో ఎన్నారై అరెస్టు

## భార్యను కడతేర్చి విదేశాలకు పారిపోయే యత్నం

**చండీగఢ్, నవంబరు 3:** ఓ ఎన్నారై తన భార్యను చంపేసి విదేశాలకు పారిపోయేందుకు యత్నించాడు. అయితే విమానాశ్రయంలో గుర్తించిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని కపుర్తలా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సంధు చాతా గ్రామానికి చెందిన ఎన్నారై సుఖ్‌దేవ్‌సింగ్‌కు 2007లో హర్‌ప్రీత్ హర్‌ప్రీత్‌కౌర్‌తో వివాహం జరిగింది. ఇటలీలో నివసిస్తున్న భర్త వద్దకు కొన్ని నెలల కిందట భార్య వెళ్లింది. అయితే ఆ దంపతుల మధ్య ఉన్న విభేదాల నేపథ్యంలో ఆమె పంజాబ్‌కు తిరిగి వచ్చింది. కాగా, గత నెల 30న సుఖ్‌దేవ్‌సింగ్ ఇటలీ నుంచి పంజాబ్ చేరుకున్నాడు. ఆ మరునాడు గ్రామంలోని తన ఇంట్లో భార్య హర్‌ప్రీత్ కౌర్‌ను హత్య చేశాడు. ఆమె తలను నేలకేసి బాది చంపి పారిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడు సుఖ్‌దేవ్‌సింగ్ కోసం వెతికారు. ఇటలీ వెళ్లేందుకు నిందితుడు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడకు వెళ్లి నిందితుడిని అరెస్టు చేశారు.

# చత్తీస్‌గఢ్‌లో డ్రైవర్ వద్ద రూ.5కోట్ల నగదు స్వాధీనం

**రాయ్‌పుర్,నవంబర్3 :** అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీస్థాయిలో గనదు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల వేళ ఛత్తీస్‌గడ్‌లో కీలకపరిణామం చోటుచేసుకుంది. భిలాయ్‌లోని ఓ డ్రైవర్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్(ఇడి)సోదాలు జరిపింది. ఈ క్రమంలో భారీగా నోట్ల కట్టలను ఈడీ గుర్తించింది. ఆ నగదు మొత్తంగా రూ.5కోట్లుగా పేర్కొంది రాయ్‌పుర్‌లోని ఓ హోటల్‌లోని తడి కారులో రూ.3.12కోట్లు కలిపి మొత్తంగా రూ.5కోట్లు సీజ్ చేసినట్లు



తెలిపింది. ఛత్తీసగఢ్‌లో వీఇని సరఫరా చేసేందుకు దుబాయ్ నుంచి వచ్చిన ఇతన్ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ నగదు మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. యూఏఈ నుంచి వచ్చిన ఆసీం దాస్ అలియాస్ బపాపను ఈడీ అధికారులు రాయ్‌పుర్ల్వని ఓ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు పంపించినట్లు భావిస్తున్నారు. ఇతడి వాహనంలో రూ.3.12 కోట్లను సీజ్‌చేశారు. అదే సమయంలో భిలాయ్‌లోని రహస్యప్రదేశంలో దాడి చేశారు. అతడి ఇంటికి తాళం ఉండటంతోవాటిని పగలగొట్టిన అధికారులు లొనికి ప్రవేశించారు. అనంతరం పరిశీలించగా బెడ్, బాత్‌రూమ్‌లలో భారీసంఖ్యలో నోట్ల కట్టలు గుర్తించారు. వాటి విలువ రూ.1.8కోట్లుగా ఉన్నట్లు తేల్చారు. మొత్తంగా ఈ రూ.5కోట్లు మహదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలకు చెందినదిగా అంచనాకు వచ్చారు. భిలాయ్‌కు చెందిన ఓ కౌన్సిలర్ వద్ద గతంలో ఇతడు డ్రైవర్‌గా పనిచేసినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో మహదేవ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్‌కు భారీస్థాయిలో నగదు సరఫరాకు ప్రయత్నం చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం ఈడీకి అందింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పలు బినామీ అకౌంట్లను గుర్తించినట్లు సమాచారం. వాటిలోని నగదు కలిపితే ఈ మొత్తం రూ. 10కోట్ల వరకు ఉండనున్నట్లు అంచనా. ఇందులో కొందరు ప్రభుత్వ అధికారుల ఖాతాలు కూడా ఉండటం గమనార్హం. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లుగా ఉన్నసౌరభ్ చంద్రశేఖర్, రవి ఉప్పల్‌లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. ప్రస్తుతం వారు యూఏఈ కేంద్రంగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అనుమానిస్తున్నారు.

# పోలీసులే టార్గెట్.. పాకిస్థాన్‌లో భారీ బాంబు దాడి!

**ఇస్లామాబాద్, నవంబరు 3:** పాకిస్థాన్‌లో మళ్లీ ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పోలీసులే లక్ష్యంగా డేరా ఇస్మాయిల్ ఖాన్‌లో భారీ బాంబుదాడి జరిగింది. ఈ మేరకు పాక్‌కు చెందిన డాన్ పత్రిక



పేర్కొంది. ఈ ఘటనలో ఐదుగురు మరణించగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. తక్షణమే భద్రతా బలగాలు అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నాయి. పోలీసు గస్తీ బృందాన్ని లక్ష్యంగా చేసుకొని బాంబు పేల్చినట్లు మహమ్మద్ అద్నాన్ అనే అధికారి పేర్కొన్నారు. పేలుడుకు సంబంధించిన అదనపు సమాచారం వెల్లడించలేదు. గత యేడాది పోలీసులను లక్ష్యంగా చేసుకుని పెషావర్‌లో జరిగిన దాడిలో 63 మంది చనిపోయిన విషయం విదితమే. గత కొన్ని నెలలుగా పాకిస్థాన్‌లో భారీగా బాంబుదాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కేపీ ప్రావిన్స్, బలోచిస్థాన్‌లలో అత్యధికంగా ఉగ్రదాడులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం నుంచి పాక్ తాలిబన్ సంస్థ వైదొలిగిన నాటి నుంచి ఇవి ఎక్కువయ్యాయి. జూలైలో బలోచిస్థాన్‌లో జరిగిన ఉగ్రదాడుల్లో 12 మంది సైనికులు మృతి చెందారు. గత నెలో పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్' వెల్లడించిన గణాంకాల ప్రకారం ఈ యేడాది ఆగస్టులో అత్యధికంగా 99 మంది ఉగ్రదాడు జరిగాయి. గత తొమ్మిదేళ్లలో ఎప్పుడూ ఈ స్థాయిలో దాడులు జరగలేదని వెల్లడించింది.

# జల్ జీవన్ మిషన్ స్కామ్

## రాజస్థాన్‌లో 25 ప్రాంతాల్లో ఇడి దాడులు

**జైపూర్, నవంబరు 3:** రాజస్థాన్‌లో సంచలనం సృష్టించిన జల్ జీవన్ మిషన్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఇడి దాడులు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఏకకాలంలో రాష్ట్రంలోని 25 ప్రాంతాల్లో ఇడి దాడులు నిర్వహించింది. జైపూర్‌లోని పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఐఎఎస్ అధికారి సుబోధ్ కూడా ఇందులో ఉన్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులను దర్యాప్తు చేస్తున్నామని అధికారులు చెప్పారు. సెప్టెంబర్‌లో కూడా ఈ కేసులో ఇండి ఇన్వెస్టిగేషన్ చేసింది. శ్రీ శ్యామ్ ట్యూబ్‌వెల్ కంపెనీ యజమాని పదమ్‌చంద్ జైన్, శ్రీ గణపతి ట్యూబ్‌వెల్ కంపెనీ యజమాని మహేశ్ మిట్టల్‌తో పాటు మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులకు లంచాలు ఇవ్వడంలో పాలుపంచుకున్నారని రాజస్థాన్ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా టెండర్ల నుంచి బిల్లుల వరకు వివిధ స్థాయిల్లో అక్రమాలు జరిగాయని ఎసిబికి సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన ఆ శాఖ ఒక్కొక్కరిగా దర్యాప్తు ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించింది. కేంద్రప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించింది. దీని ముఖ్య ఉద్దేశం మారుమూల ప్రాంతాలకు కూడా స్వచ్ఛమైన తాగునీటిని ఇంటింటికీ అందించడం. ఈ పథకం అమల్లో రాజస్థాన్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. త్వరలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఇడి దాడులు రాజకీయ వేడిని రాజేశాయి. అధికార విపక్ష సభ్యుల మధ్య మాటల మంటలు తారాస్థాయికి చేరాయి. ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకునేందుకు బిజెపి ఆదేశాల మేరకు కేంద్ర సంస్థలు వ్యవహరిస్తున్నాయని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆరోపించారు. ఈ ఆరోపణల్ని



# జ్ఞానవాపి మసీదులో ఎఎస్ఐ సర్వే పూర్తి

**లక్నో,నవంబర్3 :** జ్ఞానవాపి మసీదులో భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ ) చేపట్టిన సర్వే పూర్తయింది. అయితే నివేదిక సమర్పించేందుకు ఏఎస్ఐ గడువుకోరడంతో నవంబర్ 17వ తేదీ దాకా వారణాసి కోర్టు సమయం ఇచ్చింది. జ్ఞాన వాసి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వేపూర్తి చేసి, నివేదిక ఇవ్వడానికి భారత పురావస్తు సర్వే (ఏఎస్ఐ)కు వారణాసి కోర్టు మరింత గడువిచ్చింది. ఈ నెల 17 వరకు సమయమిస్తూ జిల్లాన్యాయమూర్తికే విశ్వేష్ గురువారం ఉత్తర్వేలు జారీ చేశారు. సర్వేకు ఉపయోగించిన పరికరాలు వివరాలతో పాటు సర్వేనివేదిక పూర్తిస్థాయిలో సిద్ధం చేసేందేకు టైం కోరిందని , అందుకు కోర్టు అంగీకరించిందని ప్రభుత్వ న్యాయవాది అమిత్ శ్రీవాస్తవ మీడియాకు వెల్లడించారు. ఇదిలా ఉంటే.. అక్టోబర్ 5వ తేదీన జ్ఞానవాసి సర్వే కోసం నాలుగు వారాల గడువు ఇచ్చిన వారణాసి కోర్టు.. తర్వాత గడువు ఉండబోదని స్పష్టం చేసింది.

# అమెరికాలోకి అక్రమంగా ప్రవేశం, యేడాదిలో 97వేల మంది భారతీయుల అరెస్టు

**వాషింగ్టన్,నవంబర్3 :** గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది అమెరికాలోకి అక్రమంగా పవశించేందుకు ప్రయతిననంచిన భారతీయుల సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు తెలిపారు. గత ఏడాది కాలంలో అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన 97వేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డన్ ప్రొటెక్షన్ (యుసిబిపి) అధికారులు తెలిపారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య ఐదు రెట్లు పెరిగిందని వెల్లడించింది. తాజా అక్రమ వలసలకు సంబంధించి యూసీబీపీ డేటా విడుదల చేసింది. ఈ గణాంకాల ప్రకారం 2019-20లో 19,883 మంది. 2020 -2021లో 30,662 మంది 2021-2022 మధ్య 63,927 మంది అరెస్టు కాగా, 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు వరకు 96,917 మంది భారతీయులు అరెస్టయినట్లు యూసీబీపీ తెలిపింది. వీరిలో 30,010 మంది కెనడా సరిహద్దుల్లో 41,770 మంది మెక్సికో బోర్డర్‌లో అరెస్టు చేసినట్లు తెలిపింది. అరెస్టయిన వారిని నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు తెలిపింది. మైనర్లతో కలిసి వచ్చేవారు, కుటుంబంగా వచ్చేవారు, ఒంటరిగా వచ్చే పెద్దలు, ఒంటరిగా వచ్చే పిల్లలు,2022-23లో 84వేల మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా ప్రవేశించగా 730 మంది పిల్లలు ఒంటరిగా వచ్చారని తెలిపింది. వీరంతా ఫ్రాన్స్ నుంచి మెక్సికోకు చేరుకుని అక్కడి నుంచి బస్సులను అద్దెకు తీసుకుని అమెరికా సరిహద్దులకు చేరుకుంటున్నట్లు గుర్తించామని అమెరికా సెనేటర్ జేమ్స్ లాంక్ ఫోర్డ్ తెలిపారు.. అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించే వారంతా స్వదేశంలో తమకు రక్షణ లేదని చెబుతున్నారని



లాంక్‌పోర్డ్ వెల్లడించారు. దీంతో అంతర్జాతీయ నిబంధనలులోబడి వారికి ఆశ్రయం కల్పించాల్సి వస్తోందన్నారు. ఏటా అమెరికా లోకి 20లక్షల మంది అక్రమంగా ప్రవేశిస్తున్నారు. అమెరికాలో వీసా సమస్యలు కూడా అక్రమ వలసలు పెరగ డానికి కారణం కావచ్చని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పునరావాస కేంద్రంలో అగ్ని ప్రమాదం - 27 మంది మృతి

**టెహ్రాన్,నవంబర్3:** ఇరాన్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తర ఇరాన్‌లో ఉన్న ఓ పునరావాస కేంద్రంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 27 మంది మృతి చెందగా, మరో 17మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు 200 కి.మీ దూరంలో ఉన్న గిలాన్ ప్రావిన్స్‌లోని లాంగార్డ్ అనే ప్రాంతంలో మాదక ద్రవ్యాలు తీసుకునే వారికి చికిత్స అందించే పునరావ కేంనరదంలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ప్రమాద గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, ప్రమాదంలో గాయపడిన వారిని స్థానిక ఆసుపనరతికి తరలించి చికిత్స ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నెల్లూరు ఫుడ్ కంట్రోల్ కార్యాలయంలో ఏసిబి దాడులు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 3, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ లైసెన్స్‌ల జారీలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతోనే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలోని పలు రికార్డులను స్వాధీనపరుచుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు. అసిస్టెంట్ కంట్రోలర్ కార్యాలయ సిబ్బంది నుండి పలు వివరాలను ఆరా తీస్తూ.. క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అయితే అసిస్టెంట్ ఫుడ్ కార్యాలయంలోనే కాక, కార్యాలయ సిబ్బంది వాహనాలను సైతం తనిఖీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ దాడుల నేపథ్యంలో కార్యాలయంలో పలు ఉద్యోగులు కూడా సైతం బెంబేలెత్తిపోయి పరుగులు తీశారు. సోదాల్లో ఏసీబీ డీఎస్పీతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి-కదిరిదేవరపల్లి రైలు గుంతకల్లు వరకు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 3 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లా మీదుగా తిరుపతి- కదిరి దేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే రైలు సర్వీసులను శుక్రవారం నుంచి రద్దు చేనసి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తె లిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, తిరుపతి- కదిరి దేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను శుక్రవారం నుంచి రద్దు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై శుక్రవారం వార్త పత్రిక మెయిన్ ఎడిషన్‌లో నేటి నుంచి కొన్ని రైళ్ల రద్దు-ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు శీర్షిక వార్తాంశం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య రద్దు చేసిన నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసి, తిరుపతి-గుంతకల్లు-తిరుపతిల మధ్య డిసెంబర్ 1 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి.

# 'పదవులకోసం బిజెపిలో చేరి పార్టీని తాకట్టుపెడుతున్న పురందేశ్వరి'

**విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త :** పురందేశ్వరి పదవులకోసం బిజెపిలో చేరి ఆ పార్టీని టిడిపికి తాకట్టుపెట్టడానికి పనిచేస్తున్నారే కానీ ఆమెకు తన పార్టీపై ప్రేమ, అభిమానం లేవు, మొదట టిడిపి...తర్వాత ఎన్టీఆర్ టిడిపి, తర్వాత బిజెపి, మళ్లీ కాంగ్రెస్...మళ్లీ బిజెపి..ఇలా వరుసగా నాలుగుసార్లు పార్టీలు మారిన చరిత్ర పురందేశ్వరీదని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బిజెపిలో చేరిన తర్వాతైనా ఆమె వల్ల ఒక్క ఓటు అయినా అదనంగా పార్టీకి వచ్చిందా అంటే..ఇంకా పార్టీ ఓట్లను టిడిపికి మళ్లించారనే చెప్పాల్సి ఉంటుంది. ఎయిర్ ఇండియా ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా కేంద్రంలో ఒక భాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఆ విమానయాన సంస్థ నమ్మకం విషయంలో మీరు మధ్యర్తిత్వం చేసి ఆ సంస్థ నుంచిముడుపులు తీసుకున్నది వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. మీ నిజాయితీని నిరూపించుకోవడానికి సిబిఐ విచారణకు సిద్ధమేనా? ఆ మేరకు కేంద్రానికి రాయగలరా? అన్నారు. ఎపిలో మద్యం స్కాం అంటు ఆరోపణలు చేసి, మీరు మీ కుటుంబసభ్యులు మద్యం సిండికేట్ బ్రోకర్లతో మీ భర్త వెంకటేశ్వరరావు, మీ కుమారుడు హితేష్, గీతం భరత్ బేరాలాడి ముడుపులు తీసుకున్నది నిజంకాదా? అన్నారు. హైదరాబాద్ ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో అత్యంత ఖరీదైన విల్లాను ఎలా నిర్మిస్తున్నారు? ఆ విల్లాకు సొమ్ములు పెడుతున్నది ఎవరు? అని ఎంపి విజయసాయిరెడ్డి పురందేశ్వరిని ట్విట్టర్‌లో ప్రశ్నించారు.

# ఎన్.కొత్తపల్లిల్లో తుప్పలలో పసిబిడ్డ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఓ పసిబిడ్డను తుప్పలలో వదిలి వెళ్లిన ఓదుచ్చెర్య ఉప్పలగుప్తం మండలం ఎన్.కొత్తపల్లి నల్లావారిపేటలో చోటుచేసుకుంది. గ్రామ శివారులో ఉదయాన్నే తుప్పలలో ఏడుస్తున్న ఒక చంటి బిడ్డను గ్రామస్థులు గుర్తించారు. ఆ పసిబిడ్డ ఆడపిల్ల. ఆ బిడ్డ జన్మించి బహుశా ఒక రోజు కావచ్చునని భావిస్తున్నారు. స్థానికులు ఈ విషయాన్ని వెంటనే స్థానిక ఎఎన్ఎంకి, పోలీస్ స్టేషన్‌కి సమాచారమందించారు. పసిబిడ్డను స్థానికుల సహకారంతో దగ్గరలో ఉన్న ఎస్. యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుఈ విషయమై కేసు నమోదు చేసి అమలాపురం రూరల్ సిఐ పి.వీరబాబు నేతృత్వంలో ఉప్పలగుప్తం ఎస్సై వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

# భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

**మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, నవంబర్03:** భార్యను భర్త గొడ్డలితో నరికి చంపిన సంఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మండల సమితిసింగారన గ్రామానికి చెందిన గడ్డికొప్పుల రాములు, అతని భార్య మంగతాయారు(60) వీరి ఇరువురు మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి వీరి ఇద్దరి మధ్య గొడవ జరగడంతో అగ్రహంతో రాములు శుక్రవారం ఉదయం తన భార్య మంగతాయారును గొడ్డలితో మెడ భాగంపై నరకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. తన భార్యను హత్య చేసానని నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పక్కనే నివాసం ఉంటున్న కొడుకు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దుర్గమ్మ సేవలో మంత్రి రోజా



మంత్రి రోజాకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు అందజేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 3, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది దసరా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను శుక్రవారం సత్కరించారు. ఆలయ ఇఓ కెఎస్ రామారావు, ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవిలు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఉత్సవాలు విజయవంతం చేయడానికి ఆయన చేసిన సహకారాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఇఓ మంత్రికి శ్రీ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదములను అందజేశారు. దుర్గమ్మ ఆలయంలో ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఓం టర్నింగ్ వద్ద వున్న ప్రసాదాల కౌంటర్‌ను ఇఓ తనిఖీ చేశారు. అలాగే చైర్మన్ కర్నాటి రాంబాబు శానిటేషన్ పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. శుక్రవారం దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి వి శ్రీనివాస్ సతీసమేతంగా దర్శించుకున్నారు. అలాగే రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా, మాజీ ప్రిన్సిపల్ సెక్రటరి ఎల్‌వి సుబ్రహ్మణ్యం దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా శ్రీ అమ్మవారి చిత్రపటం .



వరుణ్‌రాజ్ పుచ్ఛా (ఫైల్)

# దాడి నివేదికలు కలవరానికి గురిచేశాయి

## ఖమ్మం విద్యార్థి పరిస్థితిపై అమెరికా స్పందన

**వాషింగ్టన్, నవంబరు 3:** తమ దేశంలో భారత విద్యార్థిపై జరిగిన దాడి పట్ల అమెరికా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అతడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ విభాగం ప్రతినిధి మీడియాతో మాట్లాడారు. అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలోని ఓ విశ్వవిద్యాలయంలో ఖమ్మం జిల్లా మామిళ్లగూడేనికి చెందిన పుచ్ఛా వరుణ్‌రాజ్ ఎంఎస్ చదువుతూ పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. మంగళవారం జిమ్ నుంచి ఇంటికి వెళ్తుండగా ఒక దుండగుడు కత్తితో కణతపై పొడిచాడు. మంగళవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

ఈ ఘటనలపై వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని వరుణ్‌ను ఆసుపత్రికి తరలించారు. లూథరన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు ఇంకా కోమాలోనే ఉన్నాడు. లైఫ్ సపోర్టుపై ఉంచి చికిత్స అందిస్తున్నారు. తీవ్రమైన నరాల బలహీనత ఏర్పడి ఎడమవైపు పాక్షిక వైకల్యం బారినపడే అవకాశం ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా విదేశాంగ ప్రతినిధి మాట్లాడుతూ, 'భారత విద్యార్థి వరుణ్‌రాజ్ పుచ్ఛాపై జరిగిన క్రూరమైన దాడి ఘటన నివేదికలు తీవ్రంగా కలవరపెడుతున్నాయి.

# నామినేషన్ వేస్తాం.. మంచి ముహూర్తం చెప్పండి!

**జ్యోతిష్కుల వద్దకు అభ్యర్థుల పరుగు**

**9న దివ్యమైన ముహూర్తం,**

**భారీ సంఖ్యలో నామినేషన్లకు ఏర్పాట్లు**

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కీలక ఘట్టానికి తెరలేచింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 10న చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవు తున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి ఖరారైన అభ్యర్థులు సెంటిమెంట్‌ను సైతం పాలో అవుతున్నారు. మంచి ముహూర్తం చూసుకుని నామినేషన్ వేస్తే తమ గెలుపు ఖాయమనే విశ్వాసంతో ఆ తేదీ కోసం పంతుళ్ల వద్దకు పరుగులు పెడుతున్నారు.

తమకు తెలిసిన పంతుళ్ల వద్దకు వెళ్లి పంచాంగం ప్రకారం తమ పేరు మీద ఏ రోజు ముహూర్త బలం బాగుందో అడిగి తెలుసుకుంటున్నారు. ఎన్నికలలో విజయం సాధించడానికి ఈ వారం రోజుల్లో ఏరోజు ముహూర్తం బాగుందో తెలుసుకోవడానికి జ్యోతిష్యుల వద్దకు క్యూకడుతున్నారు. వారి సలహా మేరకు తిథి, వార, నక్షత్రం వంటివి అన్నీ కలిసే రోజు చూసుకుని ఆ రోజు నామినేషన్ వేయ డానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఈ క్రమంలో ఈ నెల 3, 6, 9 తేదీల్లో ఎక్కువగా ముహూర్తాలు బాగున్నాయని జ్యోతిష్యులు పేర్కొంటున్నారు. మిగతా రోజుల్లోనూ కొంత వరకు బాగున్నప్పటికీ ఈ మూడు రోజుల్లో ముహూర్త బలం విశేషంగా ఉందని చెబుతు న్నారు. ఇందులో భాగంగా నామి నేషన్ల స్వీకరణ తొలి రోజయిన శుక్రవారం కొందరు నామినేషన్లు దాఖ లు చేశారు. 6వ తేదీ ఉదయం 10.40 గంటల నుంచి మధ్యాహ్నం 2.16 వరకు, 7వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు, 8వ తేదీ ఉదయం 10.11 గంటల నుంచి 3.16 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు మంచి ముహూర్తాలు ఉన్నట్లు వివరిస్తున్నారు. ఇక 9వ తేదీ, ఏకాదశి, ద్వాదశి రెండు తిథులు ఒకేరోజు వస్తు న్నాయనీ, వర్జ్యం కూడా లేని కారణంగా దివ్యమైన ముహూర్తం ఉందనీ, ఆరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3.16 వరకు నామినేషన్లు దాఖలు చేస్తే అభ్యర్థులకు శుభ ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు. అలాగే, 10వ తేదీ ఉదయం 9.16 గంటల నుండి మధ్యాహ్నం 2.51 వరకు శుభ ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష్కులు చెబుతున్నారు. దీంతో ఈనెల 9న నామినేషన్లు దాఖలు చేయడానికి పెద్ద ఎత్తున అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ సైతం నవంబర్ 9ననే నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. కాగా, నవంబర్ 15వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కానుంది. నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

# కాళేశ్వరంపై సిబిఐతో విచారణ జరిపించాలి

- 3 ప్రాజెక్టులను మరమ్మతు చేయించాలి
- రాష్ట్రపతికి లేఖ రాసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణంలో జరిగిన అక్రమాలను సిబిఐతో విచారణ జరుపాలని భారత రాష్ట్రపతికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి కుంగుబాటు అన్నారం బుంగ పడటం అంశాలను తెలంగాణ కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. కాళేశ్వరంలోని మూడు ప్రాజెక్టుల రిపేర్ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టాలని కోరారు. కేంద్రహోం శాఖ భద్రతపై దృష్టిసారించాలి. ప్రజలను అప్రమత్తం చేయాలని కాంగ్రెస్ కోరింది, ప్రజల భద్రతకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఏఐసిసి మెంబర్ ఎన్నికల సమన్వయ సంఘం కోఆర్డినేటర్ జి.నిరంజన్ ఫిర్యాదు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టుఏడవ నెంబర్ బ్లాక్‌లో 20నెంబర్ పిల్లరు ఏడు అడుగులు కుంగిపోయిన విషయం ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పునాదుల నుంచి తీసివేసి కొత్తది కట్టాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు కూడా నివేదించిన నివేదిక కూడా ఆయన ఉదహరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పరిధిలోని సరస్వతి బ్యారేజికి కూడా బుంగపడిన విషయం ఆయన రాష్ట్రపతికి తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరుపాలని ఆయన కోరారు. ప్రజల ఆర్థిక జీవితంపై కూడా ఈ ప్రాజెక్టు ప్రభావం చూపుతుందని నిరంజన్ తెలిపారు. ప్రాజెక్టు అక్రమాలు బయటకు రావాలంటే సిబిఐతో దర్యాప్తు ద్వారానే తెలుస్తుందని ద్రౌపదిముర్ముకు ఆయన లేఖలో పేర్కొన్నారు.

# 'చెత్త' పేరుకుపోయి కంపు కొడుతున్న మాచవరం గ్రామ పంచాయతీ

## రిలే నిరాహార దీక్ష చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ

**అంబాజీపేట,నవంబర్ 03, ప్రభాతవార్త:** గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు నానావస్థలు పడుతున్నారని,విపరీతంగా పెరిగిన దోమల కాటులో ప్రజలు రోగాల బారిన పడుతున్నా అధికారుల పట్టించుకోరా? అని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధికారులను నిలదీసారు.అంబాజీపేట మండలం మాచవరం గ్రామ పంచాయతీలో ఏడాదికాలంగా ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు విఫలమయ్యారని,దీని ఫలితంగా గ్రామంలో ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా చెత్త పేరుకుపోయిందన్నారు.డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించి గ్రామాన్ని శుభ్రం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షను శుక్రవారం చేపట్టారు.దీక్షా శిబిరానికి విచ్చేసిన ప్రభాకరరావు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆదాయం,జనాభాలో రెండవస్థానంలో ఉన్న మేజర్ పంచాయతీకి ఏర్పడిన డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించలేకపోతున్నారన్నారు.ముఖ్యంగా మూడు నెలల నుండి పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో గ్రామ కంపు కొట్టుకుపోతుందన్నారు.మురుగుకాల్వలు నిండిపోయి నీరు రహదారులపై రావడంతో పెరిగిన దోమలతో ప్రజలు



మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న కామన ప్రభాకరరావు

రోగాలపాలవుతున్నారన్నారు.దీక్షా శిబిరం నుండి జిల్లా పంచాయతీ అధికారిణితో ఫోన్‌లో మాట్లాడారు.మాచవరం గ్రామ పంచాయితీలో ఏర్పడిన 'చెత్త' సమస్యను వెంటనే పరిష్కరించాలని,లేనిచో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.హుటాహుటిన దీక్షా శిబిరానికి చేరుకున్న డిఎల్‌పీఓ పి.బొజ్జరాజు తక్షణమే పారిశుద్ధ్యం పనులు చేపట్టి చెత్తను తొలగిస్తామని కాంగ్రెస్‌పార్టీ నాయకులకు హామీనిచ్చారు.అనంతరం రిలే నిరాహారదీక్షను విరమించారు.అంతకుముందు దీక్షాదారులకు గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి,ఉప సర్పంచి సుంకర పేరయ్యానాయుడు,పాలకవర్గ సభ్యులు సంఘీబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబరు యార్లగడ్డ రవీంద్ర,ఏపీసీసీ ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు,ఏపీసీసీ జనరల్ సెక్రటరీలు ఎండీ.ఆరీఫ్,మాచవరపు శివన్నారాయణ,అయితాబత్తుల సుభాషిణి,మండల కార్యదర్శి ఆదుర్తి నారాయణమూర్తి,చిట్టాల జోగేశ్వరరావు,గెద్దం వెంకటేశ్వరరావు,ముషిణి లక్ష్మణరావు,ఎండీ.ఇస్మాయిల్, కొల్లి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి, చిత్రంలో టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ బిఎంఆర్ సార్థ కన్వెన్షన్ హాల్లో మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కిగౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని.. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ నాడు రూ.400 ఉన్న వంటగ్యాస్ సిలిండర్.. నేడు రూ. 1200కు చేరిందని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆం దోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సిలిండర్లు రూ.500కు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. అలాగే మహిళలు ఒక్క రూపాయి కూడా చెల్లించ కుండా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పి స్తుందని, ప్రతీ నెల రూ.2,500 ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. గతంలో 200 ఉన్న పింఛన్లు క్రమంగా రూ.4వేలు పెంచిందని, దానిని రూ.5వేలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. గతంలో కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన పింఛన్లు తప్ప బీఆర్ఎస్ కొత్తగా ఇచ్చిన పింఛన్లు ఏమి లేవని అన్నారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు అందజేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి తీరుతామని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక గ్రామాలు అభివృద్ధికి నోచు కోక సమస్యలతో అల్లాడుతున్నాయని, గతంలో ఇక్కడి గ్రామాలకు కేంద్ర పురస్కా రాలు అందాయని గుర్తు చేశారు. నేడు అదే గ్రామా లలో మౌలిక వసతులైన నీళ్లు, రోడ్లు, డ్రైనేజీ లేవని ఆరోపించారు. నాడు ఇందిరమ్మ పథకం కింద ఇచ్చిన ఇండ్లే తప్పు.. నేడు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచిన దాఖలా లు లేవని ఆరోపించారు. నీళ్లు, నిధులు, ఉద్యో గాల కోసం పోరాడిన తెలంగాణ.. కేసీఆర్ కుటుంబ పాలనలో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని, అత్యధిక మెజార్టీ అందిస్తారని ఆశిస్తున్నారన్నారు. ఇక్కడ ప్రజలతో తనకు అనేక సత్సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు.



ఘనంగా నిర్వహించిన రాజశ్యామల యాగంలో పూర్ణాహుతి దృశ్యం

# రాజశ్యామల యాగం పూర్తి

## ఘనగా సాగిన పూర్ణాహుతి

## పాల్గొన్న సిఎం కెసిఆర్ దంపతులు

## తెలంగాణకు మంచి జరగాలని కోరుకున్నామన్న స్వరూపానందేంద్రస్వామి

**మర్కుక్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం ముగిసింది. వైదిక నియమాలను అనుసరిస్తూ మూడు రోజులపాటు యాగాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం మహా పూర్ణాహుతితో యాగ క్రతువు పూర్తయ్యింది. తెలంగాణ ప్రజలందరినీ రాజశ్యామల అమ్మవారు అనుగ్రహించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ యాగాన్ని నిర్వహించారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు కెసిఆర్ అని ప్రశంసించారు. సశాస్త్రీయంగా యాగాన్ని పూర్తి చేశామని స్పష్టం చేశారు. ఈ యాగంతో తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అవుతుందని చెప్పారు. మహా పూర్ణాహుతి అనంతరం యాగంలో మంత్రించిన జలాలను కెసిఆర్ దంపతులపై చల్లారు. యాగ భస్మాన్ని కెసిఆర్ నుదుట దిద్దారు.

### వేదోక్తంగా మహా పూర్ణాహుతి

యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శుక్రవారం నర్తనకాళి అలంకరణలో దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచే రాజశ్యామల, సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్రాల హవనం ప్రారంభమైంది. పూర్ణాహుతి ముహూర్తసమయానికి నిర్దిష్ట సంఖ్యలో హవనాలను పూర్తి చేశారు. మహా పూర్ణాహుతిలో కెసిఆర్ దంపతులతోపాటు బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు. పూర్ణాహుతిలో వినియోగించే పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సమక్షంలో కెసిఆర్ దంపతులు పూజలు చేశారు. అష్టదిక్పాలకులకు ఆర్ఘ్యం సమర్పించారు.

# మేడిగడ్డ డ్యాం నిర్మాణంలో నిర్లక్ష్యం



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎంపి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. లక్ష్మణ్

## ప్లానింగ్, డిజైన్, నాణ్యత, నిర్వహణ లోపాల వల్లే కుంగిన ప్రాజెక్టు పిల్లర్లు

## ప్రజల జీవితాలతో ముడిపడిన బ్యారేజ్ ఇది : బిజెపి ఎంపి డా. లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** మేడిగడ్డ ప్రాజెక్టులో అడుగడుగునా లోపాలు కనిపిస్తున్నాయని, ప్లానింగ్, డిజైన్, నాణ్యతలేమి, నిర్వహణ లోపాల వల్లే పిల్లర్లు కుంగిపోయాయని ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లా దారు. మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ కేంద్రానికి నివేదిక ఇచ్చిందన్నారు. పునాది కింద ఇసుక కొట్టుకుపోయి పిల్లర్లు బలహీన పడ్డాయన్నారు. ఫౌండేషన్ మెటీరియల్ పటిష్టత తక్కువ ఉండటం వల్లే పిల్లర్ కుంగుబాటుకు మరో కారణం అన్నారు. బ్యారేజీ ప్లానింగ్, డిజైన్ సరిగ్గా లేకపోవడం వైఫల్యం అని నివేదికి చెప్పిందన్నారు. డ్యామ్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల బ్యారేజీ బలహీన పడిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ ఒక బ్లాకులో ఉత్పన్నమైన సమస్య మొత్తం బ్యారేజీకే ముప్పు తెచ్చిందన్నారు. సమస్య పరిష్కరించే వరకు మొత్తం బ్యారేజీని ఉపయోగించే అవకాశం లేదన్నారు. మొత్తం బ్లాకులను పునాదుల నుంచి తొలగించి తిరిగి నిర్మించాలని సూచించిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అధికారుల నుంచి 20 అంశాలపై కమిటీ సమాచారం కోరితే 12 అంశాలపై మాత్రమే సమాచారం ఇచ్చిందని, కమిటీ తన నివేదికలో పేర్కొందని లక్ష్మణ్ తెలిపారు. తెలుగు ప్రజల జీవితాలతో మేడిగడ్డ బ్యారేజీ ముడిపడి ఉందని, రూ.35వేల కోట్లతో ఉన్న వ్యయాన్ని కెసిఆర్ ప్రభుత్వం లక్ష కోట్లకు పెంచి నిర్మాణం చేపట్టారన్నారు. కాళేశ్వరంతో లక్ష ఎకరాల పంటకు నీరందిస్తామని కెసిఆర్ వారి మంత్రులతో చెప్పారన్నారు. డ్యాంకు ఏమైనా జరిగితే కట్టిన సంస్థనే బాధ్యత భరిస్తుందని గతంలో తెలిపారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించలేదని, గతంలో కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేశారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవితాలకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టాన్ని కలిగించే అంశం అన్నారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు ఉపయోగించే అవకాశం లేదని నివేదికలో లేదన్నారు. రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పేరు తెరమీదకు తీసుకుని వచ్చారన్నారు. మూడేళ్లలో కాళేశ్వరం అవినీతి కలలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుందన్నారు. ఇరిగేషన్ మంత్రి తన పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజల ముందు తన చెంపలు వాయించుకోవాలన్నారు.

# రాష్ట్రంలో 28వ తేదీ నుంచి మూడు రోజులు వైన్స్, బార్లు మూసివేత

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎన్నికల కమిషన్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు మూత పడనున్నాయి. ఈ నెల 28 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రం మొత్తం మద్యం దుకా ణాలు, బార్లు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో 28,29,30 తేదీల్లో మూడు రోజుల పాటు వైన్స్ షాపులు, బార్లు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ఈ చర్యలను ఉల్లంఘించి నట్లయితే చర్యలు తప్పవని స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీకి నవంబర్ 30న ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం నోటిఫికేషన్ విడుదలకావడంతో రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. పలువురు అభ్యర్థులు తొలి రోజే నామినేషన్లు దాఖలు చేశారు. నవంబర్ 10 వరకు రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చు. ఈనెల 13న నామినేషన్ల పరిశీలన చేపట్టనుండగా, 15వ తేదీన అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి చివరితేదీగా నిర్ణయించారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్

# తొలిరోజు నామినేషన్ వేసి బోణీచేసిన మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభం అయ్యింది. వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ తొలి రోజు రెండు సెట్లతో నామినేషన్ వేశారు. ముఖ్యనాయకులతో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ, తాను అధికారంలోకి రాగానే చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి రూ.300 కోట్ల విలువైన దాన కుంభకోణం బయటికి తీస్తానని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. దాన కుంభకోణంలో వచ్చిన డబ్బులు ఎక్కడ పెట్టాలో తెలియక వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు పంచి ఓటర్లను ప్రలోభపెడుతున్నారని ఆరోపించారు. కోళ్ల దాన కుంభకోణం చేసిన డబ్బులను వికారాబాద్‌లో ఖర్చుపెడుతున్నడని, ఎన్నికల తర్వాత ఎంపీ ఉండరని, స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ కనిపించడని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిస్తే సేవచేస్తాం... లేదంటే ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటామని కేసీఆర్ ఇదివరకే చెప్పారని, కేసీఆర్ ఎక్కడ పడుకున్నా..మా అధినాయకుడు రేవంత్‌రెడ్డి వదలడని అన్నారు.

# శబరిమలకు వెళ్లే భక్తులకు టిఎస్‌ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు వెళ్లే భక్తుల కోసం టీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది . అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ బస్సులు సమకూర్చనున్నట్లు ప్రకటించింది. ఈ సూపర్ లగ్జరీ బస్సుల్లో ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంట మనుషులు, సామాన్లు సర్దేందుకు ఓ వ్యక్తితో పాటు బస్సును బుక్ చేసిన గురుస్వామికి ఉచితంగా ప్రయాణించ డానికి అవకాశం కల్పించింది. సుశిక్షితులైన డ్రైవర్లతో, భద్రమైన ప్రయాణానికి టీఎస్ ఆర్టీసీ అవకాశం కల్పిస్తుందనీ, ఈ సూపర్ లగ్జరీ బస్సుల్లో టీవీ సౌకర్యం కూడా ఉందని పేర్కొంది. కాగా, శబరిమలకు ఒకటి కంటే ఎక్కువ బస్సులు బుక్ చేసిన గురుస్వామికి ఆ బస్సులపై రోజుకు రూ.300 కమీషన్ కూడా ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది.

# కర్ణాటకకు తెలంగాణ పత్తి రైతుల క్యూ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కర్ణాటకలో పత్తి ధరలు అధికంగా పలుకుతుండడంతో తెలంగాణలోని పలువురు రైతులు ఆ రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో పత్తి ధర తక్కువగా ఉండటంతో కర్నాటకకు తలిస్తున్నారు. రాయచూర్ తదితర ప్రాంతాల్లో పత్తి ధర క్వింటాలుకు 7,800 రూపాయల నుండి 8,200 రూపాయల వరకూ ధర పలుకు తోంది. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల రైతులు పత్తిని ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడే అమ్ముకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. కాగా పత్తి చేతికి రావడంతో రైతులు దాన్ని అమ్ముకునందుకు కాటన్, జిన్నింగ్ మిల్లులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు రేట్లు తగ్గించేశారు.

దసరా పండగ ముందు పత్తి ధర క్వింటాలుకు 7 వేల రూపాయల లోపే పలికింది. గత వారం రోజులుగా 7 వేల నుండి 7,200 రూపాయల వరకూ పత్తి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. తాజాగా క్వింటాలుకు మరో 170 రూపాయలు తగ్గించారని రైతులు వాపోతున్నారు. పెద్ద మొత్తంలో పంట దిగుబడి తగ్గడంతో గతం కన్నా పత్తి ధర పెరుగుతుందని ఆశించిన రైతులకు అంతకన్నా తక్కువ ధరలకు పడిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కర్నాటకకు పలువురు రైతులు పత్తిని తరించి అమ్ముకుంటున్నారు.

# ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జీల బదలీలు

## ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఇద్దరు జూనియర్ సివిల్ జడ్జీలను బదలీ చేస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న పి రవి ని మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా బదలీ చేశారు. అంతేగాక ఫస్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జువెనైల్ కోర్టు)గా అదనపు బాధ్యతలు నిర్వహించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. అక్కడ పని చేస్తున్న సి సంపత్‌ను మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జిగా బదలీ చేశారు. ఆయన కూడా ఫస్ట్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా (జువెనైల్ కోర్టు) అదనపు బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులో రిజిస్ట్రార్ సూచించారు.

# కాళేశ్వరం వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలి

## అన్నీ నేనే అనే సిఎం తీరుతోనే సమస్యలు

## అధికార దుర్వినియోగానికి ఈ ప్రాజెక్ట్ సాక్ష్యం

## రౌండ్‌టేబుల్ సమావేశంలో టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం, రిటైర్డ్ ఇంజనీర్లు



శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** కాళేశ్వరం వాస్తవాలను సిఎం కెసిఆర్ ప్రజలముందు పెట్టాలని లేదంటే తామే బయటపెడుతామని అన్నీ నేనే అన్న ముఖ్యమంత్రి తీరుతోనే ప్రాజెక్టు ల్లో సమస్యలు నెలకొన్నాయని టిజెస్ అధ్యక్షులు కోదండరాం, పలువురు రిటైర్డ్ ఇంజనీర్లు అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'కుంగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలకు పరిష్కార ఆర్గాలు ఏమిటీ? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావవేశం నిర్వహించారు. దీనికి కోదండరాంతోపాటు ప్రొఫెసర్ రమేష్‌రెడ్డి, రిటైర్డ్ ఇంజనీర్లు నర్సింహ్మారావు, రంగారెడ్డి, రఘుమారెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుడ్యాం సేఫ్టీ రిపోర్టును వెంటనే బయటపెట్టి ..ప్రాజెక్టు అద్భుతాలపై రాష్ట్ర ప్రభుత్వం తన ప్రగల్బాలు ఆపాలన్నారు. గిన్నీస్ రికార్డుల కోసమే ఈప్రాజెక్టు కట్టారని దీనిపై సమగ్ర విచారణ జరగాలన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, దేవాదుల ప్రాజెక్టులు ధృఢంగా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే ఎందుకు విమర్శలపాలువుతుందో సమాధానం చెప్పాలని కోదండరాం ప్రశ్నించారు. రిటైర్డ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రారంభించి నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటివరకు పరిశీలన చేయలేదన్నారు. దీనిపై రెక్టిఫికేషన్ చేయించాలని వాటర్‌ఫ్లో కంటీన్యూటీ ఉన్నచోటే బ్యారేజీ నిర్మించాలన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ రఘుమారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు సర్వేనే సరిగ్గా చేయలేదని అనవసరంగా ఎల్అండ్‌టి నిందించడం తగదన్నారు. ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ఎందుకు కట్టారో సిఎం సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంప్రాజెక్టు రికార్డులు సీజ్‌చేసి బాధ్యులైన ఇంజనీర్లు, అధికారులను జైల్లో పెట్టాలని డివమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, విజయ సారథిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోడీ బిసిలకు ఏ న్యాయమూ చేయలేదు

## కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి బిసిలకు ఏం న్యాయం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సోనియాగాంధీ బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఐఐటి, ఐఐఎంల రిజర్వేషన్‌లలో వేలాది మందికి లబ్ది జరిగిందన్నారు. రాహుల్‌గాంధీ బిసిలకు న్యాయం చేయాలని లేఖ రావారు. కుల, గణణ చేయాలని రాహుల్‌గాంధీ లేఖలో పేర్కొన్నారు. బిజెపి బిసి సిఎం అన్నారు. బిసి గర్జన అంటున్నారు. బిసిలకు ఇంత కాలం న్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కటే బిసిలకు న్యాయం చేస్తుందన్నారు. కేవలం ఓట్ల కోసమే బిజెపి బిసి జపం చేస్తుందన్నారు. బిసిలు బిజెపిని ఎన్నడూ నమ్మడం లేదన్నారు.

# సిఎమ్మార్ ధాన్యం 1,190 బస్తాల అక్రమ రవాణా

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి కర్నాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న సిఎమ్మార్ ధాన్యాన్ని అధికారులు పట్టుకు న్నారు. రాష్ట్రంలోని వనపర్తి నుండి కర్నాటకలోని రాయచూర్‌కు లారీల్లో 1,190 బస్తాల సిఎమ్మార్ ధాన్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో అధికారులు దాడులు జరిపి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వనపర్తి జిల్లాలోని చిట్యాల వద్ద ఒక కోళ్ల ఫారంలో నిల్వ ఉంచిన సిఎమ్మార్ ధాన్యాన్ని ఒక లారీలో 565 బస్తాలు, మరో లారీలో 625 బస్తాలు వేసుకుని రాయచూర్‌కు తరలిస్తున్నారు. ఈ ధాన్యాన్ని ప్రభుత్వ బస్తాల్లో నింపి అక్రమ రవాణా చేస్తున్నారు. ఒక రైస్ మిల్లులో ఈ ధాన్యాన్ని దళారి ఒకరు కొనుగోలు చేసి మరో వ్యక్తికి వాటిని విక్రయించారు. ఈ నేపథ్యంలో వాటిని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు.

# మేడారం జాతరకు చురుకుగా ఏర్పాట్లు

## రూ.75 కోట్లతో ప్రతిపాదనలు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఏర్పాటు జరుగుతున్నాయి. ఈ జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు అందాయి. గత ఏడాది కూడా మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే వచ్చే జాతరకు సంబంధించి మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఈ మొత్తం అవసరమని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించింది. భక్తులకు తాగు నీరు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిమిత్తం అత్యధికంగా 14.74 కోట్ల రూపాయలు, శాంతి భద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచేందుకు 10.50 కోట్ల రూపాయలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగానికి 8.28 కోట్ల రూపాయలు, జిల్లా పంచాయితీ అధికారి 7.85 కోట్ల రూపాయలు, నీటి పారుదల శాఖ 6.11 కోట్ల రూపాయలు, రెవెన్యూ 5.25 కోట్ల రూపాయలు పంచాయితీరాజ్ శాఖ 4.35 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ నుండి 4 కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల వాఖ నుండి 2.80 కోట్ల రూపాయలు, ఆర్టీసీ 2.25 కోట్ల రూపాయలు, రెవెన్యూ శాఖ 1.50 కోట్ల రూపాయలు, వైద్య, ఆరోగ్య శాఖ 1 కోటి రూపాయలు, సమాచార, పౌరసంబంధాల శాఖ 50 లక్షల రూపాయలు, పర్యాటక శాఖ 50 లక్షల రూపాయలు, పశు సంవర్ధక శాఖ 30 లక్షల రూపాయలు, మత్స్య శాఖ 24 లక్షల రూపాయలు, ఐసిడిఎస్ 23 లక్షల రూపాయలు, అగ్నిమాపక శాఖ 20 లక్షల రూపాయలు, అటవీ శాఖ 20 లక్షల రూపాయలు, ఎక్సైజ్ శాఖ 20 లక్షల రూపాయలను ప్రతిపాదించాయి.

# యాసంగి విత్తన రాయితీలకు మంగళం

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తనాలకు ఇచ్చే రాయితీలకు వ్యవసాయ శాఖ మంగళం పాడింది. దీంతో రానున్న యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమించనుంది. రానున్న యాసంగి సీజనులో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తివేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# నకిలీ ఆలూ విత్తనాలతో నష్టపోయిన రైతులు

## బాధ్యత తమది కాదంటున్న వ్యవసాయ, ఉద్యాన అధికారులు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ విత్తనాలతో పలువురు రైతులు నష్టపోయారు. స్వల్పకాలిక పంట, నీటి తడులు అంతగా అవసరం ఉండకపోవడంతో తెలంగాణలోని పలు ప్రాంతాల రైతులు ఆలుగడ్డను సాగు చేసేందుకు మొగ్గు చూపారు. ఇందులో భాగంగా మెదక్ తదితర జిల్లాల్లో పలువురు రైతులు ఆలుగడ్డను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్జనపరులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టారు. సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలం పరిధిలోని పలువురు ఆలుగడ్డ సాగు చేస్తున్న రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయారు. విత్తనాలు వేసి నెలలు గడుస్తున్నా ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు అయితే ఆలుగడ్డ విత్తనాలతో ప్రయోజనం కనిపించక ఆ భూములను దున్నివేస్తున్నారు. ఆలుగడ్డ విత్తనాలు వేయడానికి ఎకరానికి సుమారు 35 వేల రూపాయల వరకూ ఖర్చు పెట్టిన రైతుల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా తయారైంది. కొందరు రైతులు అధికారులకు ఫిర్యాదు చేస్తే వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు తమకు సంబంధం లేదంటే తమకు ఏం సంబంధమని రెండు శాఖల అధికారులు ఒకరిపై ఒకరు నెపం వేసుకుని తప్పించుకుంటున్నట్లు రైతులు విమర్శిస్తున్నారు. ఆలుగడ్డ సాగు తమ పరిధిలోకి రాదని, హార్టికల్చర్ పరిధి లోకి వస్తుం దని, సంబంధిత అధికారులను సంప్రదించాలని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ఇదే విషయంపై ఆలుగడ్డ విత్తనాలను తాము సరఫరా చేయలేదని అంటున్నారు. ఆలుగడ్డ విత్తనాల పరిశీలన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉంటుందని చెబుతున్నారు. దీంతో నకిలీ విత్తనాలపై పట్టిం చుకునే దిక్కులేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

# రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న ఘనత ప్రధాన పార్టీలదే

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 3, ప్రభాతవార్త:** ప్రజాసేవ చేసే వారికి టిక్కెట్లు ఇవ్వకుండా కేవలం డబ్బు ఉన్న వ్యాపారులకు, కబ్జాదారులకు టిక్కెట్లు ఇచ్చి, నేటి రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న ఘనత మన ప్రధాన పార్టీలదేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం దోమలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఏనాడూ ప్రజలకు సేవ చేయని నాయకులకు టిక్కెట్లు ఇచ్చారు కానీ సామాజిక ఉద్యమకారులకు, మేధా వులకు టిక్కెట్లు ఏ రాజకీయ పార్టీ కూడా ఇవ్వ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మొదటి నుండి బీసీలకు 60 టిక్కెట్లు ఇవ్వాలని, బీసీ ముఖ్య మంత్రిని చేయాలని మేము పోరాడుతూ ఉంటే ఒక్క బీజేపీ తప్ప మిగతా ఏ పార్టీ కూడా బీసీ లకు న్యాయం చేయలేదని ధ్వజమెత్తారు.

రా బోయే ఎన్నికలలో ఏపార్టీకి మద్దతు ఇవ్వాలి, ఏ పార్టీని గెలిపించాలి, రాజకీయాలను ఎలా ప్రక్షా ళన చేయాలి అనే అంశాలపై ఈ నెల 5వతేదీ హైదరాబాద్‌లోని హోటల్ అశోకాలో బీసీల రాజకీయ మేధోమథనం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ఒకే పవర్ ఎక్స్ఛేంజీ, ఒకే రేటు

## సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీకి కేంద్రం సూచన

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** దేశంలోని ఒకే పవర్ ఎక్స్ఛేంజీ, ఒక్కటే రేటు ఉండేలా చర్యలు తీసుకోవాలిన కేంద్రం సూచించింది. ఇందుకుగాను పవర్ ఎక్స్ఛేంజీలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ (సిఇఆర్‌సి)కి కేంద్రం సూచించింది. లదేశంలోని అన్ని ప్రాంతాలు ఇప్పటికే కలిసి ఉన్నాయని, ఇప్పటికే ఒకే మార్కెట్, ఒకే ధర ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్ఛేంజీలను కూడా కలపాల్సి న అవసరం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలోని బహుళ పవర్ ఎక్స్ఛేంజీలను కలిపే ప్రక్రియను ప్రారంభించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

ఇది ట్రేడింగ్ ఫ్లాట్ ఫారమ్‌ల వద్ద విద్యుత్ ధర ఆవిష్కరణలో ఏకరూపతను నిర్ధారించడానికి ప్రయత్నించే విధానానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం దేశంలో మూడు పవర్ ఎక్స్ఛేంజీలు ఉన్నాయి.

వీటిలో ఇండియన్ ఎలక్ట్రిసిటీ ఎక్స్ఛేంజ్ (ఐఇఎక్స్), పవర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (పిఎక్స్ఐఎల్), హిందుస్తాన్ పవర్ ఎక్స్ఛేంజ్ (హెచ్‌పిఎక్స్) ఉన్నాయి. ప్రస్తుతం ప్రతీ ఎక్స్ఛేంజీలో రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన కొనుగోలుదారులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన (జెన్‌కో) విక్రేతలు కరెంటుకు సంబంధించిన లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. అంతేకాకుండా వేటికవే వివిధ రేట్లకు విద్యుత్‌ను విక్రయిస్తున్నాయి.

కొన్ని ఎక్కువ, మరికొన్ని తక్కువ ఇలా ఒక రేటు లేకుండా విద్యుత్ విక్రయాలు చేస్తున్నాయి. ఈ పవర్ ఎక్స్ఛేంజీలన్నింటినీ ఒకే చోటకు చేర్చడం ద్వారా విద్యుత్ ధరలు ఒకే రీతిన ఉంటాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు.

# నెదర్లాండ్స్‌పై అఫ్ఘాన్ గెలుపు




## 7 వికెట్లతేడాతో ఘన విజయం
## పాయింట్ల పట్టికలో 5స్థానానికి చేరిక
## పాకిస్థాన్ సెమీస్ ఆశలకు గండి

**లక్నో :** వన్డేవరల్డ్‌కప్‌లో సంచలన ఫలితాలు సాధిస్తున్న అఫ్ఘనిస్థాన్ క్రికెట్‌జట్టు ఈమెగా టోర్నిలో నాలుగు మ్యాచ్ గెలిచింది. శుక్రవారం లక్నో ఏకనా స్టేడియం వేదికగా నెదర్లాండ్‌తో ముగిసిన 34వ లీగ్ మ్యాచ్‌లో అఫ్ఘాన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుని తమ జైత్రయాత్రను కొనసాగించింది. తొలుత నెదర్లాండ్ 179 పరుగులకే కట్టడి చేసిన అఫ్ఘాన్‌జట్టు ..అనంతరం లక్ష్యాన్ని 31.3ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. దీంతో 7వికెట్ల తేడాతో నెదర్లాండ్‌పై విజయం సాధించింది. ఈవిజయంతో అఫ్ఘాన్ ..పాకిస్థాన్ సెమీస్ ఆశలకు గండికొట్టింది. పాయింట్ల పట్టికలో అఫ్ఘానిస్థాన్ జట్టు ..ఆస్ట్రేలియా ,న్యూజిలాండ్‌తో కలిసి (8) పాయింట్లతో సమానంగా ఉండటం విశేషం. కాగా స్వల్పఛేదనలో బరిలోకి దిగిన అఫ్ఘాన్‌జట్టు ఆరో ఓవర్లోనే వికెట్ కోల్పోయింది. ఈటోర్నిలో వరుసగా విఫలమవుతున్న వికెట్ కీపర్ బ్యాటర్ రెహ్మాతుల్లా గుర్బాజ్ (10) మరోసారి నిరాశపరిచాడు. వన్‌డౌన్ వచ్చిన ఇబ్రహీం జద్రాన్ (20) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. 55పరుగులకే రెండు వికెట్లు కోల్పోయినా ఆఫ్ఘాన్ బెదరలేదు. వరల్డ్‌కప్‌లో నిలకడగా ఆడుతున్న రెహ్మాత్‌షా ..(54బంతుల్లో 52, 8ఫోర్లు) మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిది (64బంతుల్లో 56 నాటౌట్, 6ఫోర్లు)తో కలిసి మూడో వికెట్‌కు 77 బంతుల్లోనే 74 పరుగులు జోడించాడు. ఈఇద్దరూ ఆఫ్ఘాన్ విజయాన్ని ఖాయం చేశారు. అర్ధ సెంచరీ చేశాక రెహ్మాత్ షా నిష్క్రమించినా హష్మతుల్లా ..ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్ జాయ్ (28బంతుల్లో 31నాటౌట్ )తో కలిసి లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ ఇరువురూ కలిసి నాలుగో వికెట్ నష్టానికి అజేయంగా 52 పరుగుల జోడించారు.

**పాక్‌కు కష్టమే ..**

నెదర్లాండ్స్‌ను ఓడించిన తర్వాత ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అఫ్ఘానిస్థాన్ ..ఏడుమ్యాచ్‌లలో నాలుగు మ్యాచ్‌లు విజయాలు సాధించి 8పాయింటన్లతో ఐదోస్థానంలో ఉంది. మూడు,నాలుగో స్థానాల్లో ఉన్న అసీస్ ,కివీస్ ఖాతాలో కూడా 8పాయింట్లే ఉన్నా నెట్‌రన్‌రేట్ మెరుగ్గా ఉండటంతో ఆరెండు జట్లు టాప్3,4లో నిలిచాయి. అయితే సెమీస్ చేరాలంటే పాకిస్థాన్ తాము తర్వాత ఆడబోయే న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌జట్లను ఓడించాలి. అంతేగాక ఆఫ్గానిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలు తాము తర్వాత ఆడబోయే మ్యాచ్‌లలో ఓడాలి. ఇదే సమయంలో సెమీస్ చేరడానికి ఆఫ్గాన్‌కు అవకాశం ఉంది. ఆజట్టు ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా ,సౌతాఫ్రికాతో మ్యాచ్‌లలో కూడా ఇదే జోరు కొనసాగించి విజయాలు సాధిస్తే ఆజట్టు క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయం లిఖించడం పెద్దకష్టమేమీ కాదు.




## కోల్‌కతా చేరుకున్న టీమిండియా
### రేపు దక్షిణాఫ్రికాతో రసవత్తర పోరు

**కోల్‌కతా:** వన్డే ప్రంచకప్‌లో వరుసవిజయాలతో దూసుకుకుపోతున్న టీమిండియా ..మరోరసవత్తర పోరుకు సిద్ధమైంది. ఈమెగా టోర్నిలోభాగంగా ఆదివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది. ఈమ్యాచ్‌కోసం భారత జట్టు శుక్రవారం కోల్‌కతా చేరుకుంది. దీంతో ఎయిర్‌పోర్టువద్ద రోహిత్ సేనకు ఘన స్వాగతం లభించింది. బెంగాల్ గడ్డపై అడుగుపెట్టిన టీమిండియా శనివారం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొననుంది. కాగా ఇప్పటికే ఈమెగా ఈవెంట్‌లో ఆడిన 7మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన భారతజట్టు ..సెమీఫైనల్‌లో అడుగు పెట్టింది. భారత్ తన చివరి మ్యాచ్‌లో 302 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది.

## చరిత్ర సృష్టించిన నేపాల్ జట్టు
### 2024 టీ20 వరల్డ్‌కప్‌కు అర్హత

**న్యూఢిల్లీ:** ఓవైపు హోరాహోరిగా వరల్డ్‌కప్ పోరు జరుగుతుంటే ..మరోవైపు నేపాల్ క్రికెట్ జట్టు సంచలనం సృష్టించింది. ప్రపంచకప్‌లో ఆడాలనే తన కలను సాకారం చేసుకుంది. అమెరికా, వెస్టిండిస్‌లు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న 2024 టీ20 ప్రపంచకప్ అర్హత సాధించింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన యుఏఈ 134 పరుగులు చేయగా ..నేపాల్ 2 వికెట్లు కోల్పోయి మరో 17బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. నేపాల్ బ్యాటర్లలో అసిఫ్ షేక్ (64నాటౌట్) హాఫ్ సెంచరీ చేయగా..ఆజట్టు కెప్టెన్ రోహిత్ పాడేల్ (34) పర్వాలేదనిపించాడు. మరోమ్యాచ్‌లో బెహ్రాయిన్‌పై 10వికెట్ల తేడాతో విజయం సాధించిన ఒమన్‌సైతం 2024 వరల్డ్‌కప్‌కు అర్హత సాధించింది.

## పసిపిల్లలు చనిపోతున్నారు.. మౌనమెందుకు?



### ఇజ్రాయెల్ -హమాస్ ఘర్షణపై ఇర్ఫాన్ పఠాన్

**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్ -హమాస్ మధ్య జరగుతున్న భీకర ఘర్షణతో గాజా ప్రాంతంలో అమాక ప్రజల జీవితం ఛిద్రమవుతుంది. చిన్నారులతో సహా వేలల్లో ప్రజలకు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ దాడుల వలన్ల పౌరులు మృతి చెందడాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖులు ఖండిస్తున్నారు. తాజాగా భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. " ప్రతిరోజు గాజాలో పదేళ్లలోపు ఎందరో అమాయకపు చిన్నారులు అసలువులు బాస్తున్నారు. ఈసమయంలో ప్రపంచం మౌనం వహిస్తుంది. ఒక క్రీడాకారుడిగా నేను నా గళాన్ని వినిపించగలను. స్పృహ మరిచి చేస్తున్న ఈహత్యలను ఆపేందుకు ప్రపంచ నేతలంతా ఏకం కావడానికి ఇదే సరైన సమయం " అని ఇర్ఫాన్ సామాజజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టి దాన్ని ఐరాస(యుఎన్)ను ట్యాగ్ చేశారు. ఇదివరకు భారత టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా కూడా గాజాలోని మరణాలపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా మీఅభిప్రాయం ఏదైనా సరే..గాజా నీరు, కరెంట్, ఆహారం అందక అల్లాడిపోతున్న ప్రజల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని అభ్యర్థించార

## ఐపిఎల్ 2024 వేలానికి ముహూర్తం ఖరారు
### డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా వేలం

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024 సీజన్‌కు సంబంధించిన మినీ వేలానికి ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా క్యాష్‌రిచ్ లీగ్ వేలం జరగనుంది. అదేవిధంగా ఈవెంట్‌లో భాగమయ్యే మొత్తం 10ఐపిఎల్ ఫ్రాంఛైజీలు తమ రిటైన్ ,విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాను నవంబర్ 26 నాటికి ఐపిఎల్ కమిటీకి సమర్పించాలి. కాగా ఐపిఎల్ వేలం భారత్‌లో కాకుండా బయట దేశంలో జరగడం ఇదే తొలిసారి. కాగా ఈసారి వేలం ఒక్కో ఫ్రాంచైజీ విలువ రూ.95కోట్లుగా ఉంది. ఇప్పుడు రూ.5కోట్లు పెరిగితే ఒక్కో ఫ్రాంఛైజీ 100కోట్ల మొత్తాన్ని కలిగి ఉంటుంది.



## శ్రీలంకలో యుపిఐ సర్వీస్!: నిర్మలా సీతారామన్

**కొలంబో, నవంబరు 3:** శ్రీలంకలో యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) త్వరలో ప్రారంభం అవుతోందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. శ్రీలంకలో మూడు రోజుల పర్యటనలో ఉన్న ఆమె, ఒక కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. భారత్ డిజిటల్ చెల్లింపు ప్రమాణీకరణ యుపిఐ పరిధి విదేశాలలో కూడా నిరంతరం పెరుగుతుండడం విశేషం. అనేక దేశాలు ఈ చెల్లింపు విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇప్పుడు దీనికి త్వరలో శ్రీలంక పేరు కూడా చేరబోతోంది. భారతదేశంతో పాటు మొత్తం ప్రపంచంలో యుపిఐ ఆధిపత్యం చాలా వేగంగా పెరుగుతోంది. ఈ చెల్లింపు వ్యవస్థ భారతదేశంలో గొప్ప విజయాన్ని సాధించిన తర్వాత, ఇప్పుడు పొరుగు దేశం శ్రీలంక కూడా దీనిని అనుసరించబోతోంది. భారతీయ తమిళులు శ్రీలంకకు వచ్చి 200 యేళ్ల పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఇందులో త్వంలో శ్రీలంకలో యుపిఐని ప్రారంభిస్తామని చెప్పారు. రెండు దేశాల మధ్య పెరుగుతున్న కనెక్టివిటీతో మేము అనేక ఇబ్బందులను



అధిగమించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలుగుతామని తెలిపారు. భారత దేశం శ్రీలంకకు కష్టసమయాల్లో సహాయం చేసిందని, దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి భారతదేశం 4 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. కష్టకాలంలో శ్రీలంకకు ఆర్థిక సాయం అందించిన తొలి దేశం భారతే అని నిర్మలా అన్నారు. భారతదేశంలో యునిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ వినియోగం గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా పెరిగింది. దీని తర్వాత అనేక ఇతర దేశాలు కూడా ఈ డిజిటల్ చెల్లింపు సాంకేతికతపై తమ ఆసక్తిని చూపించాయి. శ్రీలంకతో పాటు ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలు కూడా ఈ టెక్నాలజీని ఆమోదించాయి. ఫిబ్రవరి 2023లో, ఈ చెల్లింపు వ్యవస్థకు సంబంధించిన ఒప్పందంపై సింగపూర్ సంతకం చేసింది. దీని తర్వాత ఇప్పుడు మీరు సింగపూర్ నుంచి భారతదేశానికి క్యూఆర్ కోడ్, మొబైల్ నంబర్ ద్వారా మాత్రమే డబ్బు లావాదేవీలు చేయవచ్చు.

## వాడని ఫోన్ నంబరు 3 నెలల తర్వాతే వేరొకరికి: ట్రాయ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** డీయాక్టివేట్, రద్దు చేసుకున్న మొబైల్ నంబర్లను కనీసం 90 రోజుల తర్వాతే వేరొకరికి కేటాయిస్తామని టెలికం నియంత్రన సంస్థ ట్రాయ్ సుప్రీంకోర్టుకు తెలిపింది. వ్యక్తుల డేటా గోప్యతను దృష్టిలో పెట్టుకుని కొత్త వ్యక్తులకు నంబర్‌ను కేటాయించే విషయంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. రద్దైన డీయాక్టివేట్ అయిన నంబర్ల విషయంలో సుప్రీంకోర్టులో దాఖలైన ఓ పిటిషన్‌పై ఈ మేరకు సమాధానం ఇచ్చింది. చాలా మంది తమ ఫోన్ నంబర్లను వినియోగించకుండా వదిలేస్తుంటారు. దీంతో అవి కొన్నాళ్లకు డీయాక్టివేట్ అయిపోతాయి. మరికొందరు ఎక్కువ నంబర్లు ఉన్నప్పుడు నంబర్లను రద్దు చేసుకుంటూ ఉంటారు. ఇలా రద్దైన నంబర్లు కొన్నాళ్ల తర్వాత వేరొకరికి కేటాయిస్తారు. ఇలా చేయడం వల్ల ఆ నంబర్ వాడిన వ్యక్తి డేటా దుర్వినియోగానికి గురయ్యే అవకాశం ఉందంటూ 2021లో సుప్రీంకోర్టులో ఓ రిట్ పిటిషన్ దాఖలైంది. వాట్సప్ అకౌంట్ ఇన్ఫర్మేషన్ సహా వ్యక్తుల పర్సనల్ డేటా ప్రమాదంలో పడే అవకాశం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. ఫోన్ నంబర్ల రీసైక్లింగ్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై ట్రాయ్ తన స్పందనను తెలియచేసింది. మునుపటి చందాదారుడి గోప్యతకు భంగం వాటిల్లకుండా ఉండేందుకే 90 రోజుల వ్యవధిని పాటిస్తున్నామని ట్రాయ్ తెలియచేసింది. సబ్‌స్క్రైబర్లు సైతం తన స్పందనను కోర్టుకు తెలియచేసింది. ఇలాంటి సందర్భాల్లో డేటా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అకౌంట్ ఇన్-యాక్టివిటీని తాము పరిశీలిస్తామని, ఒకవేళ 45 రోజుల కంటే ఎక్కువ రోజుల పాటు ఇన్-యాక్టివ్ మోడల్‌లో ఉండి, ఆ తర్వాత కొత్త డివైజ్‌లో యాక్టివేట్ అయితే అందులోని డేటా మొత్తం ఆటోమేటిక్‌గా తొలగిపోతుందని వాట్సప్ పేర్కొంది. దీని వల్ల వ్యక్తుల డేటా అక్రమార్కుల చేతిలో దుర్వినియోగం కాకుండా ఉంటుందని తెలిపింది.



## ఇఎస్‌ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ షురూ

**ముంబై, నవంబరు 3:** ఇఎస్‌ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఈ ఐపిఒ నవంబరు 7 మంగళవారంతో ముగుస్తుంది. ఇఎస్‌ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరు ప్రైస్‌ను రూ.57నుంచి రూ.60 వరకు నిర్ణయించారు. ఇఎస్‌ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు లాట్ పరిమాణం 250 ఈక్విటీ షేర్లుగా ఉన్నాయి. ఇఎఫ్‌ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ ఇష్యూలో 50శాతం కంటేఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం రిజర్వ్ చేసింది. ఎంప్లాయి రిజర్వ్ పోర్షన్‌లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ.5 తగ్గింపు అందిస్తారు. నవంబరు 2, గురువారం ఇఎఫ్‌ఎఫ్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ యాంకర్ పెట్టుబడిదారుల నుంచి రూ.135.15 కోట్లను సేకరించింది. ఒక్కో షేరుకు రూ.60 చొప్పున 2,25,24,998 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ ఎక్స్ఛేంజీలకు తెలియచేసింది. బిఎన్‌పి పరిబాస్ ఆర్బిట్రేజ్, కాప్తాల్ మారిషస్, ఫౌండర్స్ కలెక్టివ్ ఫండ్, ఎసిఎం గ్లోబల్ విసిసి ఫండ్, కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్, ఎడెల్వీస్ టోక్యో లైఫ్ ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్‌బిఐ జనరల్ లైఫ్ ఇన్సూరెన్స్, అనంత కేపిటల్ వెంచర్స్, ఆల్కెమ్, విసిసి యాంకర్ పెట్టుబడిదారులుగా ఉన్నారు. ఇఎస్‌ఎఫ్ బ్యాంకు ఐపిఒలో కంపెనీ రూ.390.7 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేసింది. ముగ్గురు షేర్‌హోల్డర్‌ల ద్వారా రూ.72.3కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ఆఫర్-ఫర్-సేల్ (ఒఎఫ్ఎస్) ఉంటుంది. ఐపిఒ నుంచి రూ.463 కోట్లను సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఒఎఫ్ఎస్‌లో ప్రమోటర్ ఇఎస్‌ఎఫ్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ రూ.49.26 కోట్ల విలువైన షేర్లను విక్రయిస్తాయి. అయితే పిఎన్‌బి మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.23.04 కోట్ల విలువైన షేర్లను విక్రయంచనున్నాయి.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసింది. బిఎస్ఇ సెన్సెక్స్ 282 పాయింట్లు లాభపడి 64,363 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 97 పాయింట్లు పెరిగి 19,230 పాయింట్ల వద్ద నిలిచింది. ముడి చమురు అధిక అస్థిరతను చవిచూడడంతో యుఎస్ డాలర్ ఇండెక్స్, బాండ్ ఈల్డ్‌లు రెండింటిలో లాభాలను పరిమితం చేయడంతో అంతర్జాతీయ మార్కెట్లు కోలుకున్నాయి. యుఎస్ ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్స్ రాకపోయేసరికి డాలర్ ఇండెక్స్, యుఎస్ 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్‌లు రెండింటిలో లాభాలను పరిమితం చేయడంతో అంతర్జాతీయమార్కెట్లు కోలుకున్నాయి. యుఎస్ ఫెడ్ నుంచి ఎలాంటి కామెంట్స్ రాకపోయేసరికి డాలర్ ఇండెక్స్, డాలర్ ఇండెక్స్ 106మార్కుల దిగువకు పడిపోయింది. యుఎస్ 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్‌లు కూడా 4.70శాతం దిగువకు పడిపోయాయి. మరోవైపు బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ కూడా వడ్డీరేట్లను మార్చలేదు. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో టైటాన్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ ఎన్, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్



యూనిలీవర్, ఐటిసి, పవర్‌గ్రిడ్, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టాల్లో ముగిసాయి.

సెప్టెంబరు త్రైమాసికంలో జొమాటో వరుసగా రెండవ త్రైమాసిక నికర లాభం రూ.36 కోట్ల వద్ద నమోదుచేసింది. అదే సమయంలో ఆదాయం 71శాతం పెరిగి రూ.2,848 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం విస్తృత ఇ-కామర్స్ రంగం అధిక ద్రవ్యోల్బణం, మ్యూట్ డిమాండ్ ఒత్తిడితో కొట్టుమిట్టాడుతోంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో జొమాటో రూ.302 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేయగా, దాని ఆదాయాలు రూ.1,661 కోట్లుగా ఉన్నాయి. శుక్రవారం జొమాటో 9 శాతానికిపైగా పెరిగి రూ.117లకు చేరుకుంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ లిమిటెడ్‌తో అర విండ్ ఫ్యాషన్స్ షేర్ కొనుగోలు ఒప్పందం (ఎస్‌పిఎ) కుదుర్చుకుంది.

## ఏరోస్పేస్, ఈవీ విడిభాగాల ఉత్పత్తిలోకి రేమండ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ టెక్స్‌టైల్ వ్యాపార సంస్థ రేమండ్‌గ్రూప్‌ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్ విడి భాగాల వ్యాపారంలోకి అడుగుపెట్టనుంది. మైని ప్రెసిషన్ ప్రొడక్ట్ లిమిటెడ్‌లో 59.25 శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా ఈ వ్యాపారంలోకి ప్రవేశించనుంది. మొత్తం రూ.682కోట్లతో వాటాను కొనుగోలు చేయనుంది. కొంత రుణం, మరికొంత సొంతనిధులను ఇందుకోసం వినియోగించనుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో లావాదేవీని పూర్తి చేయనున్నట్లు రేమండ్ గ్రూప్ స్టాక్ ఎక్స్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. ఎంపిపిఎల్‌లో వాటాల కొనుగోలు ద్వారా రేమండ్ గ్రూప్‌నకు ఉన్న ఇంజినీరింగ్ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని రేమండ్ గ్రూప్ భావిస్తోంది. రేమండ్ గ్రూప్‌నకు చెందిన జెకెఫ్లయిస్ అండ్ ఇంజినీరింగ్ కంపెనీ అనుబంధ సంస్థ అయిన రింగ్ ప్లస్ ఆక్వాలిమిటెడ్ ద్వారా ఈ కొనుగోలు పూర్తి చేయనుంది. కొనుగోలు పూర్తయ్యాక జెకె ఫైల్స్, ఆర్‌పిఎఎల్, ఎంపిపిఎల్ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి కొత్త సంస్థను ఏర్పాటుచేయాలని రేమండ్ గ్రూప్ భావిస్తోంది. కొత్తగా ఏర్పాటయ్యే కంపెనీలో రేమండ్‌కు 66.3 శాతం వాటా ఉండనుంది. వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ ఎలక్ట్రిక్ వాహనాల వంటి వ్యాపార విభాగంలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వీలు పడుతుంది' అని రేమండ్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హరి సింఘానియా తెలిపారు.

## ఆపిల్‌కు భారత్ కీలక మార్కెట్: టిమ్ కుక్

**న్యూయార్క్, నవంబరు 3:** భారత్ మార్కెట్‌ను ఆపిల్ చాలా కీలకంగా భావిస్తోందని ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ పునరుద్ఘాటించారు. తాము ప్రధానంగా దృష్టిసారించిన మార్కెట్లలో ఇదొకటని తెలిపారు. అతిపెద్ద మార్కెట్ అయిన భారత్‌లో తమ వాటా చాలా తక్కువగా ఉందని వెల్లడించారు. తమ కంపెనీ వృద్ధికి ఇక్కడ చాలా అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో భారత్‌లో ఆపిల్ ఆదాయం రికార్డు స్థాయిలో నమోదైనట్లు టిమ్‌కుక్ తెలిపారు. రెండంకెల వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. భారత్‌లో చాలా మంది మధ్యతరగతి ఆదాయ వర్గంలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆపిల్ ఉత్పత్తుల విక్రయాలు మెరగవుతున్నాయని తెలిపారు. ముంబై, ఢిల్లీలో రిటైల్ స్టోర్లను తెరచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అవి తమ అంచనాల కంటే మెరుగ్గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే ఆరంభంలో లభించినంత స్పందన మాత్రం లేదన్నారు. మరోవైపు చైనాలో నమోదైన వృద్ధితో భారత్‌ను పోల్చలేమని, ప్రాంతాన్ని బట్టి పరిస్థితులు మారతాయన్నారు. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఆపిల్ ఆదాయం 89.5 బిలియన్ డాలర్లుగా నమోదైంది. క్రితం యేడాది నమోదైన 89.5 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఒక శాతం క్షీణత కనిపించింది. మరోవైపు భారత్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 48శాతం పెరిగి రూ.49,322 కోట్లకు చేరినట్లు బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ ఇటీవల వెల్లడించింది. మరోవైపు ఐఫోన్ 17 మోడల్‌ను భారత్‌లో అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడే తయారుచేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే సంవత్సరం రెండో అర్ధభాగంలో ఈ ఫోన్ల తయారీని ప్రారంభించేందుకు ఆపిల్‌కు కాంట్రాక్టు తయారీ సంస్థలైన ఫాక్స్‌కాన్, పెగట్రాన్, టాటా గ్రూపు కొనుగోలు చేసిన విస్ట్రాన్ సన్నద్ధమయ్యే అవకాశం ఉందని కూడా వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 ,Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14